Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్లా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 9398191920.

సంపుటి : 01 సంచిక : 78 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ గురువారం 20-3-2025 పేజీలు : 12 వెల : 2/-

# తెలంగాణ బడ్జెట్ @ 3,04,965 కోట్లు




- పేదల బడ్జెట్ ప్రవేశపెట్టాం: మల్లు భట్టి విక్రమార్క
- విద్యార్థులకు కాస్మొటిక్ ఛార్జీలు పెంచామన్న ఉప ముఖ్యమంత్రి
- సుమారు 57 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చామన్న భట్టివిక్రమార్క
- ప్రతి మహిళకు రెండు చీరలు ఇస్తామన్న మల్లు భట్టివిక్రమార్క



హైదరాబాద్ : 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను వార్షిక బడ్జెట్‌ను ఆర్థిక శాఖ, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అసెంబ్లీ ప్రవేశ పెట్టారు. ఈ సందర్భంగా ఆయన శాసన సభలో మాట్లాడారు. సంక్షేమం, అభివృద్ధి ఈ ప్రభుత్వానికి జోడు గుర్రాల అని, అధికార పీఠం హోదాగా భావించడం లేదని స్పష్టంచేశారు. దశాబ్దకాలం పాలన వ్యవస్థలు నిర్వీర్యమయ్యాయని మండిపడ్డారు. నిరాధార ఆరోపణలు చేయడమే కొందరు పనిగా పెట్టుకున్నారని చురకలంటించారు. అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలో సవాళ్లను అధిగమించామని, అంబేద్కర్ సూచించిన నైతిక విలువలు పాటిస్తూ ప్రజాపాలన సాగిస్తున్నామని, ప్రజల కోసం బాధ్యతగా వ్యవహరిస్తున్నామని భట్టి తెలియజేశారు. ప్రస్తుత ధరల ప్రకారం జీఎస్‌డిపి రూ.16,12,579 కోట్లు గా ఉందని వెల్లడించారు. గత సంవత్సరంతో పోలిస్తే వృద్ధిరేటు 10.1 శాతం నమోదైందని ప్రకటించారు. జీఎస్‌డిపి వృద్ధిరేటు జిడిపి వృద్ధిరేటు కంటే ఎక్కువగా ఉందన్నారు. జీఎస్‌డిపి వృద్ధిరేటు 10.1 శాతం, జిడిపి వృద్ధి రేటు 9.9 శాతం, దేశ జిడిపి 3,31,03,2015 కోట్లుగా ఉందని, 2024-25 ఏడాది తలసరి ఆదాయం రూ.3,79, 751 కోట్లుగా ఉందని, తెలంగాణ తలసరి ఆదాయ వృద్ధి రేటు 9.6 శాతంగా పెరిగిందన్నారు. దేశ తలసరి ఆదాయం రూ.2,05,579 కోట్లుగా ఉందని భట్టి వివరించారు.దేశ తలసరి ఆదాయ వృద్ధిరేటు 8.8 శాతంగా పెరిగిందన్నారు. బడ్జెట్‌లో ప్రతిపాదించిన రుణాలు రూ.69,639 కోట్లుగా ఉందన్నారు. జీఎస్‌డిపిలో అప్పుల శాతం 28.1 శాతంగా ఉందని అంచనా వేశారు. ఉచిత ప్రయాణం ద్వారా మహిళలకు రూ.5006 కోట్లు ఆదా అయ్యిందని, ఉచిత బస్సు సౌకర్యంతో ఆర్‌టిసి ఆక్యుపెన్సీ రెషియో 94 శాతానికి పెరిగిందన్నారు. రూ.500కు గ్యాస్ సిలిండర్ పథకం ద్వారా 43 లక్షల కుటుంబాలకు లబ్ధి చేకూరిందని, సిలిండర్ల రాయితీ కింద రూ.433 కోట్లు చెల్లించామన్నారు. గృహజ్యోతి పథకం ద్వారా 50 లక్షల కుటుంబాలకు లబ్ధి చేకూరిందని, గృహజ్యోతి పథకం కోసం రూ.1775 కోట్లు రాయితీ ఇచ్చామని భట్టి వెల్లడించారు. 6 గ్యారెంటీల అమలుకు రూ.56,084 కోట్లు ఖర్చు చేస్తామన్నారు. మహాలక్ష్మి పథకానికి రూ.4,305 కోట్లు, గృహజ్యోతి పథకానికి రూ.2,080 కోట్లు, సన్న బియ్యం బోనస్‌కు రూ.1800 కోట్లు, రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకానికి రూ.1,143 కోట్లు, గ్యాస్ సిలిండర్ సబ్సిడీకి రూ.723 కోట్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు రూ.600 కోట్లు ఖర్చు చేస్తామని భట్టి ప్రకటించారు. తెలంగాణ శాసనసభలో ఆర్థిక మంత్రి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క 2025-26 సంవత్సరానికి బడ్జెట్ ప్రవేశపెట్టారు. రూ.3,04,965 కోట్లతో బడ్జెట్ కు రూపకల్పన చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రవేశపెట్టిన తొలి పూర్తిస్థాయి బడ్జెట్ ఇదే. సభలో బడ్జెట్ ప్రవేశపెడుతూ భట్టి విక్రమార్క ప్రసంగించారు. తెలంగాణ సుస్థిర అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని పేర్కొన్నారు. గత ప్రభుత్వ పాలనలో ఛిద్రమైన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రజలకు జవాబుదారీ పాలనను అందిస్తున్నట్లు వివరించారు. రాష్ట్రంలో ప్రతీ పౌరుడికి మెరుగైన వైద్యం కోసం చర్యలు తీసుకుంటున్నామని, విద్యావ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. అన్నదాతల సంక్షేమం కోసం పాటుపడుతు న్నామని వివరించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చెప్పిన 'నీకు కనిపించిన బలహీనులైన నిరుపేద ముఖాన్ని గుర్తు తెచ్చుకో..

మిగతా 2లో



# మంద కృష్ణతో విభేదాలు లేవు, ఆయన నాకంటే మోదీని ఎక్కువగా నమ్ముతున్నారు: రేవంత్ రెడ్డి

- మంద కృష్ణతో మంచి సంబంధాలు ఉన్నాయన్న ముఖ్యమంత్రి
- ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టులో బలమైన వాదనలు వినిపించామని వెల్లడి
- బీజేపీ ప్రభుత్వాలు ఉన్నచోట ఎస్సీ వర్గీకరణను అమలు చేయలేదని వ్యాఖ్యలు

హైదరాబాద్: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగతో తనకు ఎలాంటి విభేదాలు లేవని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. తమ ఇద్దరి మధ్య సత్సంబంధాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. అయితే, ఆయన తనకంటే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని ఎక్కువగా విశ్వసిస్తున్నారని తెలిపారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం గట్టి వాదనలు వినిపించిందని అన్నారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఈ కేసులో బలమైన వాదనలతో అత్యున్నత న్యాయస్థానాన్ని మెప్పించామని తెలిపారు. బీజేపీ ప్రభుత్వాలు ఉన్నచోట ఎస్సీ వర్గీకరణను అమలు చేయలేదని ఆయన విమర్శించారు. తాను ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే ఎస్సీలకు న్యాయం చేయాలని బలంగా సంకల్పించానని, అందరితో సమన్వయం చేసుకుంటూ శాసనసభలో ఏకాభిప్రాయం సాధించామని ముఖ్యమంత్రి అన్నారు. ఎస్సీ వర్గీకరణ

మిగతా 2లో

# దున్నపోతుకు పాలు పిండినట్లుంది రాష్ట్ర బడ్జెట్ : మంత్రి కిషన్ రెడ్డి



హైదరాబాద్: దున్నపోతుకు పాలు పిండినట్లుంది రాష్ట్ర బడ్జెట్ అని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. అంచనాలు భారీ, కేటాయింపులు, అమల్లో మాత్రం సారీ అని కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టం చేసినట్లుందని అన్నారు. తెలంగాణ బడ్జెట్‌పై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బుధవారం స్పందించారు. ఈ బడ్జెట్ రాష్ట్ర ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని అన్నారు. అట్టహాసంగా ప్రకటించిన గ్యారెంటీల అమలుపై ప్రజలు ఆశలు వదులుకునేలా పద్దుల రూపకల్పన ఉందని ఎద్దేవా చేశారు. అంకెల గారడీతో తెలంగాణ ప్రజలను మరోసారి రాష్ట్ర ప్రభుత్వం మోసం చేసిందని అన్నారు. పదేళ్లపాటు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అఖాతంలోకి నెట్టేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం తీరు రాష్ట్రాన్ని పెనంపై నుంచి పొయ్యిలోకి పడేసినట్లు చేసిందని చురకలు వేశారు. గతేడాది బడ్జెట్ పెట్టినపుడు.. తొలి ఏడాదే కదా అని తప్పించుకున్నారని, మరి 15 నెలల పాటు పాలించిన తర్వాత కూడా ఆరు గ్యారెంటీలు, 420 వాగ్దానాల అమలును పూర్తిగా విస్మరించారని అన్నారు. వివిధ ప్రాజెక్టులకు భారీగా ప్రకటనలు చేసినా, కేటాయింపులు, ఆచరణలో

మిగతా 2లో

# 6 గ్యారంటీలపై ఆశలు వదులుకునేలా బడ్జెట్ తీరు :బండి సంజయ్



హైదరాబాద్: తెలంగాణ బడ్జెట్ ఓం భూం.. బుష్. అబద్దాల్లో, అంకెల్లో, అప్పుల్లో, దోపిడీలో బీఆర్ఎస్ సర్కార్‌ను కాంగ్రెస్ సర్కార్ మించిపోయిందని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. ఈ బడ్జెట్ తీరు చూస్తుంటే ఆరు గ్యారంటీలపై ఆశలు వదులుకునేలా ఉందని అన్నారు. రాష్ట్ర బడ్జెట్‌పై ఆయన బుధవారం ఒక ప్రకటనలో స్పందించారు. కేటాయింపులకు, ఆచరణకు పొంతనే లేని బడ్జెట్‌గా అభివర్ణించారు. మేనిఫెస్టోలోని పది శాతం హామీలను కూడా అమలు చేయలేని అసమర్థ సర్కారని తేలిపోయిందని ఎద్దేవా చేశారు. విద్య, వైద్య రంగాల కేటాయింపులు దారణంగా ఉన్నాయని అన్నారు. అభయ హస్తం కాదు..మహిళల పాలిట శూన్య హస్తమని ఈ బడ్జెట్ నిరూపించిందని అన్నారు. రెండు లక్షల ఉద్యోగాల భర్తీ, రూ.4 వేల నిరుద్యోగ భృతి ఊసేలేదని అన్నారు. వృద్దుల పెన్షన్ పెంపును గాలికొదిలేశారని, విద్యార్థుల భవిష్యత్తును చిదిమేశారని పేర్కొన్నారు.

ఆరోగ్యశ్రీ, ఫీజు రీయంబర్స్ మెంట్, పెండింగ్ బిల్స్ అన్నీ ఇగ ఎగవేసినట్లేనా? అని ప్రశ్నించారు. గోబెల్స్‌ను మించిన అబద్దాల కోరులు కాంగ్రెస్ నేతలు అని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క బడ్జెట్‌ను పరిశీలిస్తే.. డొల్ల అని

మిగతా 2లో



# భట్టి విక్రమార్క బడ్జెట్ ప్రసంగం రాజకీయ ప్రసంగం లాగా ఉంది : హరీష్‌రావు

2

# ఉచితాలపై సభ చర్చించాల్సిన అవసరం ఉంది : ఉప రాష్ట్రపతి ధన్‌ఖడ్



2

2లో



# బడ్జెట్‌లో ఆడబిడ్డలకు తీరని అన్యాయం: కేటీఆర్

# సురక్షితంగా భూమికి చేరిన సునీత, విల్మోర్



2

# తెలంగాణ బడ్జెట్ @ రూ.3,04,965 కోట్లు

రాష్ట్ర బడ్జెట్: రూ.3,04,965 కోట్లు
రెవెన్యూ మూలధనం: 2,26,982 కోట్లు
మూలధన వ్యయం: రూ.36,504 కోట్లు
రాష్ట్ర సొంత పన్నుల రాబడి: రూ.1,45,419 కోట్లు
కేంద్రపన్నుల వాటా: రూ.29,899 కోట్లు
పన్నేతర ఆదాయం: రూ.31,618 కోట్లు
కేంద్రం నుంచి గ్రాంట్లు: రూ.22,782 కోట్లు
అప్పులు అంచనా: రూ.5,04,814 కోట్లు
స్టాంపుల, రిజిస్ట్రేషన్ల ఆదాయం: రూ.19087 కోట్లు
ఎక్సైజ్ శాఖ ఆదాయం: రూ.27,623 కోట్లు
అమ్మకం పన్ను ఆదాయం: రూ.37,463 కోట్లు
వాహనాలపై పన్ను ఆదాయం: రూ.8535 కోట్లు
కేటాయింపులు:
ఎస్‌సి సంక్షేమం: రూ.40,232 కోట్లు
పంచాయతీరాజ్ శాఖ: రూ.31,605 కోట్లు
వ్యవసాయ శాఖ : రూ.24,439 కోట్లు
నీటి పారుదల శాఖ: రూ.23,373 కోట్లు
విద్యారంగం: రూ.23,108 కోట్లు
విద్యుత్ రంగం: రూ.21,221 కోట్లు
పురపాలక సంఘం: రూ.17,677 కోట్లు
ఎస్‌టి సంక్షేమం: రూ.17,169 కోట్లు
వైద్య రంగం: రూ.12,393 కోట్లు
బిసి సంక్షేమం: రూ.11,405 కోట్లు
హెూంశాఖ: రూ.10,188 కోట్లు
రహదారుల, భవనాల శాఖ: రూ.5,907 కోట్లు
మైనార్టీ సంక్షేమం: రూ.3,591 కోట్లు
పరిశ్రమలు: రూ.3,527 కోట్లు
మహిళా శిశుసంక్షేమ శాఖ: రూ.2,862 కోట్లు
అటవీ, పర్యావరణం: రూ.1063 కోట్లు
పశుసంవర్థక శాఖ: రూ.1674 కోట్లు
పౌరసరఫరాలు: రూ.5734 కోట్లు
కార్మిక శాఖ: రూ.900 కోట్లు
పర్యాటక రంగం: రూ.775 కోట్లు
ఐటి రంగం: రూ.774 కోట్లు
క్రీడలు: రూ.465 కోట్లు
చేనేత రంగం: రూ.371 కోట్లు
దేవాదాయ శాఖ: రూ.190 కోట్లు



నువ్వు తీసుకున్న చర్య అతడికి ఉపయోగపడుతుందో లేదో అని నిన్ను నువ్వే ప్రశ్నించుకో' అనే మాటలను పాటిస్తూ తమ ప్రభుత్వం ముందుకెళుతోందని భట్టి విక్రమార్క చెప్పారు. ప్రజా ప్రయోజనాలు, ప్రజలకు జవాబుదారీతనం.. సుపరిపాలన అందించడంలో సఫలీకృతమయ్యామని భావిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రజలు తమపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకునేందుకు నిరంతరం ప్రయత్నిస్తున్నామని, ప్రజలు అప్పగించిన బాధ్యతను వ్యక్తిగత ప్రయోజనాల కోసం తాము తాకట్టు పెట్టలేదన్నారు. తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌ను ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క శాసనసభలో ప్రవేశపెట్టారు. ఈ ఏడాది రాష్ట్రానికి వచ్చే ఆదాయం గురించి అంచనా లెక్కలు వేశారు. కాగా ఈ ఆర్థిక సంవత్సరం చివరి నాటికి (మార్చి- 2026) అప్పుల అంచనా రూ.5,04,814 కోట్లని తెలిపారు. రాష్ట్ర సొంత పన్నుల రాబడి రూ.1,45,419 కోట్లుగా అంచనా వేశారు. బడ్జెట్‌లో ప్రతిపాదించిన రుణాలు రూ.69,639 కోట్లని, కేంద్ర పన్నుల్లో వాటా కింద రూ.29,899 కోట్లు వస్తాయని వివరించారు. పన్నేతర ఆదాయం రూ.31,618 కోట్లని, కేంద్రం నుంచి గ్రాంట్లలో రూపంలో రూ.22,782 కోట్ల ఆదాయం సమకూరుతుందని అంచనా వేశారు. ఈ ఆర్థిక ఏడాది ముగిసే నాటికి అప్పుల రూ.5,04,814 కోట్లని తెలిపారు. జీఎస్డీపీలో అప్పుల శాతం 28.1, స్టాంపులు, రిజిస్ట్రేషన్ల నుంచి వచ్చే ఆదాయం రూ.19,087 కోట్లని, ఎక్సైజ్ శాఖ నుంచి ఆదాయం రూ.27,623 కోట్లని, అమ్మకం పన్ను ఆదాయం రూ.37,463 కోట్లని, వాహనాలపై వేసే పన్నుతో రూ.8,535 కోట్ల ఆదాయం సమకూరుందని అంచనా వేశారు.

**పెరిగిన రాష్ట్ర స్థూల ఉత్పత్తి రేటు :**

ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో వస్తున్న మార్పుల ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కొంటూ, తెలంగాణ ఆర్థిక వ్యవస్థ స్థిరమైన వృద్ధిని సాధిస్తోందని మంత్రి భట్టి విక్రమార్క అన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో, తెలంగాణ స్థూల రాష్ట్ర ఉత్పతి రూ.16,12,579 అని తెలిపారు. గతేడాదితో పోలిస్తే 10.1 శాతం పెరిగిందని చెప్పారు. 2024-25 ఏడాది తలసరి ఆదాయం రూ.3,79,751 అని మంత్రి భట్టి వివరించారు. రాష్ట్ర తలసరి ఆదాయ వృద్ధిరేటు 9.6 శాతం అని పేర్కొన్నారు. దేశ తలసరి ఆదాయం రూ.2,05,579 కోట్లు కాగా దేశ తలసరి ఆదాయ వృద్ధిరేటు 8.8 శాతం అని తెలిపారు. దేశ తలసరి ఆదాయాన్ని పోల్చితే రాష్ట్ర తలసరి ఆదాయం 1.8 రెట్లు ఎక్కువగా ఉందని వివరించారు.

**తెలంగాణకు సమకూరే ఆదాయం అంచనా**

రాష్ట్ర సొంత పన్నుల రాబడి రూ.1,45,419 కోట్లు
బడ్జెట్‌లో ప్రతిపాదించిన రుణాలు రూ.69,639 కోట్లు
కేంద్ర పన్నుల్లో వాటా రూ.29,899 కోట్లు
పన్నేతర ఆదాయం రూ.31,618 కోట్లు
కేంద్రం నుంచి గ్రాంట్ల రూపంలో రూ.22,782 కోట్లు
జీఎస్డీపీలో అప్పుల శాతం 28.1శాతం
స్టాంపులు, రిజిస్ట్రేషన్ల ఆదాయం రూ.19,087 కోట్లు
ఎక్సైజ్ శాఖ ఆదాయం రూ.27,623 కోట్లు
అమ్మకం పన్ను ఆదాయం రూ.37,463 కోట్లు
వాహనాలపై పన్ను ఆదాయం రూ.8,535 కోట్లు

రాష్ట్ర బడ్జెట్‌లో వైద్యారోగ్య శాఖకు ప్రభుత్వం రూ. 12,393 కోట్లు ప్రభుత్వం ప్రతిపాదించింది. గత ఏడాది (2024 -25) రూ.2,91,159 కోట్ల బడ్జెట్‌లో వైద్యారోగ్య శాఖకు ప్రభుత్వం రూ. 11,468 కోట్లు(3.9 శాతం) కేటాయించారు. ఈ సంవత్సరం 3,04,965 కోట్ల బడ్జెట్‌లో రూ.12,393 కోట్లు(4.06 శాతం) ప్రతిపాదించారు. 2023 డిసెంబర్ నుండి, ప్రభుత్వం వివిధ ఆసుపత్రులకు ఆరోగ్యశ్రీ పథకం కింద 1,215 కోట్ల రూపాయలను విడుదల చేసింది. ఇది గత సంవత్సరాల కేటాయింపు కంటే 50 శాతం అధికం. దీని ద్వారా, 2.84 కోట్ల మంది పౌరులకు నిరంతర వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా 102 కేంద్రాల ద్వారా,ఉచిత డయాలిసిస్ సేవలు అందించబడుతున్నాయి. ఈ సేవలను మరింత విస్తరించేందుకు వీలుగా 95 కొత్త డయాలిసిస్ కేంద్రాలను మంజూరు చేసినట్లు డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. అత్యవసర వైద్య సహాయాన్ని బలోపేతం చేయడానికి, అంబులెన్స్ సేవలు అందుబాటులో లేని మండలాల్లో 136 కొత్త అంబులెన్సులను ప్రవేశపెట్టామని తెలిపారు.

**ఆరోగ్య శ్రీ నిధులు పెంపు**

రాష్ట్ర బడ్జెట్‌లో ఈసారి ఆరోగ్యశ్రీ నిధులు పెరిగాయి. గత బడ్జెట్‌లో ఆరోగ్యశ్రీ పథకానికి రూ.1,065 నిధులు కేటాయించగా, ఈసారి రూ.1,143 కోట్లు ప్రతిపాదించారు. ఆరోగ్యశ్రీ పరిధిలో చేసే చికిత్సల రేట్లను సవరించిన నేపథ్యంలో ఇహెచ్ఎస్‌కు రూ.580 కోట్లు పెంచారు.తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రుల అప్‌గ్రెడేషన్ కోసం బడ్జెట్‌లో ప్రత్యేకంగా రూ.164 కోట్లు కేటాయించారు. రాష్ట్ర బడ్జెట్‌లో వైద్య కాలేజీలు, నర్సింగ్ కాలేజీల నిర్మాణం కోసం ప్రాధాన్యత ఇచ్చారు. మెడికల్ కాలేజీల నిర్మాణం కోసం రూ.530 కోట్లు , నర్సింగ్ కాలేజీల నిర్మాణం కోసం రూ.187 కోట్లు కేటాయించారు. మందుల కొనుగోలుకు టిఎస్ఎంఎస్ఐడిసికి రూ.3.72 కోట్లు ప్రతిపాదించారు. ఆరోగ్యశ్రీకి వైద్యారోగ్యశాఖ బడ్జెట్‌లో గతేడాది 3.4 శాతం కేటాయిస్తే ఈ ఏడాది 8 శాతం కేటాయించడం విశేషం. కొత్త నర్సింగ్ కాలేజీల నిర్మాణానికి రూ.260 కోట్లు కేటాయించారు.

# ఉచితాలపై సభ చర్చించాల్సిన అవసరం ఉంది : ఉప రాష్ట్రపతి ధన్‌ఖడ్

**హైదరాబాద్:** ఉచితాలు, సబ్సిడీలపై సభలో పకడ్బందీ చర్చ జరగాలని ఉప రాష్ట్రపతి, రాజ్యసభ చైర్మన్ జగ్దీప్ ధన్‌ఖడ్ బుధవారం అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పెట్టుబడులు అన్నిటినీ విస్తృత శ్రేయస్సుకు దోహదపడేలా ఒక జాతీయ విధానాన్ని రూపొందించవలసిన తక్షణ అవసరం ఉందని ఆయన సూచించారు. అభివృద్ధి ప్రాజెక్టులు, పథకాల కోసం పార్లమెంట్ సభ్యుల వద్ద నిధులను ప్రస్తుత ఐదు కోట్ల రూపాయల నుంచి ఏడాదికి రూ. 20 కోట్లకు పెంచాలని జీరో అవర్‌లో సమాజ్‌వాది పార్టీ (ఎస్‌పి) సభ్యుడు రామ్‌గోపాల్ యాదవ్ చేసిన అభ్యర్థనకు ధన్‌ఖడ్ స్పందిస్తూ, ప్రభుత్వం, ప్రతిపక్షం అంగీకరించినట్లయితే ఈ అంశంపై పకడ్బందీ చర్చకు తాను సుముఖుడినేనని చెప్పారు. ఉచిత విద్యుత్, నీరు, సబ్సిడీ ధరకు వంట గ్యాస్ సరఫరా, రైతులు, మహిళలు వంటి కొన్ని బృందాలకు నగదు పంపిణీ వంటి ఎన్నికల ఉచితాల ప్రకటనను ప్రభుత్వంపై ఆర్థిక భారాలు మోపుతాయని, ప్రభుత్వ వనరులను దుర్వినియోగం చేస్తాయని, దీర్ఘకాలిక అభివృద్ధి లక్ష్యాలకు హానికరమని తరచు విమర్శలు వస్తున్న విషయం విదితమే. 'ఉచితాలుగా తరచు పేర్కొంటున్న సంతృప్తిపరచే విషయాలపై ఈ సభ చర్చించవలసిన అగత్యం ఉంది. సభా నాయకుని, ప్రతిపక్ష నాయకుని సంప్రదించిన తరువాత పకడ్బందీ చర్చకు నేను సుముఖుడిని' అని సభాధ్యక్షుడు చెప్పారు. మూలధన వ్యయానికి ద్రవ్యం అందుబాటులో ఉన్నప్పుడే దేశం వృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. 'ఎన్నికల ప్రక్రియ ఎలా ఉందంటే ఇవి వోటర్లను ప్రలోభపెట్టేవిగా మారాయి. ఆ తరువాత అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు ఇబ్బందికర పరిస్థితుల్లో ఉన్నట్లు గ్రహిస్తాయి. అవి తమ ఆలోచనలను మార్చుకోవలసి ఉంటుందని అనుకుంటుంటాయి' అని ధన్‌ఖడ్ పేర్కొన్నారు. 'ఏ రూపంలోనైనా ప్రభుత్వ పెట్టుబడులు అన్నిటినీ విస్తృత శ్రేయస్సు కోసం పకడ్బందీ తరహాలో ఉపయోగించేలా ఒక జాతీయ విధానాన్ని రూపొందించవలసిన తక్షణ అగత్యం ఉంది' అని ఆయన సూచించారు. ఉభయ పక్షాల నేతలు అంగీకరించినట్లయిత చర్చించవచ్చునని ఆయన అన్నారు. ఇది అత్యంత తీవ్ర విషయమని ధన్‌ఖడ్ పేర్కొన్నారు. అటుపిమ్మట ధన్‌ఖడ్ సబ్సిడీల అంశాన్ని ప్రస్తావించారు. 'వ్యవసాయ రంగం వంటి రంగాల్లో కావలసి ఉంటే సబ్సిడీలను నేరుగా అందజేయాలి. అభివృద్ధి చెందిన దేశాల్లో అనుసరించే పద్ధతి అదే' అని ఆయన చెప్పారు. రెండు పక్షాలు అంగీకరిస్తే ఇది కూడా చర్చించవలసిన అంశమే అని ధన్‌ఖడ్ చెప్పారు. అంతకు ముందు రామ్‌గోపాల్ యాదవ్ మాట్లాడుతూ. ఎంపిల్యాడ్ నిధిని రూ. 20 కోట్లకు పెంచాలని, జిఎస్‌టి నుంచి మినహాయించాలని, అంచనాలు, జరిగిన పని నాణ్యత పరిశీలన కోసం ఒక సాంకేతిక విభాగాన్ని సృష్టించాలని కోరారు.

# సురక్షితంగా భూమికి చేరిన సునీత, విల్మోర్

**హైదరాబాద్:** గత తొమ్మిది నెలలుగా అంతర్జాతీయ అంతరిక్షకేంద్రంలో చిక్కుకుపోయిన భారత సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్, బుచ్‌విల్మోర్ భారత కాలమానం ప్రకారం బుధవారం తెల్లవారు జామున 3.27గంటలకు క్షేమంగా భూమ్మీదకు చేరుకున్నారు. అమెరికా లోని ఫ్లోరిడా తీరంలో సాగరజలాల్లో దిగిన వీరిని స్పేస్‌ఎక్స్‌కు చెందిన క్రూడ్రాగన్ ఫ్రీడమ్ సురక్షితంగా భూమ్మీదకు తీసుకొచ్చింది. సునీత, విల్మోర్‌లతోపాటు నాసాకు చెందిన కమాండర్ నిక్ హేగ్, రష్యా వ్యోమగామి అలెగ్జాండర్ గోర్బునోవ్ కూడా ఐఎస్ఎస్ నుంచి ఇదే వ్యోమనౌకలో భూమి పైకి చేరుకున్నారు. అంతకు ముందు ఐఎస్ఎస్ నుంచి భూమికి వీరి ప్రయాణం నిర్దేశిత పరామితులకు అనుగుణంగా సాఫీగా సాగింది. కేవలం 8 రోజుల యాత్ర కోసం నిరుడు జూన్ 5న ఐఎస్ఎస్‌కు వెళ్లిన సునీత , నిల్మోర్ , చివరకు ఏకంగా 286 రోజులు అక్కడే గడపాల్సి వచ్చింది. భూమికి బయలుదేరే ముందు ఐఎస్ఎస్ లోని వ్యోమగాములకు సునీత, విల్మోర్, నిక్‌హేగ్, గోర్బునోవ్ వీడ్కోలు పలికారు.

అంతా కలిసి ఫోటోలు తీసుకుంటూ సందడి చేశారు. అనంతరం సునీత బృందం తమ వస్తువులను ప్యాక్ చేసుకుని , అంతరిక్ష కేంద్రానికి అనుసంధానమై ఉన్న క్రూ డ్రాగన్ వ్యోమనౌకలో ప్రవేశించారు. భారత కాలమానం ప్రకారం మంగళవారం ఉదయం 8.15 గంటలకు క్రూ డ్రాగన్ వ్యోమనౌక తలుపు (హ్యాచ్)మూసుకుంది. ఉదయం 10.15 గంటలకు క్రూడ్రాగన్.. ఐఎస్ఎస్‌తో విడిపోవడం (అన్‌డాకింగ్) మొదలైంది. 10.35 గంటలకు పూర్తిగా విడిపోయి , భూమి దిశగా 17 గంటల ప్రయాణాన్ని మొదలు పెట్టింది. ఇందుకోసం పలుమార్లు రాకెట్ ప్రజ్వలన విన్యాసాలు చేపట్టింది. ఆ వెంటనే భూమిపై ల్యాండింగ్ ప్రదేశం దిశగా క్రూడ్రాగన్ ముందుభాగం లోని నాలుగు డ్రాకో ఇంజిన్ల ప్రజ్వలన మొదలైంది. ఏడున్నర నిమిషాల పాటు ఈ ప్రక్రియ కొనసాగింది. తర్వాత భూ వాతావరణం లోకి ప్రవేశం (రీ ఎంట్రీ ) కోసం కోన్‌భాగాన్ని వ్యోమనౌక మూసివేసింది. రీ ఎంట్రీ సమయంలో తలెత్తే తీవ్ర స్థాయి వేడి నుంచి వ్యోమగాములను సురక్షితంగా ఉంచే వ్యవస్థ ఆన్ అయింది. రీ ఎంట్రీ సమయంలో భూ వాతావరణంలోకి వ్యోమనౌక చాలా వేగంగా ప్రవేశించింది.

ఆ రాపిడి కారణంగా ఏకంగా 1650 డిగ్రీల సెంటిగ్రేడ్‌ల వేడి ఉత్పన్నమై, వ్యోమనౌక చుట్టూ ప్లాస్మా పేరుకుపోయింది. దాంతో కొంతసేపు వ్యోమనౌకతో కమ్యూనికేషన్ తెగిపోయి (రేడియో సైలెన్స్) ఉత్కంఠ ఏర్పడింది. వ్యోమనౌక చుట్టూ ఉష్ణకవచం సమర్ధంగా పనిచేసి, ఆ వేడిని తట్టుకుంది. రీ ఎంట్రీ తర్వాత రేడియో సెలెన్స్‌ను ఛేదిస్తూ కమాండర్ నిక్‌హేగ్ మాట్లాడటంతో , కమాండ్ సెంటర్‌లో అందరిలో ఆనందం వెల్లివిరిసింది. సాగరజలాలకు 18 వేల అడుగుల ఎత్తులో ఉండగా, వ్యోమనౌక లోని రెండు డ్రోగ్‌చూట్లు విచ్చుకున్నాయి. ఆ సమయంలో వ్యోమనౌక వేగం గంటకు 560 కిలోమీటర్లు .డ్రోగ్ చూట్లు సమర్ధంగా పనిచేయడంతో క్రూడ్రాగన్ వేగం గణనీయంగా తగ్గిపోయింది. వ్యోమనౌక వేగం గంటకు 190 కిమీ చేరుకోగానే సాగర జలాల నుంచి 6500 అడుగుల ఎత్తులో రెండు ప్రధాన పారాచూట్లు విచ్చుకున్నాయి. డ్రోగ్‌చూట్లు, పారాచూట్లు క్రూడ్రాగన్ వేగానికి కళ్లెం వేయడంతో కమాండ్ సెంటర్‌లో చప్పట్లు మార్మోగాయి.

ఆపై ఫ్లోరిడా లోని తలహాసీ తీరంలో సముద్ర జలాల్లో వ్యోమనౌక నెమ్మదిగా దిగింది. నిమిషాల వ్యవధిలోనే స్పీడ్ బోట్లలో అక్కడికి రికవరీ సిబ్బంది దూసుకొచ్చారు. వ్యోమనౌకను మేగన్ నౌకపైకి చేర్చారు. ఆపై లోపల ఉన్న నలుగురు వ్యోమగాములను స్పేస్‌ఎక్స్ సిబ్బంది జాగ్రత్తగా ఒక్కొక్కరినీ బయటకు తీసుకొచ్చారు. తొలుత కమాండర్ నిక్‌హేగ్, ఆ తర్వాత వరుసగా అలెగ్జాండర్ , సునీతా విలియమ్స్, విల్మోర్ వ్యోమనౌక నుంచి బయటకువచ్చారు. క్రూడ్రాగన్ నుంచి బయటకు రాగానే సునీత, ఆనందంతో చేతులు ఊపుతూ అభివాదం చేశారు.

# మంద కృష్ణతో విభేదాలు లేవు, ఆయన నాకంటే మోదీని ఎక్కువగా నమ్ముతున్నారు: రేవంత్ రెడ్డి

బిల్లును వ్యతిరేకించే సాహసం ఎవరూ చేయలేదని ఆయన వ్యాఖ్యానించారు.ఎస్సీ వర్గీకరణ తీర్మానం పెట్టాలని 2014లో తెలంగాణ ఏర్పడిన తర్వాత అసెంబ్లీలో తాను చెప్పానని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. కేంద్రానికి తీర్మానం పంపించాలని కోరామని ఆయన అన్నారు. తీర్మానం ప్రవేశపెడితే తనతో పాటు సండ్ర వెంకటవీరయ్య, సంపత్‌లను సభ నుండి బహిష్కరించారని ఆయన తెలిపారు. తాము పెట్టిన తీర్మానాన్ని విధిలేని పరిస్థితుల్లో అప్పట్లో సభ ఏకగ్రీవంగా ఆమోదించిందని ఆయన గుర్తు చేశారు. అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళతామని చెప్పి ఏనాడూ తీసుకువెళ్లలేదని రేవంత్ రెడ్డి విమర్శించారు.

**త్వరలో ఉద్యోగ నోటిఫికేషన్**

త్వరలో ఉద్యోగ ప్రకటనలు విడుదల చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. పిల్లలను కోచింగ్‌లకు సన్నద్ధం చేయాలని సూచించారు. పిల్లలను బాగా చదివించాలని, విదేశాలకు కూడా పంపించాలని ఆయన అన్నారు.

# దున్నపోతుకు పాలు పిండినట్లుంది రాష్ట్ర బడ్జెట్ : మంత్రి కిషన్ రెడ్డి

శూన్యమని ఈ బడ్జెట్ ద్వారా స్పష్టమైందని విస్మయం వ్యక్తం చేశారు. 2024-.25 బడ్జెట్‌లో జీఎస్టీ ఆదాయాన్ని రూ.58,594 కోట్లుగా చూపించారు. కానీ సవరించిన అంచనాల్లో రూ.5 వేల కోట్లు తగ్గించి రూ.53,665 కోట్లుగా వెల్లడించారని తెలిపారు. అంటే దాదాపు8.5శాతం జీఎస్టీ వసూళ్లు తగ్గాయని, దీనికి కారణాలు రాష్ట్ర ప్రభుత్వం చెప్పాలని సూచించారు. 2025-.26కి గాను రూ.59,704 కోట్ల జీఎస్టీ వసూళ్లు ఉంటాయని బడ్జెట్లో పేర్కొన్నారు. ఇందులో లెక్కలు పెంచి ఎంత రాశారో అర్థం కావడం లేదని కిషన్‌రెడ్డి తెలిపారు. 2024-.25లో ఎక్సైజ్ టాక్స్ ద్వారా రూ.25,617 కోట్ల అంచనాలు ప్రకటించిన సర్కారుకు ఈసారి బడ్జెట్లో రూ.27,623 కోట్ల ఆదాయాన్ని ఎక్సైజ్ ద్వారా రావొచ్చని అంచనా వేస్తోందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆదాయాన్ని పెంచుకునేందుకు ప్రజలను మద్యానికి బానిసలు చేసి ప్రజల ఆర్థిక వనరులను కొల్లగొట్టాలనేది కాంగ్రెస్ సర్కారు ఆలోచన స్పష్టంగా కనబడుతోందని ఆరోపించారు. అమలుకు నోచుకోని హామీలు ఇచ్చి, అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ వాటిని అమలు చేయకుండా తప్పించుకుటోందని విమర్శించారు. ప్రజాసంక్షేమాన్ని, రాష్ట్రాభివృద్ధిని విస్మరించిన ఈ బడ్జెట్‌ను బీజేపీ పూర్తిగా ఖండిస్తోంది.

**ఈ బడ్జెట్ పూర్తిగా మోసపూరితంగా ఉంది: ఎమ్మెల్యే పాయల్ శంకర్**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా మోసపూరితంగా ఉందని ఆదిలాబాద్ బిజెపి శాసనసభ్యుడు పాయల్ శంకర్ విమర్శించారు. 6 గ్యారంటీలను తుంగలో తొక్కిన బడ్జెట్ %-% ప్రజలను నిట్టనిలువునా మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ఇందిరమ్మ రాజ్యం' పేరుతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025-.26 బడ్జెట్ రాష్ట్రంలో ఏ వర్గాన్నీ సంతృప్తిపరచలేదని విమర్శించారు. బడ్జెట్ ప్రవేశపెట్టక ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ క్యాన్సర్ స్టేజ్ లో ఉందంటూ ప్రజలను భయపెట్టారు, దీనిపై కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక పరిస్థితిని దోషపూరితంగా చిత్రీకరించిందని అన్నారు. రెండు రోజుల కిందట శాసనసభలో బీసీ రిజర్వేషన్లపై చర్చ జరిగిందని గుర్తు చేశారు. బీసీలను ఆదుకోవడానికే కాంగ్రెస్ పార్టీ ఉన్నట్లుగా మాట్లాడారని, అయితే ఈరోజు బీసీలకు బడ్జెట్ లో మొండిచేయి చూపారని ఆవేదన వ్యక్తం చేశారు.

# 6 గ్యారంటీలపై ఆశలు వదులుకునేలా బడ్జెట్ తీరు : బండి సంజయ్

తేలిపోయిందని వ్యాఖ్యానించారు. ఎన్నికలకు ముందు మేనిఫెస్టోను పవిత్ర గ్రంథంగా పేర్కొన్న కాంగ్రెస్ నేతలు అధికారంలోకి వచ్చాక చిత్తుకాగితంగా మార్చినట్లు ఈ బడ్జెట్ ద్వారా వెల్లడైందని అన్నారు. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న 420కిపైగా హామీల్లో 10 శాతం కూడా అమలయ్యే అవకాశం కన్పించడం లేదని తెలిపారు. గతంలో దళిత బంధు పేరుతో కేసీఆర్ ప్రభుత్వం 2023లో రూ.17 వేల కోట్లకు పైగా కేటాయించినా, ఆచరణలో మాత్రం నయాపైసా ఖర్చు చేయలేదని అన్నారు. కులగణన పేరుతో బీసీ రిజర్వేషన్లలో కోత విధించిన పార్టీ బడ్జెట్ కేటాయింపుల్లోనూ బీసీ కులాల సంక్షేమాన్ని పూర్తిగా గాలికి వదిలేసిందని అన్నారు. అంబేద్కర్ అభయ హస్తం పేరుతో దళితులకు రూ.12 లక్షల చొప్పున ఇస్తామన్న కాంగ్రెస్ పార్టీ. బడ్జెట్ లో కనీసం ఆ ప్రస్తావన కూడా తీసుకురాకపోవడం సిగ్గు చేటని అన్నారు.

బాధాకరమైన విషయం ఏమ ంటే బడ్జెట్ కేటాయింపులను చూస్తే ఆరోగ్యశ్రీ, ఫీజు రీయంబర్స్ మెంట్ బిల్స్ సహా మాజీ సర్పంచ్‌లు, కాంట్రాక్టర్ల పెండింగ్ బిల్స్ అన్నీ ఇగ ఎగవేసినట్లే కన్పిస్తోంది. అట్లాగే బడ్జెట్ కేటాయింపులను చూస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీలకంటే మైనారిటీలే కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమైనట్లుగా తేట తెల్లమైందని తెలిపారు.

# భట్టి విక్రమార్క బడ్జెట్ ప్రసంగం రాజకీయ ప్రసంగం లాగా ఉంది : హరీష్‌రావు

**హైదరాబాద్:** డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క బడ్జెట్ ప్రసంగం రాజకీయ ప్రసంగం లాగా ఉందని, బడ్జెట్‌లో పచ్చి అబద్ధాలు, అసత్యాలు ఉన్నాయని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్‌రావు విమర్శించారు. భట్టి బడ్జెట్ బడా జూట్ బడ్జెట్ అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఈ బడ్జెట్ ద్వారా కాంగ్రెస్ పార్టీ తన విశ్వసనీయతను కోల్పోయిందని అన్నారు. ఈ బడ్జెట్‌లో అబద్ధాలు, అతిశయోక్తులు తప్ప ఏమి లేవని పేర్కొన్నారు. ఎన్నికల ముందు అన్ని చేస్తామని చెప్పి అధికారంలోకి రాగానే ఏమి చెయ్యమనే మాదిరి ఈ బడ్జెట్ ప్రసంగం ఉన్నదని ఆరోపించారు. ఎన్నికల ముందు ఏం అడిగితే అది ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. శాసనసభలో బుధవారం డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టిన అనంతరం అసెంబ్లీ మీడియా హాలులో బిఆర్ఎస్ ఎంఎల్ఎలతో కలిసి హరీష్‌రావు మీడియాతో మాట్లాడారు. సిఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో, అసెంబ్లీ బయట అబద్ధాలే మాట్లాడుతున్నారని ఆరోపించారు.

అసెంబ్లీ సాక్షిగా మహిళలందర్ని ప్రభుత్వం మోసం చేసిందని మండపడ్డారు. స్కూల్ విద్యార్థుల డ్రెస్ కుట్టు చార్జీలు 75 ఇస్తున్నాం అంటున్నారని, గత బడ్జెట్‌లోనూ ఇదే చెప్పారని చెప్పారు. మక్కీకి మక్కీ కాపీ కొట్టారని విమర్శించారు. ఈ ప్రభుత్వం నిజంగా ఇస్తున్నది 50 రూపాయలు మాత్రమే అని పేర్కొన్నారు. ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని బడ్జెట్‌లో చెప్పారని, కానీ బిఆర్ఎస్ 6లక్షల 47వేల రేషన్ కార్డులు ఇచ్చామని చెప్పారు. బడ్జెట్ ప్రసంగం అంతా అరచేతిలో వైకుంఠం, ఆద్యాంతం అబద్దాలు అని విమర్శించారు. 72 పేజీల భట్టి విక్రమార్క బడ్జెట్ ప్రసంగంలో రెండు పేజీలు పెరిగింది తప్ప, పేదల సంక్షేమం పెరగలేదని విమర్శించారు. ఇది అన్ రియలస్టిక్ బడ్జెట్ అని, ఈ బడ్జెట్ ద్వారా కాంగ్రెస్ తన విశ్వసనీయతను కోల్పోయిందని పేర్కొన్నారు.

# బడ్జెట్‌లో ఆడబిడ్డలకు తీరని అన్యాయం : కెటిఆర్

**హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్‌పై బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కెటిఆర్ విమర్శలు గుప్పించారు. బడ్జెట్‌లో తెలంగాణ ఆడబిడ్డకు తీరని అన్యాయం చేశారని ఆయన అన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడిన ఆయన కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు గోవిందా అని అర్థమైందని పేర్కొన్నారు.

ఏడాది దాటిన ఉద్యోగాల ఊసే లేదని.. బిఆర్ఎస్ హయాంలో వచ్చిన నోటిఫికేషన్లు తామే ఇచ్చినట్లు కాంగ్రెస్ నేతలు చెప్పుకుంటున్నారని తెలిపారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన తులం బంగారం, మహిళలకు నెలకు రూ.2వేలు, రూ.4వేలు పెన్షన్లు ఇస్తామన్న పాతరేశారని మండిపడ్డారు. కులగణన సర్వే పేరుతో వెనుకబడిన వర్గాలకు తీరని అన్యాయం జరిగిందన్నారు. కాంగ్రెస్ ఎజెండా నెరవేర్చాల్సిన సమయం 40 శాతం గడిచిపోయిందని గుర్తు చేశారు. తొండ ముదిరి ఊసరవెల్లి అయితే.. ఊసరవెల్లి ముదిరి రేవంత్ రెడ్డి అవుతుందని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం అందమే సక్కగా లేదు కానీ.. అందాల పోటీలు పెట్టేందుకు సిద్ధమవుతున్నారని విమర్శించారు. రంకెలు కాదు రేవంత్ రెడ్డి.. అంకెలు ఎక్కడ పోయినాయి అని ప్రశ్నించారు. ఆకాశం నుంచి బడ్జెట్ పాతాళానికి పడిపోతుందని.. పాలన చేతకాని ప్రభుత్వం.. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు.

సత్యమేవ జయతే


## ప్రథనం వేడుకల్లో డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి



సత్యమేవజయతే బినాగల్గిద్దనారాయణాఖేడ్ నియోజకవర్గం నాగల్ గిద్ద మండలం కరస్ గుత్తి గ్రామ ఆప్తుడు మల్లప్ప కూతురి పెళ్లి ప్రథనం వేడుకల్లో పాల్గొన్న డిసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి పాల్గొని నూతన వధూను ఆశీర్వాధించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు

వారితో మాధవ్ రావు మాజీ ఎంపీపీ సచిన్ పాటిల్ యూత్ కాంగ్రెస్ మండలం అధ్యక్షులు గాడ్దే అంబ్రిష్ తదితరులు పాల్గొన్నారు

## దౌల్తాబాద్ లో ఎన్ఫోర్స్మెంట్ ఎక్సైజ్ అధికారులు దాడులు

## కల్తీ కల్లులో కలిసే నిషేధిత ముడి సరుకు స్వాధీనం

## ఇద్దరు వ్యక్తులను అదుపులో తీసుకున్న ఎన్ఫోర్స్మెంట్ ఎక్సైజ్ అధికారులు ...

సత్యమేవ జయతే/హత్నూర:అసిస్టెంట్ కమిషనర్ ప్రొహిబిషన్ అధికారి జి .శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు మెదక్, సంగారెడ్డి ఎక్సైజ్ అధికారులు సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం దౌల్తాబాద్ లో ని ఆర్టీసీ బస్ స్టాప్ లో తనిఖీలు నిర్వహించారు,ఈ తనిఖీలు కల్తీ కల్లు తయారీకి ఉపయోగించే ఆల్ఫో జోలం. మరియు డైజోఫామ్ లను అక్రమంగా అమ్మకాలు చేపడుతున్నట్లు నమ్మదగిన సమాచారం మేరకు ఎన్ఫోర్స్మెంట్ అధికారులు కలిసి , మెదక్ డివిజన్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఎన్ఫోర్స్మెంట్ ఎక్సైజ్ అధికారి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ముగ్గురు సీఐలు , ఇద్దరు ఎస్ఐలు ఏడు మంది కానిస్టేబుల్ లతో తనిఖీలు నిర్వహించారు, ఈ తనిఖీల్లో మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం నాగులపల్లి గ్రామానికి చెందిన భక్తుల రాజాగౌడ్, సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం చిట్టాపూర్ గ్రామానికి చెందిన నర్సా గౌడ్, అను ఇద్దరు వ్యక్తులు కలిసి 500 మూడు గ్రాముల ఆల్ఫోజోలం, 17 గ్రాముల డైజోఫామ్ కల్తీ కల్లు తయారు చేసే ముడి సరుకులు అమ్ముతుండగా పట్టుపడ్డారని అధికారం తెలిపారు, పట్టుబడ్డ వ్యక్తులు చుట్టుపక్క గ్రామాల్లో కావాల్సిన వ్యక్తులకు ఎక్కువ ధరకు అమ్మడం దాని ద్వారా డబ్బు సంపాదించేవారు అని అధికారులు తెలిపారు, దీని విలువ సుమారు ఐదు లక్షల 50 వేల రూపాయలు ఉంటుందని అధికారులు వెల్లడించారు. అనంతరం సంగారెడ్డి జిల్లా ఆందోల్ ఎక్సైజ్ కార్యాలయానికి తరలించామని అధికారులు తెలిపారు, ఈ తనిఖీల్లో సిఐలు వీణరెడ్డి, చంద్రశేఖర్, గాంధీ నాయక్, ఎస్సైలు, అనిల్ కుమార్, యాదయ్య, కానిస్టేబుల్ లు మల్కయ్య, రామారావు, అమతుల్ కరీం, వివేక్, అనిల్ కుమార్, ప్రహ్లాద్, సతీష్ మోహన్ లు ఉన్నారు.




సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలంలో మల్లెపల్లి గ్రామపంచాయతీలో %ూాజ% విద్యార్థులకు %ు+=ూా% జిల్లా అధ్యక్షుడు మర్రి ప్రదీప్ ఆధ్వర్యంలో పరీక్ష ఆటలు%డ% జామెంట్రీ బాక్స్... విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో %వీూా% శ్రీనివాస్ స్థానిక పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ పాఠశాల హెడ్మాస్టర్ పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకునే విధంగా వారిలో అవగాహన కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్.



సత్య మేవజయతే వికారాబాద్ జిల్లా. బుధవారం కలెక్టరేట్ లోని అదనపు కలెక్టర్ తన ఛాంబర్ లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్లుగా నమోదు, మార్పులు చేర్పులు, బూతు స్థాయి ఏజెంట్ల నియామకం, ఎన్నికల్లో పోటీచేసిన అభ్యర్థుల ఖర్చుల సమర్పన తదితర అంశాలపై అదనపు కలెక్టర్లు కలెక్టర్ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతలో ఓటు ప్రాముఖ్యతను కలిగి ఉండేవిధంగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఫారం 6 ద్వారా ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు ఓటరుగా నమోదు చేసుకోవడం నిరంతర ప్రక్రియ అని తెలిపారు. మీసేవ, ఆన్ లైన్ , హెల్ప్ లైన్, మొబైల్ ద్వారా ఓటరుగా నమోదు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. ఫారం 7 ద్వారా మార్పులు చేర్పులు చేసుకోవచ్చని అదేవిధంగా ఫారం 8 ద్వారా ఓటరు బదిలీ, పోలింగ్ కేంద్రం బదిలీ, కుటుంబ సభ్యులు ఒకే పోలింగ్ కేంద్రానికి మార్చుకోవడం, ఓటరు ఐడీలో మార్పులు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. బూతు స్థాయి ఏజెంట్ల నియామకం వారం రోజుల్లోగా చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని రాజకీయ పార్టీల ప్రతినిధులకు అదనపు కలెక్టర్ సూచించారు. జాబితాలను పోలింగ్ కేంద్రం వారిగా బిఎల్ఏ ల మొబైల్ నంబర్ తో సహా తహసిల్దార్లకు లేదా ఎన్నికల రిటర్నింగ్ అధికారికి జిల్లా పార్టీల అధ్యక్షుల సంతకాలతో సమర్పించాలని ఆయన తెలిపారు.

ఈ సమావేశంలో ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నైమత్ అలీ, డిప్యూటీ తహసిల్దార్ ఉష్యా నాయక్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ల పెంపు, ఎస్సీ వర్గీకరణ బిల్లులు చారిత్రాత్మకం



**-రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని నెరవేర్చిన ప్రజా ప్రభుత్వం**

**-ఇందిరమ్మ రాజ్యంలో సబ్బండ వర్గాలకు న్యాయం జరుగుతుంది**

**-ప్రెస్ క్లబ్ నూతన భవనం ప్రారంభించడం సంతోషకరం**

**-మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు**

**-రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం..**







సత్యమేవ జయతే:మెదక్ఎన్నో ఏండ్లుగా నలుగుతున్న సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేలా బీసీలకు రాజకీయ, ఉద్యోగ, విద్య, ఆర్థిక రంగాలలో 42 శాతానికి రిజర్వేషన్ల పెంపు బిల్లు,ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదింపజేయడం చారిత్రాత్మకమని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. బుధవారం మెదక్ పట్టణంలోని రాందాస్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధినేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ లోక్ సభ విపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు అన్ని వర్గాలకు సమన్యాయం జరిగేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ప్రజాపాలన కొనసాగుతుందని పేర్కొన్నారు. ముఖ్యంగా జనాభా లెక్కల ప్రకారం బీసీలకు రాజకీయంగా ఆర్థికంగా జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించిన ప్రజా ప్రభుత్వం బీసీ కులగణన నిర్వహించి బీసీ రిజర్వేషన్లు పెంచేలా అసెంబ్లీలో బిల్లు పెట్టి ఆమోదింపజేయడం ద్వారా యావత్ బీసీ సమాజానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన కృషి చిరస్మరణీయం అని ఆయన పేర్కొన్నారు. మరోవైపు ఎస్సీ వర్గీకరణ పోరాటాన్ని ఆ వర్గ ప్రజల ఆకాంక్షలను గౌరవించి ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఆమోదింపజేసి 30 ఏండ్ల కలను సాకారం చేశారని కొనియాడారు. ఒకే రోజు రెండు చారిత్రాత్మక బిల్లులను అసెంబ్లీ లో ప్రవేశ పెట్టడం తో పాటు ఉభయ సభలలో వాటిని ఆమోదించడం ద్వారా తెలంగాణ అసెంబ్లీ నిర్ణయాలు యావత్ భారతావనికే ఆదర్శంగా నిలుస్తాయనడంలో అతిశయోక్తి లేదన్నారు. ప్రజల పక్షాన పనిచేస్తూ, ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తూ అన్ని వర్గాలకు సమన్యాయం చేయడం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని మరోసారి రుజువైందన్నారు. ఈ రెండు బిల్లులు ఆమోదంలో సహకరించిన ప్రతి ఒక్కరికి యావత్ తెలంగాణ ప్రజానీకం రుణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బొజ్జ పవన్, పట్టణ అధ్యక్షులు గూడూరి ఆంజనేయులు, న్యాయవాది జీవన్ రావు, రామాయంపేట మండల నాయకులు సుప్రబాత్ రావు, యాదగిరి, రమేశ్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, గోవింద్ నాయక్, చిన్నశంకరంపేట మండల నాయకులు రాజిరెడ్డి, సాన సత్యనారాయణ, గోపాల్ రెడ్డి, నార్సింగి మండల అధ్యక్షులు, మెదక్ మండల నాయకులు శ్రీనివాస్ చౌదరి, శంకర్, సిద్దయ్య, హావేళిఘణపురం మండల నాయకులు లక్కరు శ్రీనివాస్, యువజన జిల్లా అధ్యక్షులు పరుశురాం గౌడ్, మెదక్ పట్టణ తాజా మాజీ కౌన్సిలర్ లు మేడి మధుసూదన్ రావు, ముస్లాపురం రాజలింగం, ఆవారి శేఖర్, ప్రవీణ్ గౌడ్, రాగి అశోక్, లక్ష్మీనారాయణ గౌడ్, బొద్దుల క్రిష్ణ, వసంత్ రాజ్, సమీయోద్దిన్, గోదల సాయి, దొంతి లక్ష్మి ముత్యం గౌడ్, మంగ మోహన్ గౌడ్, భూపతి యాదవ్, మహిపాల్, సుభాష్ చంద్రబోస్, ముజాబ్ అలీ, లల్లూ, పెద్ద అహ్మద్, దేవులా, టి. రాము, కొండ శ్రీను, వెంకటనారాయణ, రితీష్, దయాసాగర్, గాడి రమేశ్, మైసన్, అమీర్, ఉమర్, సాధిక్, ప్రభాకర్, ప్రవీణ్, స్వరూప లతో పాటు తదితరులు పాల్గోన్నారు.

**జర్నలిస్ట్ ల కల సాకారమైంది**

మెదక్ జిల్లా జర్నలిస్ట్ ల కల సాకారమైందని, మెదక్ జిల్లా ప్రెస్ క్లబ్ నూతన భవనాన్ని ప్రారంభించడం సంతోషకరమని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. బుధవారం ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రెస్ క్లబ్ భవనాన్ని ఎమ్మెల్యే రోహిత్ ప్రారంభించారు. అనంతరం జర్నలిస్ట్ లు ఎమ్మెల్యే ను శాలువా కప్పి, మెమోంటో తో ఘనంగా సత్కరించారు.

**కళ్యాణ లక్ష్మి చెక్కులు పేదింటి ఆడబిడ్డలకు వరం**

కళ్యాణ లక్ష్మి చెక్కులు పేదింటి ఆడబిడ్డలకు వరంలాంటిదని మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. బుధవారం హావేళిఘణపురం మండల కేంద్రంలోని శ్రీనివాస గార్డెన్స్ లో కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్, సిఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్దిదారులకు అందజేశారు.

## ధర్మ సమాజ్ పార్టీ బీసీ ఎస్సీ ఎస్టీ రైట్స్ రాజ్యాధికార - జేపీసీ ఆధ్వర్యంలో డా. విశారదన్ మహారాజ్ 1 లక్ష కిలో మీటర్ల మా భూమి రథయాత్ర విజయవంతం చేద్దాం.




**జిల్లా కన్వీనర్ రవీందర్ మహారాజ్**

సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.ధర్మసమాజ్ పార్టీ %డ% బీసీ ఎస్సీ ఎస్టీ రాజ్యాధికార - జేపీసీ ఆధ్వర్యంలో డా. విశారదన్ మహారాజ్ 1 లక్ష కిలో మీటర్ల మా భూమి రథయాత్ర విజయవంతం చేద్దాం. జిల్లా కన్వీనర్ రవీందర్ మహారాజ్ బీసీ ఎస్సీ ఎస్టీ రైట్స్ %డ% రాజ్యాధికార జేపీసీ ఆధ్వర్యంలో ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా. విశారదన్ మహారాజ్ బీసీ ఎస్సీ ఎస్టీ ల రాజ్యాధికార సాధన కోసం "1 లక్ష కిలో మీటర్ల మా భూమి రథయాత్ర". తెలంగాణ గడ్డ మీద కోట్ల మంది బీసీ ఎస్సీ ఎస్టీ ల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం పై యుద్ధానికి "మా భూమి రథయాత్ర". ఈ రథయాత్రను వికారాబాద్ జిల్లా బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలు, అగ్రకుల ప్రజాస్వామ్యవాదులు, వివిధ పార్టీలలో పని చేస్తున్న బీసీ ఎస్సీ ఎస్టీ నాయకులు, అంబేద్కర్ వాదులు, అంబేద్కర్ సంఘాలు, వివిధ కుల సంఘాలు పాల్గొనాలని, భాగస్వామ్యం అయి విజయవంతం చేయాలని ధర్మ సమాజ్ పార్టీ వికారాబాద్ జిల్లా కన్వీనర్ రవీందర్ మహారాజ్ తెలియజేశారు. జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ధర్మ సమాజ్ పార్టీ నాయకులు "మా భూమి రథయాత్ర" ను విజయవంతం చేయడానికి సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ రవీందర్ మహారాజ్, కో కన్వీనర్లు వెంకటేష్, మల్లికార్జున్, శ్రీనివాస్ మరియు వివిధ మండల కన్వీనర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రూ.5.50 లక్షల ఆల్ఫోజోలం, డైజోఫాం పట్టివేత..

## ఇద్దరు వ్యక్తుల అరెస్టు ..మూడు సెల్ ఫోన్లు స్వాధీనం..

సత్యమేవ జయతే -సంగారెడ్డి మహారాష్ట్ర సోలాపూర్ ప్రాంతాల నుంచి ఇద్దరు వ్యక్తులు నిషేదిత మత్తు పదార్థాలను తీసుక వస్తున్నారనే సమాచారం మేరకు బుధవారం ఎక్సైజ్ పోలీసులు తనిఖీలు నిర్వహించి రూ. 5.50 లక్షల విలువ చేసే ఆల్ఫోజోలం, డైజోఫామ్ ను పట్టుకున్నారు.మెదక్‌కు చెందిన బి.రాజాగౌడ్, సిద్దిపేటకు చెందిన ఎస్.నర్సాగౌడ్ కలిసి మహారాష్ట్ర సోలార్ ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకున్న 503 గ్రాముల ఆల్ఫోజోలం, 17 గ్రాముల డైజో ఫామ్ ను సంగారెడ్డి దౌవులాబాద్ ఆర్టీసీ బ స్టాండ్ ప్రాంతం నుంచి తీసుక వెలుతుండగా ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. నిందితులతోపాటు వారి వద్ద ఉన్న మూడు సెల్‌పోన్లను కూడ స్వాధీనం చేసుకున్నారు.ఆల్ఫోజోలంను పట్టుకున్న టీమ్‌లో ఏఈఎస్ శ్రీనివాసరావు, సీఐలు పి. వీణారెడ్డి, సిహెచ్. చంద్రశేఖర్, బి.గాంధి కుమార్,ఎస్సై బి. యాదయ్య, కానిస్టేబుళ్లు అనిల్‌కుమార్, ఖరీం, సతీష్ మోహన్‌లు ఉన్నారు.



ఆల్ఫోజోలంను పట్టుకున్న ఎక్సైజ్ పోలీసులను ఎక్సైజ్ ఎన్ ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వి.బి.కమలాసన్‌రెడ్డి, మెదక్ డిప్యూటి కమిషనర్ హరికిషన్, మెదక్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి అభినందించారు.

# కాగితాల్లో అంకెలు పెంచుతూ ఖర్చులో తుంచుతారా?

## కేవీపీ ఎస్ జిల్లా కార్యదర్శి మల్కయ్య .

సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లాచేవెళ్ల డిక్లరేషన్ అమలుకు కేటాయింపులేవి?అంబేద్కర్ అభయహస్తం అటుకెక్కినట్టేనా? కే వి పి ఎస్ జిల్లా కార్య దర్శి ఉప్పలి మల్కయ్య. ఆరోపించారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో 3,04,965 కోట్ల రూపాయలతో రాష్ట్ర ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ లో 40,231, 61, 80 కోట్ల రూ. లతో ఎస్సీ ఎస్ డి ఎఫ్ క్రింద కేటాయించారని కాగితాల్లో అంకెలు పెంచుతూ ఖర్చులు తుంచుతున్నారని ప్రభుత్వం ప్రకటించిన చేవెళ్ల డిక్లరేషన్ అమలుకు కేటాయింపు జరగలేదని అంబేద్కర్ అభయహస్తానికి ఏటా 750 కోట్ల రూపాయల కేటాయిస్తామన్న వాగ్దానం నిలబెట్టుకోలేకపోయిందని బడ్జెట్ ను సవరించి దళితుల జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయించి వారి ప్రత్యక్ష ప్రయోజనాల కోసం ఖర్చు చేయాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య డిమాండ్ చేశారు. బుధవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ పై కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 18 శాతం ఉన్న దళితులకు ప్రతి ఏటా బడ్జెట్లో అంకెలు పెంచుతూ ఖర్చులు మాత్రం తుంచుతున్నారని 2024- 25 ఆర్థిక సంవత్సరంలో కేటాయించిన బడ్జెట్ లో నూటికి 30% కూడా ఖర్చు చేయలేదన్నారు. 2023-24 బడ్జెట్లో 13,617 కోట్ల రూపాయలు ఖర్చు చేయలేదని ఆర్థిక మంత్రి శాసనసభలో ప్రకటించడం విడ్డురంగా ఉందన్నారు.కాగితాల్లో అంకెలుపెద్ద మొత్తాలలో పెంచుతున్నారని అవి ఖర్చు చేయని నిధులను సబ్ ప్లాన్ చట్టం ప్రకారంగా వచ్చే ఏడాది బడ్జెట్లో ఖర్చు చేయాలని చట్టం నిబంధనలను ఉల్లంఘిస్తున్నారని చెప్పారు. దళితుల యొక్క ఆవాసాలు విద్యా వైద్యం రహదారులు త్రాగునీరు వంటి మౌలిక ప్రత్యక్ష ప్రయోజనాలపై దృష్టి సారించలేదని చెప్పారు. రాష్ట్రంలో 64 లక్షల జనాభా కలిగిన దళితులకు కనీస ప్రాథమిక అవసరాలు తీర్చే విధంగా బడ్జెట్ ను సవరించాలని డిమాండ్ చేశారు.ఎస్సీ వర్గీకరణ



ఏ బి సి గ్రూపులుగా విడగొట్టిన ప్రభుత్వం,పెరిగిన దళిత జనాభా దామాషా ప్రకారంగా రిజర్వేషన్లు పెంచలేదన్నారు. గత ఏడాది క్రిందట చేవెళ్ల డిక్లరేషన్ ప్రకటించిన ప్రభుత్వం ఏటా 750 కోట్ల రూపాయలు కేటాయిస్తామని 12 లక్షల రూపాయలు అంబేద్కర్ అభయహస్తం కింద కేటాయిస్తామన్న మాటకు ఈ బడ్జెట్ లో నయా పైస కేటాయించలేదన్నారు.మూడు కార్పొరేషన్లుగా విడగొట్టి దళితుల యొక్క మౌలిక అభివృద్ధికి కృషి చేస్తామన్న మాట నీటి మూటగా మారిందన్నారు.ప్రభుత్వం ఏర్పడి 14 మాసాలు గడిచినప్పటికీ దళిత అభివృద్ధి శాఖకు ఎందుకు మంత్రిని నియమించలేదో చెప్పాలన్నారు.2020-21 లో 16,534 లికోట్లు కేటాయించగా 11884 కోట్లు ఖర్చు చేశారని,2021-22లో 21,306 కోట్లు కేటాయించగా 17085 కోట్ల రూపాయలు ఖర్చు చేశారని 2022- 23 బడ్జెట్లో 33,937 కోట్లు కేటాయించగా 15440 కోట్లు ఖర్చు చేశారని 2023-24 బడ్జెట్లో 36,750 కోట్లు కేటాయించగా 14,648 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారని 2024-25 బడ్జెట్లో 33,127 కోట్లు కేటాయించగా 9,824 కోట్లు మాత్రమే ఖర్చు చేసి సుమారు 70% నిధులు ఖర్చు చేయలేదని చెప్పారు. 70% బడ్జెట్ ఖర్చు చేయకుండా దళితుల అభివృద్ధి ఎలా సాధ్యమన్నారు. రాష్ట్రంలో దళితులు అసైన్డ్ భూములకు పట్టాలు ఇవ్వాలన్నారు. సాంఘిక సంక్షేమ హాస్టల్ విద్యార్థుల మెస్ ఛార్జీల బకాయి పెండింగ్లో ఉండటం సరికాదన్నారు.హాస్టల్ లో అద్దె భవనాల చెల్లింపులో జాప్యం జరుగుతుందన్నారు.ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం బాధితులకు సరైన సమయంలో చెల్లించడం లేదన్నారు కులాంతర వివాహాలు చేసుకున్న దంపతుల ప్రోత్సాహకాలు కూడా ఏళ్ల తరబడి పెండింగ్లో ఉంటున్నాయని చెప్పారు. ఎస్సీ కార్పొరేషన్ రుణాలు 2016 నుంచి నేటి వరకు పెండింగ్లో ఉండటం విచారకరమన్నారు గత ఏడాది సుమారు పది శాఖలకు ఒక్క రూపాయి కూడా ఖర్చు చేసిన దాఖలాలు లేవన్నారు పేదల భూ పంపిణీ ఊసే లేదన్నారు దాడులకు గురవుతున్న వారికి నష్టపరిహారం తక్షణ సహాయం అందించడం లేదన్నారు.పునరావాసం కల్పించడం లేదని చెప్పారు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం హైపర్ కమిటీ సమావేశం జరగట్లేదన్నారు.ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల పై నోడల్ ఆఫీసర్ ద్వారా ఆడిట్ చేయించాలన్నారు.సబ్ ప్లాన్ నిధులలో జవాబు ద్వారా తనాన్ని పెంపొందించాలని ఎస్సీ ఎస్టీ శాఖల సంక్షేమ అభివృద్ధి పథకాలను సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.బడ్జెట్ అసెంబ్లీ సమావేశాలు చర్చల సందర్భంగా ఆర్థికమంత్రి బట్టి విక్రమార్క మొత్తం దళితుల గిరిజనుల సబ్ ప్లాన్ నిధులపై ప్రత్యేక చర్చను ఏర్పాటు చేసి ఒక శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు.బడ్జెట్ పై పునరాలోచన చేసి దళిత అభివృద్ధి శాఖకు మంత్రిని నియమించాలన్నారు చేవెళ్ల డిక్లరేషన్ అమలుకు సరిపడా నిధులు కేటాయించాలని అంబేద్కర్ అభయహస్తానికి ఏటా 750 కోట్ల రూపాయలు కేటాయిస్తామన్న మాట నిలబెట్టుకోవాలని కోరుతూ మార్చి 20న జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేస్తాం అని ప్రభుత్వం న్ని డిమాండ్ చేశారు.

# నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో బిసి రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ బిల్లులను ఆమోదం







సత్యమేవ జయతే న్యూస్/ నర్సాపూర్ తెలుపుతూ అసెంబ్లీ సమావేశంలో క్యాబినెట్ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి గారి చిత్రపటాన్నికి పాలాభిషేకం నిర్వహించిన మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ గారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నో ఏండ్లుగా నలుగుతున్న సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేలా బీసీలకు రాజకీయ, ఉద్యోగ, విద్య, ఆర్థిక రంగాలలో 42 శాతానికి రిజర్వేషన్ల పెంపు బిల్లు,ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదింపజేయడం చారిత్రాత్మకమని అన్నారు.

కాంగ్రెస్ అగ్రనేత శ్రీ రాహుల్ గాంధీ గారి ఆలోచనల మేరకు తెలంగాణ ప్రభుత్వం కులగణన చేపట్టి.. కామారెడ్డి డిక్లరేషన్ మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు బిల్లు ఆమోదం పొందడం అభినందనీయం. ఎన్నో ఏళ్లుగా చిరకాల కోరికగా ఉన్న ఎస్సీ వర్గీకరణ అమలుకు ముందడుగు పడడం సంతోషకరం.

ఈ చరిత్రాత్మకు బిల్లు ఆమోదం ద్వారా అమరవీరుల ఆకాంక్ష నెరవేరేలా సామాజిక తెలంగాణ కు తెలంగాణ రాష్ట్రం పునాదులు వేసేందుకు అవకాశం ఏర్పడుతుంది. ఇంతటి సంతోషాన్ని పల్లెల్లో ఇంటింటికి చేరేలా పెద్ద ఎత్తున నెలరోజులపాటు సంబరాలు నిర్వహించాలని పిలుపునివ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్ గుప్త, నర్సాపూర్ మాజీ ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్, లలిత నర్సింగ్, నర్సాపూర్ మండల అధ్యక్షులు మల్లేష్, హత్నూర మండల అధ్యక్షులు క్రిష్ణ, నర్సాపూర్ పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు, మాజీ ఎంపీటీసీలు అశోక్, మేఘమాల, నర్సాపూర్ మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉదయ్ కుమార్, నర్సాపూర్ మండల్ ఓబీసీ సెల్ అధ్యక్షులు అశోక్ గౌడ్, నర్సాపూర్ మండల్ మైనార్టీ సెల్ అధ్యక్షులు అజ్మత్,రాధాకృష్ణ, రషీద్, నర్సాపూర్ మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయకుమార్, సుధీర్ కుమార్ గౌడ్, ఆంజనేయులు, మోహన్ దాస్ గౌడ్, కృష్ణ గౌడ్, సందీప్ శ్రీశైలం యాదవ్,దశరత్ గౌడ్, నగేష్, కృష్ణ గౌడ్, రవి గౌడ్, సాగర్ యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కొండాపూర్ మండల కేంద్రంలో ఫినో పేమెంట్స్ బ్యాంక్ నందు ఆధార్ సేవలు ఈ వారం శనివారం వరకు పొడిగింపు










కొండాపూర్ మండల కేంద్రంలో ఈనెల 16వ తేదీ ఆదివారం నుంచి ప్రారంభమైనటువంటి ఆధార్ సేవలు యొక్క క్యాంపు ఈనెల 20 తేది వరకు ఆధార్ సేవలు కొనసాగుతాయి. కొండాపూర్ మండల కేంద్రంలో ఆధార్ తప్పులు ఉన్నవాళ్లు ప్రజలు యువకులు నాయకులు అధికారులు చాలామంది తప్పులు తడకలు ఉండడంతో ఫినో పేమెంట్స్ బ్యాంకు కొండాపూర్ బ్రాంచ్ నందు ఆధార్ సేవ కేంద్రంకు భారీ ఎత్తున వచ్చి సేవలు సద్వినియోగం చేసుకున్నందున వలన సంగారెడ్డి రీజినల్ మేనేజర్ నరేందర్ పునరాలోచించి ఈ వారం అనగా 22 తేదీ శనివారం వరకు ఈ ఆధార్ కేంద్రం లో సేవలు పొడిగిస్తున్నామని తెలిపారు

# పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం




సత్యమేవ జయతే:వట్పల్లిసంగారెడ్డి జిల్లా వట్పల్లి మండలం పరిధిలోని మర్వేల్లి జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో పదవ తరగతి (2024-2025) చదువుకున్న విద్యార్థినీ విద్యార్థులు వీడుకోలు సమావేశం నిర్వహించారు. విద్యార్థులు మాట్లాడుతూ ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుకొని వెళ్ళిపోతున్నటువంటి విద్యార్థిని విద్యార్థులు పరీక్షల్లో మంచి మార్కుతో పాసై ఉన్నత చదువు చదివి మర్వేల్లి గ్రామానికి పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతులు సాధించాలని పిలుపునిచ్చారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు పి నాగిరెడ్డి సార్ మాట్లాడుతూ ఇన్నాళ్లు మంచి క్రమశిక్షణ, చదివిన విద్యార్థులు పదవ తరగతి పూర్తి చేసుకుని వెళ్తున్న విద్యార్థిని విద్యార్థులు మంచి భవిష్యత్తు ఉందని విద్యార్థులకు వీడ్కోలు పలికి బెస్ట్ ఆఫ్ లక్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం ,విద్యార్థిని, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

సత్యమేవ జయతే



## తునికి నల్ల పోచమ్మ జాతర లో నిండు బండ్లు ఊరేగింపు





సత్యమేవ జయతే న్యూస్/ కౌడిపల్లి కౌడిపల్లి మండలం తునికి గ్రామంలో బుధవారం శ్రీ నల్లపోచమ్మ జాతర ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో జరిగాయి.

ఈ సందర్భంగా నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి, గారు నర్సాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ దుర్గప్పగారి అశోక్ గౌడ్ గారు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు...జాతరలో భాగంగా బండ్ల ఊరేగింపు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యే సునీత రెడ్డి, గారు మాజీ చైర్మన్ అశోక్ గౌడ్ గారు ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో కౌడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రామా గౌడ్, మాజీ ఎంపీపీ రాజు నాయక్, పార్టీ నేతలు అమర్ సింగ్, కొండల్ రెడ్డి, సాయా గౌడ్, మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

## ఈ బడ్జెట్లో 6 గ్యారంటీ లు వందరోజుల హామీలకు మంగళం పి అశోక్. బి ఆర్ ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్..



సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా. తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ లో తీవ్ర అన్యాయం చేసిందని ఆయన ఆరో పిచ్చారు. పాత దళిత బంధు డబ్బులకు ఈ బడ్జెట్ లో వస్తావన లేదుఅంబేద్కర్ అభయాసం పేరుతో దళిత బంధు స్థానంలో 12 లక్షలు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ఈ బడ్జెట్ లో వుసే లేదు అన్నారు

ఆటో డ్రైవర్ల సంక్షేమం కు నిధులు కేటాయిస్తామని గతంలో చెప్పి ఇప్పుడు బడ్జెట్లో వుసే లేదు మహిళలకు 2500 గురించి ఎక్కడ ప్రస్తావన లేదు పేర్కొన్నారు

గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం చేనేత కార్మికుల కోసం 12 వందల కోట్లు కేటాయిస్తే ఈ బడ్జెట్లో కేవలం 300 కోట్లు మాత్రమే కేటాయించారు

కళ్యాణ లక్ష్యంతో పాటు తులం బంగారం మాట కూడా ఈ బడ్జెట్ లో లేకపోవడం బాధాకరం అభిప్రయపాడారు.

వ్యవసాయ రంగాన్ని గాలికి వదిలేసిన బడ్జెట్

కామరెడ్డి బీసీ డిక్లరేషన్ లో బీసీ సబ్ ఏర్పాటుచేసి20,000 కోట్లు కేటాయిస్తామని చెప్పి 1000 కోట్లు కేటాయించి చేతులు దులుపుకున్నారు

గత తొమ్మిదేళ్లలో కెసిఆర్ గారు చేసిన అప్పు కేవలం నాలుగు లక్షల 17 వేల కోట్లు అయితే సీఎం రేవంత్ రెడ్డి 15 నెలల్లో 1,60,000 కోట్లు అప్పులు చేయడం సిగ్గుచేటు అన్నారు

బడ్జెట్ అంతా తప్పులతడక అప్పుల మీద ఆధారపడి ఈ బడ్జెట్ ప్రవేశ పెట్టడం జరిగింది అన్నారు

అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీలను గాలికి వదిలేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తున్నారాని ఆయన ఆరోపించారు..

## ప్రజా పాలనలో ప్రజా రంజక బడ్జెట్ : పీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ళ రఘువీర్ రెడ్డి....



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా..రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ తెలంగాణ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రజా పాలన లో ప్రజా రంజాక బడ్జెట్ ప్రవేశ పెట్టారని పీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల రఘువీరారెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని రంగాలకు సముచిత ప్రాధాన్యత ఇచ్చిందనీ, సంక్షేమాన్ని అభివృద్ధిని ఎక్కడ మరువకుండా అన్ని శాఖలకు బడ్జెట్ కేటాయించిందని అన్నారు. గత ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేసిన దానిని అధిగమించి ఆరు గ్యారెంటీల అమలకు కృషి చేస్తూ బడ్జెట్ కేటాయించిందని అన్నారు. నిరుద్యోగుల కోసం 25,190 ఉద్యోగాల భర్తీకి అంగన్వాడీలలో 15,236 అలాగే రెవెన్యూ డిపార్ట్మెంట్లో 10954 గ్రామస్థాయి పోస్టులను భర్తీ చేయనున్నారు. ఎస్సీ వర్గీకరణ, బిసి రిజర్వేషన్లతో తెలంగాణా దేశ దృష్టిని ఆకర్షించధని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో తెలంగాణ అభివృద్ధిలో దూసుకెళ్తుందని, రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న ప్రభుత్వానికి రఘువీర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు

# ఎన్నిసార్లు తిరగాలి సారు



కార్యాలయం ముందు ఓ వృద్ధుడు అధికారుల రాక కోసం ఎదురుచూపు.రెండు ఎకరాల భూమి కు రైతు భరోసా డబ్బులు మాకు రావ సారు. రైతు భరోసా డబ్బులు రాలేవని వచ్చిన తెలిసో తెలియకో వికారాబాద్ వ్యవసాయ శాఖ కార్యాలయానికి వచ్చినా ఓ వృద్ధుడు.వికారాబాద్ జిల్లా పూడూరు మండలం మేడికొండ గ్రామానికి చెందిన మొగులయ్య తన కూతురు తో కాళ్లకు చెప్పులు లేకున్నా కూడా మండుతూ ఎండలో వికారాబాద్ వ్యవసాయ శాఖ కార్యాలయానికి వచ్చినా కూడా స్పందించని అధికారులు.

## మనూర్, నాగల్గిద్ద పోలీసు స్టేషన్లను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్ ఐపిఎస్.





సత్యమేవజయతేబినారాయణఖేడ్తేది: 19.03.2025 నాడు సంగారెడ్డి జిల్లా మానూర్, నాగల్గిద్ద పోలీసు స్టేషన్లను సర్ప్రైస్ విజిట్ చేసి, పోలీసు స్టేషన్ ఆవరణ, సిబ్బంది బ్యారెక్ పరిశుభ్రత మరియు స్టేషన్ రికార్డ్లను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్ ఐపిఎస్. గారు. లాంగ్ పెండింగ్ గ్రేవ్ కేసులు, అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులు, యన్.బి.డబ్ల్యూ తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ.. లాంగ్ పెండింగ్, అండర్ ఇన్వెస్టిగేషన్ కేసుల చేదనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలని, ప్రతి కేసులో నాణ్యమైన, ఇన్వెస్టిగేషన్ చేయాలని యస్.హెచ్.ఓ లకు సూచనలు చేశారు. యన్.బి.డబ్ల్యూ ఎగ్జిక్యూషన్ కొరకు సబ్-డివిజన్ పరిధిలో స్పెషల్ టీమ్స్ ఏర్పాటు చేసి ఎగ్జిక్యూషన్ చేయాలని డియస్పీ కి సూచనలు చేశారు. మన చుట్టూ జరుగుతున్న సైబర్ నేరాలు, ఆన్లైన్ గేమ్స్, గేమింగ్ ఆప్స్ గురించి, వాటి వలన జరిగే మోసాల గురించి ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.

జరిగిన నేరాన్ని చేదించడం కంటే, నేరాలు జరగకుండా నివారించడం మేలు అని, పగలు, రాత్రి బీట్ డ్యూటి మరియు పెట్రోలింగ్ అధికారులు, నైట్ గస్తీ కాస్తూ అనుమానిత వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించాలని అన్నారు. ఎన్ఫోర్స్మెంట్ లో భాగంగా ప్రధాన కూడళ్లలో వెహికిల్ చెక్కింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ రూల్స్ పై ప్రజలలో అవగాహన కల్పించాలని యస్.హెచ్.ఒ కు పలు సూచనలు చేశారు. అనంతరం సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ.. అధికారులు సిబ్బంది 24ll7 హెడ్ క్వార్టర్స్ లో అందుబాటులో ఉండాలని, దూర ప్రాంతాల నుండి ప్రయాణాలకు దూరంగా ఉండాలని, ముఖ్యంగా బైక్ నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని అన్నారు. ట్రాఫిక్ రూల్స్ ను పాటిస్తూ ఇతరులకు ఆదర్శంగా ఉండాలని సూచించారు.

ఈ విజిటింగ్ నందు నారాయణఖేడ్ డియస్పీ వెంకట్ రెడ్డి, ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, నాగల్గిద్ద ఎస్ఐ సాయిలు, మానూర్ ఎ.ఎస్ఐ గోవింద్ నాయక్ సిబ్బంది తదితరులు ఉన్నారు

## పెద్దెముల్ తహసీల్దార్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి... కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య....



సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా. పెద్దముల్ మండలంలోని ఇందూర్ గ్రామానికి సంబంధించిన సతంగారి నర్సమ్మ సర్వేనెంబర్ 278/8, విస్తీర్ణం 2:10,సతంగారినర్సప్ప,సర్వే నంబర్ 278/7,విస్తర్ణం2:22 సతంగారి నౌజప్ప, సర్వే నంబర్ 278/6,విస్తర్ణం 3:01 భూమికి సంబందించిన తల్లిదండ్రుల పేరు మీద ఉన్న భూమిని,వీరసత్ పట్టా మార్పిడి చేయగలరని తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య మాట్లాడుతూ గత 7 సంవత్సరాలు నుండి ఇందూర్ గ్రామానికి చెందిన దళిత కుటుంబాలు డివిజన్,జిల్లా స్థాయి,రాష్ట్ర ఆఫీస్ ల చుట్టూ తిరిగిన ఇప్పటివరకు పేదవారికి విరసత్ పట్టా మార్పిడి చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్న గారిపై చట్టపరమైన చర్యలు తీసుకోగలరని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం దళితులకు ఆర్థిక పరంగా ఆదుకుంటామని హామీ ఇస్తూ గత 78 ఏండ్ల క్రితం ప్రభుత్వ పేదలకు ప్రభుత్వ భూములు సాగు చేయడానికి ఇస్తే ఇప్పుడున్న ప్రభుత్వం మరియు అధికారులు దళితుల భూములు గుంజుకుంటున్నారని అన్నారు.ఇప్పటికైనా తహసీల్దార్ పై మరియు పై స్థాయి అధికారులు అట్టి దళిత కుటుంబాలకు విరాసత్ పట్టా చేసి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కార్యాలయం దళితులందరిని ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించడం జరిగింది.ఈ కార్యక్రమం లో నర్సప్ప,నర్సమ్మ, లక్ష్మి, బందెప్ప,తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణా రాష్ట్ర వార్షిక బడ్జెట్. స్పీకర్ ప్రసాద్ కుమార్ కు శుభాకాంక్షలు తెలిపిన డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క



..సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా..తెలంగాణ రాష్ట్ర వార్షిక బడ్జెట్ (2025-26) ప్రతులను శాసనసభాపతి శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ శాసనసభ భవనంలోని స్పీకర్ చాంబర్ లో అందజేసిన తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క శుభాకాంక్షలు తెలిపారు

## హన్మాపూర్ లో వ్యక్తి దారుణ హత్య..సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.. కట్టుకున్న భర్తను కడతేర్చిన భార్య కన్న కొడుకుని కిరాతకంగా చంపిన తల్లి.

భార్య తల్లి కలిసి ఓ వ్యక్తిని చంపిన ఘటన పెద్దేముల్ మండలంలో చోటుచేసుకుంది. వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండల పరిధిలోని హన్మపూర్ గ్రామంలో ఓ వ్యక్తి దారుణ హత్యకు గురైన ఘటన పెద్దేముల్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. బక్కని శ్రీనివాస్ హన్మాపూర్ గ్రామము.మేము మా తల్లిదండ్రులకు నలుగురము సంతానం. నేను రెండవ వాడిని, నా తర్వాత ఇద్దరు తమ్ముళ్లు పెళ్లి కాకముందే చనిపోయినారు. నాకు అన్న అయినటువంటి బక్కని వెంకటేష్ (33)ఇతనికి 14 సంవత్సరాల క్రితం మా గ్రామానికి చెందినటువంటి సబిత తో వివాహమైనది. వీరికీ ఇద్దరు పిల్లలు లావణ్య 13 సంవత్సరాలు,కిషోర్ 8 సంవత్సరాల పిల్లలు ఉన్నారు. వీళ్ళందరూ కలిసి మా అన్న వెంకటేష్ ఇంట్లో ఉంటున్నారు. వీరితో పాటు మా అమ్మ అయినా లక్ష్మమ్మ మా అన్న వదినలతో వారి ఇంట్లోనే ఇంట్లోనే ఉండేది.అయితే మా అన్న అయినటువంటి బక్కని వెంకటేష్ కు వివాహం అయిన 4,5 సంవత్సరాల నుండి మద్యం త్రాగుటకు బానిస అయ్యి, ప్రతిరోజు మద్యం త్రాగి వచ్చి ఇంట్లో వారితో గొడవ పడుతూ వారిని ఇబ్బంది పెడుతూ ఉండేవాడు. ఇట్టి విషయంపై గతంలో మా గ్రామం హన్మాపూర్ గ్రామ పెద్దమనుషుల సమక్షంలో కూర్చోబెట్టుకొని మా అన్నకు నచ్చ చెప్పినాము. అయినా తన ప్రవర్తన ఎలాంటి మార్పు రాలేదు. అయితే గతంలో ఒకసారి ఇలాగే మద్యం తాగి వచ్చి ఇంట్లో గొడవ పడగా, మా వదిన సబిత మా అన్నని కొట్టి పడేసి.. ఎవరో కొట్టి పోయినారని మాతో అబద్ధం చెప్పి తప్పించుకుంది. ఈ క్రమంలో బుధవారం19 మార్చి తెల్లవారుజామున ఐదు గంటల సమయంలో, మా అమ్మ లక్ష్మమ్మ మరియు మా వదిన సవిత ఇద్దరు కలిసి తెల్లవారుజామున 4:30 నిమిషాలకు నా ఇంటికి వచ్చి, నాతో వారు మీ అన్న రాత్రి నుండి ఇంటికి రాలేదు, ఇప్పుడు నిద్రలేచి బయటకు వచ్చి చూసేసరికి మీ అన్న రక్తపు మడుగులో పడి ఉండి చనిపోయి ఉన్నాడు అని చెప్పినారు. వెంటనే నేను అక్కడికి వెళ్లి చూడగా మా అన్న రక్తం మడుగులో పడి, కుడి చెవి దగ్గర రక్త గాయాలు అయి ఉన్నాయి. అలాగే నోటి నుండి, ముక్కు నుండి చెవి నుండి రక్తస్రావం అయ్యింది. ఈ సమయంలో మా అమ్మ లక్ష్మమ్మ, మా వదిన సబిత ఇద్దరు అక్కడి నుండి పారిపోయారు. దీంతో మా అన్న మరణం పై మా వదిన సబిత, మా అమ్మ లక్ష్మమ్మ కలిసి కొట్టి చంపినట్లు నాకు అనుమానంగా ఉన్నది అని మృతుడి సోదరుడు శ్రీనివాస్ తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో కుటుంబ సభ్యులు శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీధర్ రెడ్డి వెల్లడించారు.

## అరుదైన కాలేయ వ్యాధితో బాధపడుతున్న వారి కి ఆర్థిక సహాయం



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.. 9నెలలమాస్టర్ వశిష్ఠ యేక వైద్య చికిత్స నిమిత్తం తాండూర్ కిరాణా మర్చంట్ అసోసియేషన్ వ 53,170/- రూపాయలు ఆర్బిఎల్ సీఈవో బుయ్యని శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో అందజేయడం జరిగింది అలాగే డాక్టర్ శరత్ చంద్ర తరపున భీమ్ శెట్టి అనిల్ కుమార్ గారు 5000 అందజేయడం జరిగింది ఈ సందర్భంగా అందరూ చిన్నారి వశిష్ట కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆర్థిక సాయం చేసిన కిరాణా మర్చంట్ అసోసియేషన్ వారికి చిన్నారి వశిష్ట కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో భీమ్ శెట్టి అనిల్ కుమార్, కే.నాగరాజు, పోల వీరన్న,లక్ష్మీనారాయణ బుబ్, పర్యాద రామకృష్ణ,మైపాల్ రెడ్డి మరియు జితేందర్ రెడ్డి,జోషి వికాస్ గారు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో బి.సి. బిల్లు పాస్ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం,



సత్యమేవ జయతే - శేరి లింగంపల్లి శేరి లింగంపల్లి : రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి గారికి, కాంగ్రెస్ యువ నాయకుడు పార్లమెంట్ సభ్యులు రాహుల్ గాంధీ గారికి పాలాభిషేకం శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఎమ్మెల్యే క్యాండిడేట్ కాంగ్రెస్ ఇంచార్జ్ చేసిన పాలాభిషేకంలో పాల్గొన్న బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ బృందం. శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇంజార్జ్ శ్రీ జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో చందానగర్ శేరి లింగంపల్లి

చందానగర్లో రాహుల్ గాంధీ గారికి రేవంత్ రెడ్డి గారికి పాలాభిషేకం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పలువురు బిసి 42 శాతం రిజర్వేషన్ ఎస్సీ ఎస్టీలకు న్యాయం జరిగునట్లు వర్గీకరణ

రెండు బిల్లులు అసెంబ్లీలో పాస్ చేసినందు నా కాంగ్రెస్ పార్టీకి రాహుల్ గాంధీ గారికి రేవంత్ రెడ్డి గారికి కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ ప్రసంగించారు బిసి ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ గురించి అసెంబ్లీలో బిల్లు పాస్ చేసి కేంద్రానికి పంపడమే కాకుండా, స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ బీసీలకు అమలు పరుస్తామని రేవంత్ రెడ్డి నిండు సభ అసెంబ్లీలో ప్రకటించడం విశేషం అందుకుగాను కాంగ్రెస్ ప్రభుత్వానికి రాహుల్ గాంధీ గారికి రేవంత్ రెడ్డి గారికి మరియు కాంగ్రెస్ శ్రేణుల అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ అభినందన సభలో మాట్లాడడం జరిగింది. రాబోవు స్థానిక సంస్థల, గ్రామపంచాయతీ నుండి హైదరాబాద్ పట్టణం జిహెచ్ఎంసి వరకు కూడా 42 శాతం బీసీలకు రిజర్వేషన్ అమలు చేయాలని సభలో కోరడం జరిగింది. ఎస్సీల వర్గీకరణ బిల్లు మరియు బీసీల జనగణన తెలంగాణా

రాష్ట్రంలో ఒక కొత్త అధ్యాయం. అందుకుగాను కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ కార్యక్రమం చేసిన శేర్లింగంపల్లి ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ గారికి రఘునందన రెడ్డి గారికి అభివందనాలు తెలియజేశారు. ఇకముందు కూడా కాంగ్రెస్ శ్రేణులు కాంగ్రెస్ ప్రభుత్వం పేదరిక నిర్మూలన మరియు బీసీలకు రాజకీయ సామాజిక ఆర్థిక విద్య వైద్య ఉపాధి ఉద్యోగ రంగాల్లో న్యాయం జరిగే విధంగా చూడాలని సభ నుదేశించి మనవి చేయడం జరిగింది.

బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న తన సందేశంలో కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు పరిచే విధంగా అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదించినందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి తెలంగాణ అసెంబ్లీకి,

స్పీకర్ గారికి కాంగ్రెస్ శ్రేణులు అందరికీ ధన్యవాదాలు అభివందనములు తెలియజేయడం జరిగింది. ఎస్సీల వర్గీకరణ బీసీల కులగణన 42 శాతం రిజర్వేషన్ ఇది చారిత్రక ఘట్టం అంబేద్కర్ ఆధ్వర్యంలో వచ్చిన రాజ్యాంగం ప్రకారం కొంతవరకు ఎస్సీలకు ఎస్టీలకు న్యాయం జరిగిన పేదలైన బీసీలకు న్యాయం జరగలేదు. ఈ రిజర్వేషన్ తో కొంతవరకైనా రాజకీయ రంగంలో న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నామని తెలియజేయడం జరిగింది. అనేకమంది కాంగ్రెస్ నాయకులు సీనియర్ నాయకులు కార్పొరేటర్లు మరియు ఎందరో ప్రసంగించి రేవంత్ రెడ్డి గారికి రాహుల్ గాంధీ గారికి అభినందనలు తెలియజేశారు . ఆఖరు గా కాంగ్రెస్ ఇంచార్జ్ జగదీశ్వర్ రెడ్డి గారు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి కేక్ కట్ చేసి రాహుల్ గాంధీ రేవంత్ రెడ్డి గారికి , మైనార్టీ నాయకుడైన షబ్బీర్ అలీ గారికి కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్ గౌడ్ గారికి మరియు పెద్దలకు పాలాభిషేకం చేసి సభను ఉద్దేశించి ప్రసంగించడం జరిగింది. ఈరోజు బీసీలకు ఎస్సీలకు పండుగ రోజు అని సంతోషం వ్యక్తపరుస్తూ రేవంత్ రెడ్డి గారికి మరియు రాహుల్ గాంధీ గారికి కాంగ్రెస్ హై హాయ్ కమాండ్స్ ఇచ్చిన మాట ప్రకారం జనగణన బీసీ రిజర్వేషన్ 42 శాతం ఎస్సీల వర్గీకరణ చేసినందుకు అభివందనములు తెలియజేశారు ఇకముందు కూడా కాంగ్రెస్ శ్రేణులు అందరు తెలంగాణ రాష్ట్రం సోనియా గాంధీ కాంగ్రెస్ ప్రభుత్వమే ఇచ్చినందున మనం ప్రచారం చేసుకోలేకపోయాం బీసీలకు రిజర్వేషన్ కాకుండా మహిళలకు ధనవంతులు చేసే కార్యక్రమం ఆరు గ్యారంటీలు మరియు అనేక సంక్షేమ కార్యక్రమాలు పేదల గురించి చేస్తున్నామని ఇది మన కార్యకర్తలు ముఖ్యంగా నాయకులు అందరూ ఇంటింటికి గల్లి గల్లి తిరిగి అన్ని పది డివిజన్లలో ప్రచారం చేయాలని మనం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు మంచి పనులు అభివృద్ధి పథంగా తెలంగాణను ముందుకు తీసుకెళుతున్న కార్యక్రమాలు అన్నిటిని కింది సాయి వరకు ఇంటింటికి ప్రచారం చేయాలని కోరడం జరిగింది ఈ పాలాభిషేకం కార్యక్రమంలో రఘు నందన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సభలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి మహిళా మణులకు అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ ముఖ్యంగా బీసీ నాయకులు బేరి రామచంద్ర యాదవ్ ఆర్కే సాయన్న ముదిరాజ్ పాల్గొన్నందుకు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది . పది డివిజన్లో జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో పాలాభిషేకాలు జరుగుతాయని ఆయన డిక్లేర్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వీరేశం గౌడ్, అశోక్ గౌడ్, మోహన్ గౌడ్, సురేష్ గౌడ్, యాదయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మహిపాల్ యాదవ్, రాజేష్ యాదవ్, కిట్టు యాదవ్, నరసింహ గౌడ్, ముఖ్యంగా జగదీశ్వర్ గౌడ్ తో పాటు రఘునందన్ రెడ్డి నరసింహ యాదవ్ హైటెక్ సిటీ కృష్ణ యాదవ్ గౌడ్ బీసీ అధ్యక్షుడు బేరి రామచంద్ర యాదవ్ బీసీ ఫెడరేషన్ అధ్యక్షుడు సాయన్న ముదిరాజ్ మహిళలు,

పెద్దలు ,కాంగ్రెస్ శ్రేణులు అనేకమంది పాల్గొని చందానగర్ లో జరిగిన అంబేద్కర్ విగ్రహం సాక్షిగా ఈ కార్యక్రమం విజయవంతం చేయడం జరిగింది.తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో బి.సి. బిల్లు పాస్ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి గారికి, కాంగ్రెస్ యువ నాయకుడు పార్లమెంట్ సభ్యులు రాహుల్ గాంధీ గారికి పాలాభిషేకం శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఎమ్మెల్యే క్యాండిడేట్ కాంగ్రెస్ ఇంచార్జ్ చేసిన పాలాభిషేకంలో పాల్గొన్న బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ బృందం. శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇంజార్జ్ శ్రీ జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో చందానగర్ శేరి లింగంపల్లిచందానగర్లో రాహుల్ గాంధీ గారికి రేవంత్ రెడ్డి గారికి పాలాభిషేకం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పలువురు బిసి 42 శాతం రిజర్వేషన్ ఎస్సీ ఎస్టీలకు న్యాయం జరిగునట్లు వర్గీకరణ రెండు బిల్లులు అసెంబ్లీలో పాస్ చేసినందు నా కాంగ్రెస్ పార్టీకి రాహుల్ గాంధీ గారికి రేవంత్ రెడ్డి గారికి కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ ప్రసంగించారు బిసి ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ గురించి అసెంబ్లీలో బిల్లు పాస్ చేసి కేంద్రానికి పంపడమే కాకుండా, స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ బీసీలకు అమలు పరుస్తామని రేవంత్ రెడ్డి నిండు సభ అసెంబ్లీలో ప్రకటించడం విశేషం అందుకుగాను కాంగ్రెస్ ప్రభుత్వానికి రాహుల్ గాంధీ గారికి రేవంత్ రెడ్డి గారికి మరియు కాంగ్రెస్ శ్రేణుల అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ అభినందన సభలో మాట్లాడడం జరిగింది. రాబోవు స్థానిక సంస్థల, గ్రామపంచాయతీ నుండి హైదరాబాద్ పట్టణం జిహెచ్ఎంసి వరకు కూడా 42 శాతం బీసీలకు రిజర్వేషన్ అమలు చేయాలని సభలో కోరడం జరిగింది. ఎస్సీల వర్గీకరణ బిల్లు మరియు బీసీల జనగణన తెలంగాణా రాష్ట్రంలో ఒక కొత్త అధ్యాయం. అందుకుగాను కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ కార్యక్రమం చేసిన శేర్లింగంపల్లి ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ గారికి రఘునందన రెడ్డి గారికి అభివందనాలు తెలియజేశారు. ఇకముందు కూడా కాంగ్రెస్ శ్రేణులు కాంగ్రెస్ ప్రభుత్వం పేదరిక నిర్మూలన మరియు బీసీలకు రాజకీయ సామాజిక ఆర్థిక విద్య వైద్య ఉపాధి ఉద్యోగ రంగాల్లో న్యాయం జరిగే విధంగా చూడాలని సభ నుదేశించి మనవి చేయడం జరిగింది.

బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న తన సందేశంలో కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు పరిచే విధంగా అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదించినందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి తెలంగాణ అసెంబ్లీకి,

స్పీకర్ గారికి కాంగ్రెస్ శ్రేణులు అందరికీ ధన్యవాదాలు అభివందనములు తెలియజేయడం జరిగింది. ఎస్సీల వర్గీకరణ బీసీల కులగణన 42 శాతం రిజర్వేషన్ ఇది చారిత్రక ఘట్టం అంబేద్కర్ ఆధ్వర్యంలో వచ్చిన రాజ్యాంగం ప్రకారం కొంతవరకు ఎస్సీలకు ఎస్టీలకు న్యాయం జరిగిన పేదలైన బీసీలకు న్యాయం జరగలేదు. ఈ రిజర్వేషన్ తో కొంతవరకైనా రాజకీయ రంగంలో న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నామని తెలియజేయడం జరిగింది. అనేకమంది కాంగ్రెస్ నాయకులు సీనియర్ నాయకులు కార్పొరేటర్లు మరియు ఎందరో ప్రసంగించి రేవంత్ రెడ్డి గారికి రాహుల్ గాంధీ గారికి అభినందనలు తెలియజేశారు . ఆఖరు గా కాంగ్రెస్ ఇంచార్జ్ జగదీశ్వర్ రెడ్డి గారు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి

కేక్ కట్ చేసి రాహుల్ గాంధీ రేవంత్ రెడ్డి గారికి , మైనార్టీ నాయకుడైన షబ్బీర్ అలీ గారికి కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్ గౌడ్ గారికి మరియు పెద్దలకు పాలాభిషేకం చేసి సభను ఉద్దేశించి ప్రసంగించడం జరిగింది. ఈరోజు బీసీలకు ఎస్సీలకు పండుగ రోజు అని సంతోషం వ్యక్తపరుస్తూ రేవంత్ రెడ్డి గారికి మరియు రాహుల్ గాంధీ గారికి కాంగ్రెస్ హై హాయ్ కమాండ్స్ ఇచ్చిన మాట ప్రకారం జనగణన బీసీ రిజర్వేషన్ 42 శాతం ఎస్సీల వర్గీకరణ చేసినందుకు అభివందనములు తెలియజేశారు ఇకముందు కూడా కాంగ్రెస్ శ్రేణులు అందరు తెలంగాణ రాష్ట్రం సోనియా గాంధీ కాంగ్రెస్ ప్రభుత్వమే ఇచ్చినందున మనం ప్రచారం చేసుకోలేకపోయాం బీసీలకు రిజర్వేషన్ కాకుండా మహిళలకు ధనవంతులు చేసే కార్యక్రమం ఆరు గ్యారంటీలు మరియు అనేక సంక్షేమ కార్యక్రమాలు పేదల గురించి చేస్తున్నామని ఇది మన కార్యకర్తలు ముఖ్యంగా నాయకులు అందరూ ఇంటింటికి గల్లి గల్లి తిరిగి అన్ని పది డివిజన్లలో ప్రచారం చేయాలని మనం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు మంచి పనులు అభివృద్ధి పథంగా తెలంగాణను ముందుకు తీసుకెళుతున్న కార్యక్రమాలు అన్నిటిని కింది సాయి వరకు ఇంటింటికి ప్రచారం చేయాలని కోరడం జరిగింది ఈ పాలాభిషేకం కార్యక్రమంలో రఘు నందన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సభలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి మహిళా మణులకు అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ ముఖ్యంగా బీసీ నాయకులు బేరి రామచంద్ర యాదవ్ ఆర్కే సాయన్న ముదిరాజ్ పాల్గొన్నందుకు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది . పది డివిజన్లో జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో పాలాభిషేకాలు జరుగుతాయని ఆయన డిక్లేర్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వీరేశం గౌడ్, అశోక్ గౌడ్, మోహన్ గౌడ్, సురేష్ గౌడ్, యాదయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మహిపాల్ యాదవ్, రాజేష్ యాదవ్, కిట్టు యాదవ్, నరసింహ గౌడ్, ముఖ్యంగా జగదీశ్వర్ గౌడ్ తో పాటు రఘునందన్ రెడ్డి నరసింహ యాదవ్ హైటెక్ సిటీ కృష్ణ యాదవ్ గౌడ్ బీసీ అధ్యక్షుడు బేరి రామచంద్ర యాదవ్ బీసీ ఫెడరేషన్ అధ్యక్షుడు సాయన్న ముదిరాజ్ మహిళలు,

పెద్దలు ,కాంగ్రెస్ శ్రేణులు అనేకమంది పాల్గొని చందానగర్ లో జరిగిన అంబేద్కర్ విగ్రహం సాక్షిగా ఈ కార్యక్రమం విజయవంతం చేయడం జరిగింది.

## శ్రీరాములపల్లి కేజిబివి లొ ఎగ్జామ్ పాడ్స్ పంపిణి చేసిన శిరీష ఆకినపల్లి .



సత్యమేవ జయతే - శ్రీరాములపల్లిశ్రీరాములపల్లి : 19.03.2025 రోజునా.. ఇల్లంతకుంట మండల పరిధిలోని శ్రీరాములపల్లి కస్తూర్బ గాంధీ గురుకుల పాఠశాలలో పదోవ తరగతి చదువుతున్న విద్యార్థులకు తనవంతు సహాయంగా 40 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లను బాహుకరించడం జరిగింది..

శిరీష ఆకినపల్లి మాట్లాడుతూ ,ఆరొగ్యకరమిన సమాజం తరగతి గదిలోనే రూపుదిద్దుకుంటుంటది. సంవత్సరం చదివిన విషయాన్ని సమయ స్ఫూర్తితో పరిక్ష హాల్ లో ప్రెసెంటేషన్ చేయడం మన ముందు ఉన్న కర్తవ్యం అని చేపోయడం జరిగింది. ఈ కార్యక్రం లో ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది పాల్గొన్నారు..

## కొత్త మద్యం బ్రాండ్ల దరఖాస్తు గడువు పెంపు..!



సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : రాష్ట్రంలో కొత్త మద్యం బ్రాండ్లకు సంబంధించిన రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగుతున్నది. నియంత్రిత మద్యం మార్కెట్లో ప్రభుత్వం కొత్త బ్రాండ్ల ప్రవేశానికి అనుమతులు జారీ చేస్తున్నది. ఈ క్రమంలో ఎక్సైజ్ శాఖ ఇప్పటికే కొత్త మద్యం బ్రాండ్ల రిజిస్ట్రేషన్‌కు దరఖాస్తులను ఆహ్వానించిన విషయం తెలిసిందే. మొదట నూతన బ్రాండల్లకు సంబంధించిన దరఖాస్తులను సమర్పించేందుకు మార్చి 15 వరకు గడువు ఇవ్వగా.. తాజాగా గడువును ఏప్రిల్ 2 వరకు పొడిగించింది. ఈ మేరకు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ కమిషనర్ చెవ్వూరు హరి కిరణ్ ప్రకటన విడుదల చేశారు.

ఇక రాష్ట్రంలో తెలంగాణలో లేని విదేశీ, దేశీయ లిక్కర్, బీరు కంపెనీలు తమ మద్యం ఉత్పత్తి బ్రాండ్లను అమ్మకాలు జరుపుకునేందుకు వీలుగా.. టీజీబీసీఎల్‌కు 39 కంపెనీలు దరఖాస్తులు చేసుకున్నాయి. టీజీబీసీఎల్‌లో రిజిస్టర్ కాని కొత్త కంపెనీలు ఇతర రాష్ట్రాల్లో జరుపుతున్న తమ మద్యం అమ్మకాలపై నాణ్యత ప్రమాణాలతో అమ్మకాలు జరుపుతున్నట్లుగా.. మద్యం అమ్మకాలపై ఎలాంటి ఆరోపణలు లేవనే నిర్ధారణ సర్టిఫికేషన్ పత్రం దరఖాస్తుతో జత పరచాలని టీజీబీసీఎల్ స్పష్టం చేసింది. టీజీబీసీఎల్ కోరిన విధంగా సర్టిఫికెట్లను జతచేయడంలో కొంత ఆలస్యం జరుగుతుందని.. ఈ క్రమంలో దరఖాస్తు గడువును పెంచాలని పలు కంపెనీలు కోరాయి. ఈ క్రమంలో దరఖాస్తు గడువును ఏప్రిల్ 2 వరకు పెంచినట్లు హరి కిరణ్ పేర్కొన్నారు.

## చిత్రా లేఅవుట్‌లో ప్రభుత్వ స్థలం కబ్జాకు యత్నం..!




సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : ఆర్కేపురం డివిజన్ చిత్రా లేఅవుట్ కాలనీలో హెచ్ఎండీఏకు సంబంధించిన విలువైన ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసేందుకు కొందరు ప్రయత్నాలు చేస్తున్నారని ఆ కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు ఆరోపిస్తున్నారు. వివరాల్లోకి వెళితే రంగారెడ్డి జిల్లా కోర్టు పక్కన హెచ్ఎండీఏ 1999లో 28 ఎకరాల విస్తీర్ణంలో లేఅవుట్ చేసింది. 53 ఓపెన్ ప్లాట్లను చేసి, సుమారు 1000 ఫ్లాట్లతో కూడిన 50 అపార్ట్‌మెంట్స్ భవనాలను నిర్మించి వివిధ గ్రూప్ హౌసింగ్ డెవలపర్లకు 2003-04 లో బహిరంగ వేలంలో విక్రయించారు. లేఅవుట్ చేసిన సమయంలో లేఅవుట్ ఉత్తరం వైపు 3000 చదరపు గజాల భూమిని కమ్యూనిటీ హాల్, సామాజిక కార్యక్రమాల కోసం ఖాళీ స్థలాన్ని వదిలేశారు. ఇటీవల కాలంలో పక్కనే నివాసముండే ఎన్టీఆర్ నగర్ బంజారా బస్తీ వాసులు ఆ స్థలాన్ని కబ్జా చేసి అక్కడ సేవాలాల్ మహారాజ్ ఆలయాన్ని నిర్మించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని చిత్రలే అవుట్ కాలనీవాసులు తెలిపారు.ఈ విషయంపై హెచ్ఎండీఏ కమిషనర్, ఎల్బీనగర్ జోనల్ కమిషనర్, సరూర్‌నగర్ సర్కిల్ ఉప కమిషనర్‌కు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోవడంలేదని కాలనీవాసులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి విలువైన ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరుతున్నారు.

## ఏరులై పారుతున్న డ్రైనేజీ నీరు.. మురికిమయంగా మారిన లష్కర్ రోడ్లు..



సత్యమేవ జయతే - బేగంపేట్ బేగంపేట్ : లష్కర్‌లో రోడ్లన్నీ డ్రైనేజీ మురికి కూపాలుగా మారాయి. ఎక్కడ చూసిన రోడ్లపై డ్రైనేజి మురికి నీరు పొంగి పొర్లుతుంది. దీంతో ఆ ప్రాంతాలు దుర్గంధ భరితంగా మారుతున్నాయి. దీంతో పాటు రోడ్లపై రాకపోకలు సాగించలేక వాహనదారులు, పాదాచారులు అనేక అవస్థలు పడుతున్నారు.

ఈ సమస్య రాంగోపాల్‌పేట్, బేగంపేట్ డివిజన్లను కలిపే ప్రాంతాల్లో అనేక ఏండ్లుగా తలెత్తుతున్నాయి. కానీ ఇప్పటి వరకు పరిష్కారం కావడం లేదు. బేగంపేట్, రాంగోపాల్‌పేట్ డివిజన్లను కలిపై ప్రాంతాలైన ప్యారడైజ్ చౌరస్తా, సింధి కాలనీలు ఇక్కడ ప్రధాన ప్రాంతాలు. ఈ ప్రాంతాల్లో గత నాలుగు రోజులుగా ప్రధాన రోడ్లపై డ్రైనేజి మురికి నీరు పొంగి పొర్లుతుంది. అయినా కానీ ఏ ఒక్క జలమండలి అధికారి కూడా అటువైపు కన్నెత్తి చూడటం లేదు. గతంలో ఇలాంటి సమస్యలు తలెత్తినప్పుడు అప్పుడు మంత్రిగా ఉన్న తలసాని శ్రీనివాసయాదవ్ అధికారులతో వెనువెంటనే సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేశారు. ప్రస్తుతం అధికారులు ప్రజా సమస్యలను ఏ మాత్రం పట్టించుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి.

## చెరువుల సంరక్షణపై హైడ్రాకు చిత్తశుద్ధి లేదా..? : అరికెపూడి గాంధీ



సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : చెరువుల సుందరీకరణ, పరిరక్షణపై హైడ్రాకు చిత్తశుద్ధి లోపించిందని పీఏసీ ఛైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరికపూడి గాంధీ విమర్శించారు. చెరువు పరిరక్షణ కోసం హైడ్రా సెక్యూరిటీ సిబ్బందిని నియమించినప్పటికీ నియోజకవర్గంలోనే అతి పెద్దదైన గంగారం చెరువులో ఐదు ఎకరాలలో మట్టి నింపారని ఆరోపించారు. తాను పూర్తిస్థాయి సమాచారంతో ఈ విషయాన్ని వెల్లడిస్తున్నానని చెప్పారు. ఈ తతంగం చూస్తుంటే హైడ్రా సెక్యూరిటీ సిబ్బంది చెరువులో మట్టి నింపేందుకు పరోక్షంగా సహకరిస్తున్నట్లు అనుమానం [illegible]

చెరువుల పరిరక్షణకు చర్యలు తీసుకుంటామని ఓవైపు హైడ్రా కమిషనర్ రంగనాథ్ చెబుతుంటే ఆ విభాగం సిబ్బంది ఇలా విలువైన చెరువు స్థలాలను అన్యాక్రాంతం అయ్యేలా వ్యవహరిస్తుండటం సరైనది కాదన్నారు. రాజకీయాల కోసం తాను మాట్లాడటం లేదని, తనకు నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యమని గాంధీ చెప్పారు. చెరువుల పరిరక్షణకు నియోజకవర్గ ప్రతినిధిగా తాను కృషి చేస్తూ, పలు సంస్థలను సుందరీకరణకు చైతన్యపరిచి ముందుకు తీసుకువస్తుంటే, పరిరక్షణ బాధ్యతలు తీసుకోవాల్సిన హైడ్రా సిబ్బందే ఇలా పరోక్షంగా స్థలాల ఆక్రమణకు సహకరిస్తుండడం హైడ్రాకు చెరువుల పరిరక్షణపై ఏమాత్రం చిత్తశుద్ధి ఉందో తేటతెల్లం చేస్తోందని ఆరోపించారు.శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ డివిజన్ పరిధిలో పటేల్ కుంట చెరువు సుందరీకరణ పనులను కార్పొరేటర్ శ్రీకాంత్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ.. గంగారం చెరువులో మట్టి నింపే విషయమై హైడ్రా సెక్యూరిటీ సిబ్బందిపై తాను పూర్తి సమాచారంతోనే ఈ విషయాలను బహిరంగంగా వెల్లడిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. తాను సమాచారం లేకుండా ఈ విషయంపై ఆరోపణలు చేయడం లేదని పేర్కొన్నారు. చెరువులలో వ్యర్థాలను నింపే వ్యక్తులపై నిఘా ఉంచి తమకు సమాచారం అందించాలని, వారిపై క్రిమినల్ కేసులను నమోదు చేయిస్తామని చెప్పారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ప్రభు దేవా.. సెల్ఫీల కోసం ఎగబడ్డ భక్తులు



సత్యమేవ జయతే - తిరుపతి తిరుపతి : కలియుగ దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారిని ప్రముఖ డ్యాన్స్ కొరియోగ్రాఫర్ , దర్శకుడు ప్రభుదేవా దర్శించుకున్నారు. బుధవారం ఉదయం వీఐపీ విరామ దర్శన సమయంలో శ్రీవారి సేవలో పాల్గొన్నారు. ఉదయం ఆలయానికి చేరుకున్న ప్రభుదేవాకు టీటీడీ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో శేష వస్త్రంతో సత్కరించారు. స్వామివారి తీర్థప్రసాదాలు, చిత్రపటం అందజేశారు. ఆలయం వెలుపల ప్రభు దేవాను చూసేందుకు భక్తులు ఉత్సాహం చూపించారు. ఫొటోలు, సెల్ఫీల కోసం ఎగబడ్డారు. ఇందుకు సంబంధించిన వీడియో వైరల్ అవుతోంది.

## వికారాబాద్ జిల్లా బీజేపీ లో కుమ్ము లాట...



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా... వికారాబాద్ జిల్లా లో నూతన బీజేపీ అధ్యక్షుని పై వికారాబాద్ జిల్లా నాయకులు తీవ్ర ఆగ్రహం తో ఉన్నారు. బీజేపీ అధ్యక్షులు స్థానికేతరుడైనా డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి నియమించడం తో వారు బీజేపీ అధిష్టానం మొర పెట్టుకున్నఫలితం లేకుండా పోయిది.బీజేపీ జిల్లా అధ్యక్ష పదవి కేపీ రాజు వద్ల న%శీ%దు పోటీ పడరు. రాను రాను వికారాబాద్ జిల్లా లో బీజేపీ కి నూతన అధ్యక్షుని విషయం లో తీవ్ర అగ్రహాతో ఉన్నారు. రానున్న ఎన్ని కలో మాత్రం బీజేపీ కి మాత్రం కొంత మంది నాయకులు గుడ్ బై చెప్పవచు. అని రాజకీయ వర్గాల అనుకుంటునాయి.కొద్ది రోజు లు వేచి చూదాం.

సత్యమేవ జయతే



## వెల్ కమ్ బ్యాక్.. భూమి మిమ్మల్ని మిస్ అయింది.. సునీత రాకపై ప్రధాని మోదీ పోస్ట్



సత్యమేవ జయతే – భారత్ అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం నుంచి భూమిపైకి తిరిగొచ్చారు. దాదాపు 9 నెలలపాటు అంతరిక్షంలో చిక్కుకుపోయిన ఆమె బుధవారం తెల్లవారుజామున 3.27 గంటలకు అమెరికాలోని ఫ్లోరిడా తీరంలో సముద్ర జలాల్లో దిగారు. వ్యోమగాములు సురక్షితంగా భూమికి చేరడంతో ప్రపంచం మొత్తం ఊపిరి పీల్చుకుంది. సుదీర్ఘ విరామం తర్వాత పుడమికి చేరిన వారికి యావత్తు ప్రపంచం వెల్‌కమ్ చెప్పింది.

ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సైతం సునీత విలియమ్స్ రాకపై స్పందించారు. ఈ మేరకు సునీత బృందానికి వెల్‌కమ్ చెబుతూ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. 'వెల్ కమ్ బ్యాక్.. క్రూ9..! భూమి మిమ్మల్ని మిస్ అయింది. మీ అపరిమిత ధైర్యం, స్ఫూర్తికి ఇన్నాళ్లూ పరీక్ష ఎదురైంది. సునీతా విలియమ్స్, క్రూ9 వ్యోమగాములు మరోసారి వారి పట్టుదల ఏంటో అందరికీ చూపించారు. క్లిష్టమైన, అనిశ్చిత పరిస్థితుల్లో అచంచలమైన సంకల్పంతో ఎంతోమందికి ఆదర్శంగా నిలిచారు. లక్షల మందిలో స్ఫూర్తి నింపారు.

అంతరిక్ష పరిశోధన అంటే మానవ సామర్థ్యాన్ని పెంచడం, కలలు కనడానికి ధైర్యం చేయడం, ఆ కలలను వాస్తవంగా మార్చే దృఢ సంకల్పాన్ని కలిగి ఉండటం. ఒక మార్గదర్శకురాలు, ఐకాన్ అయిన సునీతా విలియమ్స్ తన కెరీర్ అంతటా ఈ స్ఫూర్తిని ప్రదర్శించారు. మీరు విజయవంతంగా భూమికి తిరిగి రావడాన్ని గర్వంగా భావిస్తున్నాం. వ్యోమగాముల సురక్షితమైన రాక కోసం అవిశ్రాంతంగా పనిచేసిన వారందరినీ చూసి మేము గర్విస్తున్నాము' అని మోదీ పేర్కొన్నారు.

## ఇండియా తీసేసి.. భారత్ పెట్టండి! కేంద్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం



సత్యమేవ జయతే న్యూఢిల్లీఢిల్లీ హైకోర్టు, రాజ్యాంగాన్ని సవరించి 'ఇండియా' అనే పదాన్ని 'భారత్' లేదా 'హిందూస్థాన్'తో భర్తీ చేయాలన్న సుప్రీం కోర్టు 2020 ఆదేశాన్ని కేంద్ర ప్రభుత్వం పాటించకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. పిటిషనర్ వేసిన పిటిషన్‌ను విచారించిన హైకోర్టు, కేంద్రం సుప్రీం కోర్టు ఆదేశాలను అమలు చేయాలని ఆదేశించింది. ఇండియా అనే పేరు వలసవాద వారసత్వం అని, భారత్ అనే పేరు దేశ చరిత్ర, సంస్కృతికి ప్రతిబింబం అని పిటిషనర్ కోర్టుకు వివరించారు.

రాజ్యాంగాన్ని సవరించి, ఇండియా అనే పదాన్ని "భారత్" లేదా "హిందూస్థాన్"తో భర్తీ చేయాలన్న అభ్యర్థనను పరిగణనలోకి తీసుకోవాలన్న సుప్రీంకోర్టు ఆదేశాన్ని వెంటనే పాటించాలని ఢిల్లీ హైకోర్టు కేంద్రాన్ని ఆదేశించింది.

ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించడం తప్ప వేరే మార్గం లేదనే పేర్కొన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 1ని సవరించాలని కేంద్రాన్ని ఆదేశించాలని పిటిషనర్ తరఫున న్యాయవాది కోర్టును కోరారు. ఇండియా అనే పేరు వలస వారసత్వం అని, ఇది దేశ నాగరికత నైతికతను పూర్తిగా సూచించదని, అయితే భారత్ దాని సాంస్కృతిక, చారిత్రక గుర్తింపులో లోతుగా పాతుకుపోయిందని కోర్టుకు తెలిపారు. నవంబర్ 15, 1948న రాజ్యాంగ సభలో జరిగిన చర్చల సందర్భంగా, దేశాన్ని 'భారత్' లేదా 'హిందూస్థాన్'గా పేరు మార్చడంపై విస్తృతమైన చర్చలు జరిగాయని పిటిషనర్ హైలైట్ చేశారు.

అయితే, రాజ్యాంగ తుది వెర్షన్ రెండు పేర్లను అలాగే ఉంచింది, ఈ విషయం పరిష్కారం కాకుండా వదిలివేసింది. "భారత్ అనేది మన దేశపు ఏకైక పేరు అని నిర్ధారించడం ద్వారా ఇండియా స్థానంలో భారత్ లేదా హిందూస్థాన్ పెట్టాలని పిటిషనర్ కోర్టును కోరారు. 2020లో సుప్రీంకోర్టు ఆదేశాలను కేంద్ర పాటించేలా చూడాలని విన్నవించుకున్నారు. పిటిషన్ నమహా తరఫు సీనియర్ న్యాయవాది సంజీవ్ సాగర్ వాదలతో ఏకీభవించిన ఢిల్లీ హైకోర్టు.. ఇండియా స్థానంలో భారత్ లేదా హిందూస్థాన్ అని పెట్టాల్సిందిగా సుప్రీం తీర్పును అనుసరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.

## ఆయిల్ ట్యాంకర్, బస్సు ఢీ.. తర్వాత ఏం జరిగిందంటే?



సత్యమేవ జయతే – లక్నో లక్నో : రైస్ బ్రాన్ ఆయిల్ రవాణా చేస్తున్న ట్యాంకర్, బస్సు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో బస్సులోని ప్రయాణికులు గాయపడ్డారు. ఆయిల్ ట్యాంకర్ దెబ్బతినడంతో నూనె కారసాగింది. దీంతో నూనెను పట్టుకునేందుకు స్థానికులు పోటీ పడ్డారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఉత్తరప్రదేశ్‌లోని ఫతేహాబాద్‌లో ఈ సంఘటన జరిగింది. బుధవారం ఉదయం 7.30 గంటల సమయంలో లక్నో నుంచి ఆగ్రా వైపు వెళ్తున్న ప్రయాణికుల బస్సు, ఆయిల్ ట్యాంకర్‌ను ఢీకొట్టింది. దీంతో బస్సులోని ప్రయాణికుల్లో కొందరు గాయపడ్డారు.

కాగా, ట్యాంకర్ దెబ్బతినడంతో ఆయిల్ లీక్ అయింది. దీంతో నూనెను సేకరించేందుకు స్థానికులు ఎగబడ్డారు. బకెట్లు, బాటిళ్లతో గుంపులుగా అక్కడకు చేరుకున్నారు. ఈ సందర్భంగా పెనుగులాట జరిగింది.మరోవైపు ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. స్థానికులను చెదరగొట్టేందుకు స్వల్పంగా లాఠీచార్జ్ చేశారు. గాయపడిన బస్సు ప్రయాణికులను ఆసుపత్రికి తరలించారు. దెబ్బతిన్న ట్యాంకర్‌ను సంఘటనా స్థలం నుంచి తొలగించారు. కాగా, ఆయిల్ కోసం స్థానికులు గుమిగూడిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

# రాజీవ్ యువ వికాసం స్వయం ఉపాధి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు.**

**ఒక రేషన్ కార్డుకు ఒకరే అర్హులు.**

**ూగరిష్టంగా రూ నాలుగు లక్షల వరకు రుణం.**

**ూరుణంలో 60 నుండి 80 శాతం రాయితీ.**



సత్యమేవ జయతే– సంగారెడ్డిరాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం స్వయం ఉపాధి పథకాలకు జిల్లాలోని అన్ని వర్గాలకు చెందిన నిరుద్యోగ యువకులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ స్వయం ఉపాధి పథకానికి ఒక రేషన్ కార్డుకు ఒకరు మాత్రమే అర్హులు అన్నారు.

ఈ స్వయం ఉపాధి పథకం ద్వారా గరిష్టంగా నాలుగు లక్షల వరకు రుణం అందించినట్లు తెలిపారు. తీసుకున్న రుణంలో 60 నుండి 80% వరకు ప్రభుత్వం రాయితీ ఇవ్వనున్నట్లు కలెక్టర్ తెలిపారు. దరఖాస్తుకు ఆధార్ కుల ఆదయ ధృవీకరణ పత్రాలు తప్పనిసరి అన్నారు.

ప్రభుత్వం నిర్ణయించిన ఏదో ఒక అంశాలలో ఎన్నుకొని స్వయం ఉపాధి పథకానికి దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు ఏప్రిల్ 5వ తేదీ వరకు ఈ పథకం కింద స్వయం ఉపాధి రుణం కోసం దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉందన్నారు.

ఈ అవకాశాన్ని జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాస పథకం లో భాగంగా అన్ని కులాల వారికి స్వయం ఉపాధి కల్పించేందుకు 400000/- వరకు ఆర్థిక సహాయం అందిస్తోంది..

దీనిలో కనీసం 60 % -80% సబ్సిడీ కూడా అందిస్తోంది..

దరఖాస్తు కు కావాల్సినవి

1. ఆధార్
2. కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరి (అన్ని కులాల వారికి )
3. పాన్ కార్డు
4. %ఞ్ఖుంంజాశీశీ% ఫోటో
5. లబ్ధిదారుడి ఫోన్ నంబర్

ముఖ్య సూచన : ఒక రేషన్ కార్డులోని సభ్యులలో ఒకరికి మాత్రమే అవకాశం కలదు..

ఉపాధి అంశాలు :

ఏ.వ్యవసాయ అంశాలు

1.ఎద్దుల బండ్లు
2.ఆయిల్ ఇంజిన్
3.పంప్ సెట్
4.ఎయిర్ కంప్రెషర్
5.పత్తి సేకరణ యంత్రం
6.వేరుషనగ మిషన్
7.వర్మీ కంపోస్ట్
8.ఆయిల్ ఫామ్ పంట

ఏ.పశుపోషణ

1. గేదెలు
2. ఆవులు
3. డైరీ ఫారం
4. కోడిగుడ్ల వ్యాపారం
5. చేపల వ్యాపారం
6. మేకల పెంపకం
7. పాల వ్యాపారం
8. పౌల్ట్రీ ఫారం
9. గొర్రెల పెంపకం

ఏ. సొంత వ్యాపారం

1. ఎయిర్ కూలర్ల వ్యాపారం
2. స్టీల్ సామాన్ల వ్యాపారం
3. ఆటోమొబైల్ షాపు
4. బేకరీ షాపు
5. గాజుల దుకాణం
6. హెయిర్ కటింగ్ షాపు
7. బుట్టల తయారీ షాపు
8. బ్యూటీ పార్లర్ షాపు
9. జనరల్ స్టోర్
10. ఇటుకలు తయారీ వ్యాపారం
11. డిష్ టీవీ ల ఏర్పాటు
12. వడ్రంగి షాపు
13. సీసీ కెమెరాల రిపేర్ షాప్
14. ఎలక్ట్రిక్ షాపు
15. ఎలక్ట్రానిక్ వస్తువుల రిపేర్ కేంద్రం వైరింగ్ కేంద్రం
16. మగ్గం టైలరింగ్
17. చెప్పులు అమ్మే దుకాణం
18. పండ్ల వ్యాపార కేంద్రం
19. పండ్ల రసాల దుకాణం
20. బట్టల దుకాణం
21. కిరాణం జనరల్ స్టోర్
22. జనరేటర్ షాప్
23. గిఫ్ట్ ఆర్టికల్ షాప్
24. బంగారు నగల దుకాణం
25. పిండి గిర్ని కేంద్రం
26. హోటల్ ఏర్పాటు
27. ఐస్ క్రీమ్ పార్లర్ ఏర్పాటు
28. ఐరన్ బిజినెస్
29. లేడీస్ కార్నర్
30. లాండ్రీ షాపు డ్రై క్లీనింగ్
31. పేపర్ ప్లేట్ల తయారీ
32. లైట్స్ డెకరేషన్ సౌండ్ సిస్టం
33. అగరబత్తుల తయారీ
34. మినీ సూపర్ బజార్
35. మెడికల్ అండ్ జనరల్ స్టోర్
36. ఆటో టిఫిన్ సెంటర్
37. మోటార్ మెకానిక్
38. మోటార్ అండ్ పైప్ లైన్
39. మటన్ షాపు
40. పాన్ షాపు
41. పేపర్ బ్యాగుల తయారీ
42. ఫోటో అండ్ వీడియో షాపు
43. పిండి గిర్ని
44. ఫిల్టర్ వాటర్ కేంద్రం
45. రెడీమేడ్ బట్టల దుకాణం
46. చీరల వ్యాపారం
47. స్లాబ్ కటింగ్ మిషన్
48. స్ప్రే పెయింటింగ్ మిషన్
49. స్టీల్ అండ్ సిమెంట్
50. స్టిచింగ్ మిషన్
51. సప్లయర్స్ షాపు
52. మిఠాయిల షాపు
53. టైలరింగ్
54. వెల్డింగ్ షాపు
55. వాటర్ సర్వీసింగ్ సెంటర్
56. కూరగాయల వ్యాపార షాపు
57. టిఫిన్ అండ్ టీ షాప్
58. టీవీ మెకానిక్ షాప్
59. సెల్ ఫోన్ రిపేర్ షాప్
60. సిమెంటు ఐరన్ షాపు
61. సెంట్రింగ్ పరికరాల షాపు
62. చెప్పుల తయారీ షాపు
63. చికెన్ సెంటర్
64. బట్టల వ్యాపారం
65. కాఫీ హోటల్
66. కాంక్రీట్ మిల్లర్స్ పరికరాలు
67. కూల్ డ్రింక్ షాప్
68. క్రేన్
69. కర్రీస్ పాయింట్
70. సైకిల్ మెకానిక్
71. వ్యాధి నిర్ధారణ కేంద్రాల ఏర్పాటు
72. డీజిల్ ఆటో
73. డిజిటల్ కెమెరా షాపు
74. సెటప్ బాక్స్ ల ఏర్పాటు
75. కూరగాయల దుకాణం

కావున అర్హత, ఆసక్తి కల వారు %OBMMS% ఆన్ లైన్ పోర్టల్ https://tgobmmsne.cgg.gov.in% ద్వారా దరఖాస్తులు నమోదు చేసుకోవచ్చును. అర్హత ప్రమాణాలు, పథకాలు, ఇతర వివరములు https://tgobmm-sne.cgg.gov.in% వెబ్ సైటు నందు పొందుపరచబడినవి.

పై వాటికి దరఖాస్తు చేయడానికి చివరి తేదీ : 05/04/2025 అర్హత గల అభ్యర్థులందరూ దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## నార్సింగిలో విచ్చలవిడిగా రెడీమిక్స్ వాహనాలు రాకపోకలు




సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : గత కొన్ని రోజులుగా నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో రెడీమిక్స్ వాహనాలకు నో ఎంట్రీ నిబంధన లేకుండా పోయింది. రాత్రి 10:00 నుంచి తెల్లవారుజామున 6 గంటల వరకు మాత్రమే భారీ వాహనాలను రోడ్లపైకి అనుమతివ్వాలని పోలీసులు నిబంధనలను విధించారు. కానీ నార్సింగి, గచ్చిబౌలి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ల పరిధిలో రెడీమిక్స్ వాహనాలతో పాటు భారీ వాహనాలు రోడ్లపై విచ్చలవిడిగా తిరుగుతున్నాయి. ఫలితంగా పలుచోట్ల ట్రాఫిక్ రద్దీ ఏర్పడగా, మరికొన్ని చోట్ల రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఇవన్నీ తెలిసిన ఈ పోలీస్ స్టేషన్ పరిధిలోని ట్రాఫిక్ పోలీసులు "మామూలు"గా తీసుకుంటున్నారు. ఫలితంగా వాహనచోదకులు ప్రమాదాలను ఎదుర్కొంటూ ప్రాణభయంతో బిక్కుబిక్కుమంటూ వాహనాలను నడుపుకుంటున్నారు. నార్సింగి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఔటర్ సర్వీస్ రోడ్డులో రెడీమిక్స్ వాహనాలు ఇష్టానుసారంగా నడుపుతున్నారు. అదేవిధంగా గచ్చిబౌలి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వట్టి నాగులపల్లి ఔటర్ సర్వీస్ రోడ్డుతో పాటు క్యూసిటీ, మైక్రోసాఫ్ట్ జంక్షన్, టీ గ్రిల్ తదితర ప్రాంతాలలో రెడీమిక్స్ వాహనాలతో పాటు భారీ వాహనాలు ప్రతిరోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు నడుస్తున్నాయి. ఔటర్ సర్వీస్ రోడ్డుపై అతివేగంగా, అజాగ్రత్తగా మైనర్ డ్రైవర్లతో ఈ వాహనాలను నడుపుతుండడంతో ఎప్పుడు ఇలాంటి ప్రమాదం సంభవిస్తుందోనని స్థానిక ప్రజలు, వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఔటర్ సర్వీస్ రోడ్డు నుంచి ఖానాపూర్ గ్రామం వైపు వెళ్లే రహదారిలో గత కొన్నాళ్లుగా ఓ పంచర్ దుకాణం ఏకంగా రహదారిలోనే వాహనాలను నిలిపి పంచర్ చేస్తున్న దృశ్యాలను నిత్యం ట్రాఫిక్ పోలీసులు చూసి "మామూలు"గా తీసుకుంటున్నారు. దీంతో ఖానాపూర్ వైపు వెళ్లాలంటే ట్రాఫిక్ రద్దీ తీవ్రంగా ఉంటుంది. ఈ విషయంపై గతంలో నార్సింగి ట్రాఫిక్ పోలీస్ అధికారులకు ఫిర్యాదులు చేసిన ఎలాంటి స్పందన లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. చిన్నచిన్న ద్విచక్ర వాహనాలపై వెళ్లే వారిపై తమ ప్రతాపాన్ని చూపే ట్రాఫిక్ పోలీసులు పట్టపగలే ఔటర్ సర్వీస్ రోడ్డుపై రెడీమిక్స్ వాహనాలు కుప్పలు కుప్పలుగా తిరుగుతున్న ట్రాఫిక్ అధికారులు ఎందుకు స్పందించడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

సదరు రెడీమిక్స్ ప్లాంట్ల యజమానుల వద్ద నుంచి నెలవారి వసూలు చేస్తుండడంతోనే ఆ వాహనాలపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపణలు స్థానికంగా వినిపిస్తున్నాయి. అదేవిధంగా కోకాపేట మైక్రో బిల్డింగ్ ఎదురుగా ఓ నిర్మాణ రంగ సంస్థ ఏకంగా రోడ్డుపై కంటైనర్లు ఏర్పాటు చేసుకుని నిర్మాణాలు చేస్తుంటే ట్రాఫిక్ అధికారులు అటుగా చూడటం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఉదయం సాయంత్రం వేళల్లో ఈ ప్రాంతంలో వాహనాలు వెళ్తుంటే ట్రాఫిక్ రద్దీ ఏర్పడుతుందని వాహన చోదకులు అంటున్నారు. కేవలం ప్రధాన జంక్షన్ ల వద్ద సాయంత్రం వేళ సాఫీగా సాగుతున్న వాహనాల రాకపోకలను నిలుపుదల చేసి విధులు నిర్వహిస్తున్నట్లు వ్యవహరిస్తున్నారు తప్ప ట్రాఫిక్ నిబంధనలను ఎక్కడ గాడిలో పెడుతున్నట్లు లేదని స్థానిక ప్రజలు మండిపడుతున్నారు. పట్టపగలు రెడీమిక్స్ వాహనాలు ఇష్టానుసారంగా నడుపుతున్న ట్రాఫిక్ పోలీసులు కంటి తుడుపు చర్యలు కూడా తీసుకోలేని పరిస్థితిలో ఉన్నారంటే అర్థం చేసుకోవచ్చని స్థానిక ప్రజలు సోషల్ మీడియా వేదికగా ఆరోపణలను గుప్పిస్తున్నారు. ఇప్పటికైనా ట్రాఫిక్ పోలీస్ ఉన్నతాధికారులు పట్టపగలు కొనసాగుతున్న ట్రాఫిక్ రద్దీ అందుకు కారణమైన రెడీమిక్స్ వాహనాలపై తగు చర్యలు తీసుకొని ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## ఊసరవెల్లి ముదిరితే రేవంత్ రెడ్డి.. సీఎంపై కేటీఆర్ సెటైర్లు




సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : తొండ ముదిరితే ఊసరవెల్లి అయితదని పెద్దలు చెబుతుంటారు.. కానీ ఊరసవెల్లి ముదిరితే రేవంత్ రెడ్డి అయితదని ఈ బడ్జెట్ చూసిన తర్వాత అర్థమవుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సెటైర్లు వేశారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద కేటీఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ఒక్క మాటలో ఈ బడ్జెట్ గురించి చెప్పాలంటే.. ఢిల్లీకి మూటలు పంపే బడ్జెట్‌లా ఉంది. నీ తెలివి తక్కువ తనం వల్ల, నెగిటివ్ పాలిటిక్స్ వల్ల ఆదాయం తగ్గిపోయింది. మీడియా ముందు రంకెలు వేయడం కాదు.. అంకెలు ఎందుకు ఆగమాయ్యాయో చెప్పు. గత బడ్జెట్ సందర్భంగా చెప్పినట్లు మీ బడ్జెట్ అంచనాలకు ఎందుకు చేరుకోలేకపోయింది. నమ్మి ఓట్లేసిన పాపానికి 4 కోట్ల మందిని ముంచిన బడ్జెట్ ఇది. పదేండ్ల ప్రగతి రథచక్రానికి పంక్చర్ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇది. రేవంత్ రెడ్డి అసమర్థతకు, చేతగానితనానికి నిలువుటద్దం ఈ బడ్జెట్. వీరి అసమర్థతత, చేతకాని తనం వల్ల ఆకాశం నుంచి పాతాళం వైపు ఆర్థిక వ్యవస్థ పోతున్నదంటే కచ్చితంగా బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకోవాలి. కేసీఆర్ ఏడాదికి రూ. 40 వేల కోట్ల అప్పు జేస్తే రంకెలు వేశారు. కానీ ఇవాళ ఒక్క ఏడాదికి లక్షా 60 వేల కోట్లు అప్పు చేసి కొత్త ప్రాజెక్టు కట్టలేదు. ఒక్క ఇటుక పేర్చలేదు. ఒక్క గ్యారెంటీ కూడా పూర్తిగా అమలుకు నోచుకోలేదు. ఈ బడ్జెట్‌ను చూస్తుంటే లక్షల కోట్ల అప్పు టార్గెట్ కనబడుతున్నట్టు ఉందని కేటీఆర్ పేర్కొన్నారు.

తొండ ముదిరితే ఊరసవెల్లి అవుతదని పెద్దలు చెబుతారు. కానీ ఊరసవెల్లి ముదిరితే రేవంత్ రెడ్డి అయితదని ఈబడ్జెట్ చూసిన తర్వాత అర్థమవుతుంది. సంక్షేమానికి సమాధి.. అభివృద్ధికి అడ్రస్ గల్లంతు.. ప్రజలకు ఇచ్చిన హామీలకు ఘోరీ కట్టి.. పార్టీ కార్యకర్తలకు మాత్రం వీళ్ల అబ్బ సొత్తు.. పప్పుబెల్లం లాగా 6 వేల కోట్లు పంచి పెడుతారట. కార్యకర్తలకు ఇస్తామంటే చూస్తూ ఊరుకోవడానికి ఈ రాష్ట్ర ప్రజలు సిద్ధంగా లేరు. పప్పుబెల్లంలాగా పంచి పెడుతామంటే.. అది యువ వికాసం కాదు కాంగ్రెస్ వికాసం అయితది అని కేటీఆర్ మండిపడ్డారు.

– కరోనా వైరస్ కంటే కాంగ్రెస్ వైరస్ ప్రమాదం.. భట్టి బడ్జెట్‌పై కేటీఆర్ విమర్శ

కరోనా వైరస్ కంటే కాంగ్రెస్ వైరస్ ప్రమాదమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఈ విషయం ఇవాళ ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ ద్వారా స్పష్టంగా కనబడుతుందని కేటీఆర్ పేర్కొన్నారు. అసెంబ్లీలోని మీడియా పాయింట్ వద్ద కేటీఆర్ మాట్లాడారు.

రాష్ట్ర ఆర్థిక చోదక శక్తి హైదరాబాద్ మహానగరం.. ఇవాళ ఈ నగరం అధ్వాన్నంగా మారింది. పెండింగ్ ప్రాజెక్టులు పెండింగ్‌గా మిగిలిపోయాయి. సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా మున్సిపల్ మంత్రి. నగరంలో చేపట్టిన 42 ఫ్లై ఓవర్లకు గానూ 36 పూర్తి చేశాం. మిగతా 6 పూర్తి చేయలేని అసమర్థ ప్రభుత్వం రేవంత్ రెడ్డిది. ప్రభుత్వ హాస్పిటల్‌ను విధ్వంసం చేశారు. హాస్పిటల్స్‌లో మందులు దొరకని పరిస్థితి నెలకొందని కేటీఆర్ ధ్వజమెత్తారు.తెలంగాణ ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసింది కాంగ్రెస్ పార్టీ, రేవంత్ ప్రభుత్వం. ఆర్థిక వ్యవస్థ పేకమేడలాగా కుప్పకూలుతుంది. కరోనా వైరస్ కంటే కాంగ్రెస్ వైరస్ ప్రమాదం.. ఇది బడ్జెట్ ద్వారా స్పష్టంగా కనబడుతుంది. పెద్ద పెద్ద డైలాగులు ట్రిలియన్ డాలర్ చేస్తరట.. ట్రిలియన్ డాలర్ అంటే ఎన్ని సున్నాలున్నాయో కూడా తెలియదు ఈ సన్నాసులకు.. ఎవరో చెబితే వీళ్లు చదివారు తప్ప వీళ్లకు ఉన్నదాన్ని కాపాడే పరిస్థితి లేదు. ట్రిలియన్ డాలర్లకు ఆర్థిక వ్యవస్థ చేసుడు కాదు.. ట్రిలియన్ డాలర్లకు అప్పుజేసే పరిస్థితి కనిపిస్తుంది. పదేండ్లలో కేసీఆర్ 4 లక్షల 17 వేల కోట్లు అప్పుజేస్తే కాంగ్రెస్ పార్టీ కారు కూతలు కోసింది.. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఒకటే ఏడాదిలో ఒక లక్షా 60 వేల కోట్లు అప్పు చేసింది ఇది వాస్తవమని రేవంత్ ఒప్పుకున్నారు అని కేటీఆర్ తెలిపారు.వీరిది 20 శాతం కమీషన్ పాలన.. దేశానికి సిగ్గుచేటు పాలన.. ఇది ప్రజల కష్టాలను తీర్చే బడ్జెట్ కాదు. ఆరు గ్యారెంటీలను గోవిందా అనిపించి ఢిల్లీకి మూటుల పంపే బడ్జెట్ అని ఆరోపించారు. మీ మొదటి ప్రాధాన్యత వ్యవసాయం కాదు.. ఢిల్లీకి మూటలు పంపడం మీ ప్రాధాన్యత అని అర్థమైంది. రుణమాఫీ చేశామని సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారు. రాష్ట్రంలోని ఏ గ్రామంలోనైనా 100 శాతం రుణమాఫీ జరిగిందని నిరూపిస్తే శాసనసభ సభ్యత్వాలను వదులుకుంటామని హరీశ్‌రావు, కౌశిక్ రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, నేను సవాల్ చేశాం. కానీ కాంగ్రెస్ సర్కార్ ముందుకు రాలేదు. రైతుకూలీలకు ఆర్థిక సాయం చేశామని నమ్మబలుకుతున్నారు. రైతు కూలలీలకు రూ. 12 వేలు ఇచ్చినట్లు నిరూపిస్తే ఏ శిక్షకైనా సిద్ధం అని కేటీఆర్ తేల్చిచెప్పారు.

సత్యమేవ జయతే



# దమ్ముంటే అశోక్‌నగర్‌కు రా.. రాహుల్ గాంధీకి కేటీఆర్ సవాల్

సత్యమేవ జయతే - హైదరాబాద్

హైదరాబాద్ : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని నిరుద్యోగులను మోసం చేసిన రేవంత్ రెడ్డి సర్కార్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. బడ్జెట్ ప్రసంగం ముగిసిన అనంతరం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద కేటీఆర్ మాట్లాడారు. అధికారంలోకి రాగానే తొలి ఏడాది 2 లక్షల ఉద్యోగాలని రాహుల్ నరికిండు. ఇవాళ నిరుద్యోగుల గురించి ప్రస్తావన లేదు. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ విషయంలో మందికి పుట్టిన బిడ్డలు మా బిడ్డలని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చూసి రాష్ట్రంలోని నిరుద్యోగులు నవ్వుతున్నారు. కేసీఆర్ ఉద్యోగాలు ఇస్తే.. కాగితాలు ఇచ్చిన సన్నాసులు మీరు. 2 లక్షల ఉద్యోగాల గురించి డిమాండ్ చేస్తున్నా.. దరమ్ముంటే రా రాహుల్ గాంధీ.. అశోక్ నగర్‌కు రా.. చర్చ పెట్టి ఉద్యోగాల భర్తీ ఏమైందో చెప్పాలని డిమాండ్ చేస్తున్నాను. నిరుద్యోగ భృతి, యువ వికాసం అన్నారు. వీటి గురించి ఒక్క మాట లేదు. విద్యాభరోసా కార్డు గురించి ప్రస్తావన లేదు. ఉన్న గురుకులాలను నిర్వహించలేని అసమర్థులు వీరు.. 80 మందికి పైచిలుకు పిల్లలు చనిపోతే నివారించలేని వారు.. కొత్త స్కూల్స్ కడుతామని బిల్డప్స్ ఇస్తున్నారు.. సిగ్గు పడాలని కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు.

- ఆరు గ్యారెంటీలు గోవిందా.. గోవిందా.. కాంగ్రెస్ బడ్జెట్‌పై కేటీఆర్ ఫైర్

రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి ధ్వజమెత్తారు. ఇవాళ శాసనసభలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై కేటీఆర్ నిప్పులు చెరిగారు. బడుగు, బలహీన వర్గాలను మోసం చేసేలా ఈ బడ్జెట్ ఉందని మండిపడ్డారు. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీతో పాటు ఆరు గ్యారెంటీల ఊసే లేదని కేటీఆర్ విరుచుకుపడ్డారు. శాసనసభ వాయిదా పడిన అనంతరం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద కేటీఆర్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇవాళ 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. ఈ రోజు రాష్ట్రంలోని పేదలు, రైతులు, ఆడబిడ్డలు అందరూ కూడా ఆశగా ఎదురు చూశారు. కానీ ఒక్క మాటలో చెప్పాలంటే భట్టి విక్రమార్క సుదీర్ఘ ఉపన్యాసం విన్న తర్వాత మాకు అర్థమైందంటే ఆరు గ్యారెంటీలు గోవిందా గోవిందా అని అర్థమైంది. ఆరు గ్యారెంటీలకు తిలోదకాలు వేశారు, పాతరేశారని స్పష్టంగా అర్థమైంది. ఇది కాంగ్రెస్‌కు రెండో బడ్జెట్. ఈ బడ్జెట్‌ను చూసిన తర్వాత మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రూ. 2500 నూరు రోజుల్లో ఇస్తామని ఓట్లు వేయించుకుని గెలిచి.. ఇప్పుడు మమ్మల్ని మోసం చేస్తున్నారని మహిళలు మండిపడుతున్నారు. మహిళలు నిరాశలో ఉన్నారు. 4 వేల పెన్షన్ ఇస్తామని చెప్పి పెద్ద మనషులు మోసం చేశారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.



ఈ బడ్జెట్‌లో 420 హామీలు గురించి కూడా ప్రస్తావించలేదు. ఆరు గ్యారెంటీలు, నూరు రోజులు అని సొల్లు పురాణం చెప్పి అఫిడవిట్లు రాసి.. ఇవి భగవద్గీతతో సమానం అని అబద్దాలతో ఓట్లు వేయించుకుని వాటికి ఇవాళ పాతరేశారు. ఒక్క హామీ కూడా అమలు కాలేదు. తులం బంగారం దిక్కు లేదు.. మహాలక్ష్మికి దిక్కు లేదు. పెన్షన్లకు పాతరేశారు. కేసీఆర్ ప్రభుత్వంలో నేతన్నలకు పెద్దపీట వేస్తూ రూ. 1200 కోట్ల బడ్జెట్ పెడితే.. ఇవాళ రూ. 370 కోట్లకే పరిమితమైపోయింది. ఆటో డ్రైవర్లు 100 మందికి పైగా ఆత్మహత్య చేసుకున్నారు. వారికి చెప్పిన ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డు గురించి అతిగతి లేదు. వారి గురించి ఒక్క మాట లేదు. స్విగ్గీ, జొమాటో, ఇతర యాప్స్ ద్వారా ఫుడ్ డెలివరీ చేసే బాయ్స్‌కు గిగ్ వర్కర్స్ బోర్డు పెడుతామని చెప్పి మోసం చేశారు. కేసీఆర్ ప్రభుత్వ ఉద్యోగులకు న్యాయం చేసి 73 శాతం ఫిట్‌మెంట్ ఇచ్చారు. వారికి ఇంకా ఎక్కువ మేలు, న్యాయం చేస్తామన్నారు. వారి గురించి ఒక్క మాట కూడా బడ్జెట్‌లో చెప్పలేదు. పీఆర్సీ, డీఏల గురించి ప్రస్తావించలేదు. ఆడబిడ్డలకు తీరని తీవ్రమైన అన్యాయం జరిగిందని కేటీఆర్ పేర్కొన్నారు.

బలహీన వర్గాల సోదరులకు ద్రోహం చేశారు. యాదవ సోదరులకు గొర్రెలు ఇస్తామని నమ్మబలికి వారి ప్రస్తావనే లేదు. ఆ పథకం ఊసే లేదు. అంబేద్కర్ అభయహస్తం కింద 12 లక్షలు ఇస్తామన్నారు.. కానీ దళితులకు వెన్నుపోటు పొడిచారు. కనీసం మాట కూడా ప్రస్తావించలేదు. దళిత, గిరిజన సోదరులను మోసం చేశారు.

అధికారంలోకి రాగానే తొలి ఏడాది 2 లక్షల ఉద్యోగాలని రాహుల్ నరికిండు. ఇవాళ నిరుద్యోగుల గురించి ప్రస్తావన లేదు. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ విషయంలో మందికి పుట్టిన బిడ్డలు మా బిడ్డలని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చూసి రాష్ట్రంలోని నిరుద్యోగులు నవ్వుతున్నారు. కేసీఆర్ ఉద్యోగాలు ఇస్తే.. కాగితాలు ఇచ్చిన సన్నాసులు మీరు. 2 లక్షల ఉద్యోగాల గురించి డిమాండ్ చేస్తున్నా.. దరమ్ముంటే రా రాహుల్ గాంధీ.. అశోక్ నగర్‌కు రా.. చర్చ పెట్టి ఉద్యోగాల భర్తీ ఏమైందో చెప్పాలని డిమాండ్ చేస్తున్నాను. నిరుద్యోగ భృతి, యువ వికాసం అన్నారు. వీటి గురించి ఒక్క మాట లేదు. విద్యాభరోసా కార్డు గురించి ప్రస్తావన లేదు. ఉన్న గురుకులాలను నిర్వహించలేని అసమర్థులు వీరు.. 80 మందికి పైచిలుకు పిల్లలు చనిపోతే నివారించలేని వారు.. కొత్త స్కూల్స్ కడుతామని బిల్డప్స్ ఇస్తున్నారు.. సిగ్గు పడాలని కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు.

# ఎండిన వరితో అసెంబ్లీ ప్రాంగణంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల ఆందోళన

**ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. కాంగ్రెస్ తెచ్చిన కరువు**

**రేవంత్ రెడ్డి పాపం రైతన్నలకు శాపం అంటూ నినాదాలు**

**రైతులు ఆత్మహత్య చేసుకుంటే అందాల పోటీలా అంటూ నినాదాలు**

సత్యమేవ జయతే/ హైదరాబాద్ఈ సందర్భంగా అసెంబ్లీ మీడియా పాయింట్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కామెంట్స్



◈ రాష్ట్రవ్యాప్తంగా పంటలు ఎండుతున్నయంటే.. ముందుచూపు లేని ఈ సన్నాసి ప్రభుత్వం.. మూర్ఖపు ప్రభుత్వమే కారణం

◈ లక్షల ఎకరాల పంటలు ఎండిపోతున్న దానికి కారణం రాష్ట్ర ప్రభుత్వమే

◈ ఎండల వలన పంటలు ఎండిపోతున్నాయని ముఖ్యమంత్రి చేతకాని మాటలు చెబుతున్నాడు.. దానికి ముమ్మాటికి కారణం రేవంత్ రెడ్డినే

◈ రేవంత్ రెడ్డి చేతకానితనం తెలివిలేని తనం సాగునీటి నిర్వహణ ప్రాజెక్టుల నిర్వహణ చేయలేని, చేతకానిలేని తనం వల్లనే పంటలు ఎండిపోతున్నాయి

◈ రైతుల పట్ల, రైతాంగం పట్ల ప్రభుత్వం తన బాధ్యత మర్చిపోయింది కాబట్టే పంటలు ఎండిపోతున్నాయి

◈ ఎండిపోయిన ప్రతి ఎకరానికి రూ. 25 వేల రూపాయల చొప్పున పంటల పరిహారాన్ని చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాము

◈ ఎండిన ప్రతి ఎకరానికి రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలి

◈ ఈ మేరకు రైతన్నలకు నష్టపరిహారం ఇచ్చేందుకు ఈ బడ్జెట్ లోనే నిధులను కేటాయించాలని డిమాండ్ చేస్తున్నాం

◈ రాష్ట్ర ప్రభుత్వం ఈ మేరకు పూర్తి బాధ్యత తీసుకోవాలని రాష్ట్ర ప్రజల తరపున మేము డిమాండ్ చేస్తున్నాము

◈ ఎండిపోయిన పంటల అంశానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎండగట్టేందుకు రైతులకు అండగా భరోసాగా ఉండేందుకు ఆయా ప్రాంతాల్లో మా పార్టీ పర్యటిస్తుంది

◈ అన్నీ ఉన్న అంగట్లో శని అన్నట్లు రాష్ట్ర ప్రభుత్వానికి రైతుల పట్ల సోయిలేదు బాధ లేదు

◈ 480 మందికి పైగా రైతన్నలు రాష్ట్రంలో ఆత్మహత్యలు చేసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి కనికరం లేదు

◈ కేసీఆర్ గారి మీద కోపంతో మేడిగడ్డను ఎండబెట్టడం వలన రైతన్నలకు ఇబ్బంది అవుతున్నది

◈ కాళేశ్వరంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇసుక దోపిడీ చేస్తుంది.. బ్రోకర్ల మాదిరి ప్రభుత్వమే ఇసుక వ్యాపారం చేస్తుంది

◈ గోదావరి పరివాహక ప్రాంతంలో పూర్తిగా పంటలు ఎండుతున్నా.. రాష్ట్ర ప్రభుత్వం చేష్టలుడిగి నిలుచున:సాధారణంగా అత్యధిక వర్షపాతం రాష్ట్రంలో నమోదు అయిన జలాలను వాడుకునే తెలివి ప్రభుత్వానికి లేదు

ఎకృష్ణా జలాలను వాడుకొని కృష్ణ పరివాహక ప్రాంతంలో సమృద్ధిగా పంటలు పండించాము

ఎగతంలో ఎండిన పంటలు ఈరోజు ఎందుకు ఎండిపోతున్నాయి

ఈరోజు తెలంగాణ పంటలను, రైతన్నలను ఎండబెడుతున్నది రేవంత్ రెడ్డి ప్రభుత్వం

22% కృష్ణా నీటిని కూడా రేవంత్ రెడ్డి ప్రభుత్వం వాడలేదు అందుకే పంటలు ఎండిపోతున్నాయి.

రైతన్నలు తమ పంటలను మేకలు, గొర్లకు మేతగా వేసే పరిస్థితి ఉంది. దేవాదులకు పంపుల నిర్వాణ కోసం రూ. 6 కోట్ల రూపాయలు ఇవ్వకపోవడం వలన రూ. 600 కోట్లకు పైగా నష్టం జరిగింది. లక్షల ఎకరాల పంట దెబ్బతిన్నది.

మా నాయకులు ఈ దున్నపోతు ప్రభుత్వాన్ని మొద్దునిద్ర లేపే దాకా దేవాదుల పంపులను పట్టించుకోలేదు.

అందుకే అంటున్నాము ఇది కాంగ్రెస్ తెచ్చిన కరువు, కాలం తెచ్చిన కరువు కాదంటున్న

రేవంత్ రెడ్డి కేసీఆర్ గారి పైన ఉన్న గుడ్డి ద్వేషంతో తెచ్చిన కరువు ఇది.

# రోజూ గుప్పెడు బ్లూబెర్రీలను తినండి.. ఆరోగ్యంగా ఉండండి..!

సత్యమేవ జయతే - ఆరోగ్య చిట్కాలు

మనకు తినేందుకు ఆరోగ్యకరమైన ఆహారాలు ఎన్నో అందుబాటులో ఉన్నాయి. కానీ చాలా మంది అనారోగ్యాలను కలిగించే ఆహారాలనే తింటున్నారు. వీటితో రోగాలను కొని తెచ్చుకుంటున్నారు. ముఖ్యంగా సాయంత్రం సమయంలో చాలా మంది స్నాక్స్ పేరిట చిరుతిళ్లను, బేకరీ ఆహారాలను, నూనె పదార్థాలను అధికంగా తింటుంటారు. ఇలా ఎప్పుడో ఒకసారి తింటే ఫర్లేదు. కానీ కొందరికి మాత్రం రోజూ సాయంత్రం సమయంలో ఆయా ఆహారాలు ఉండాల్సిందే. ఇవన్నీ బరువును అధికంగా పెంచుతాయి. కొవ్వు పెరిగేలా చేస్తాయి. దీంతో డయాబెటిస్ వస్తుంది. దీర్ఘకాలంలో లివర్‌లో కొవ్వు కూడా పెరుగుతుంది. ఫ్యాటీ లివర్ సమస్య రావడంతోపాటు గుండె పోటు కూడా వస్తుంది. కనుక సాయంత్రం సమయంలో ఆరోగ్యకరమైన ఆహారాలను తినాలి. ఈ జాబితా గురించి చెబితే బ్లూ బెర్రీలు ముందు వరుసలో నిలుస్తాయని చ ా ఎ ్ ు వ చ ్ ం ు .

అధిక బరువు తగ్గుతారు..

బ్లూ బెర్రీలు మనకు అన్ని సీజన్లలోనూ లభిస్తాయి. ఈ పండ్లు మనకు ఎక్కువగా సూపర్ మార్కెట్లతోపాటు పండ్ల దుకాణాల్లోనూ కనిపిస్తుంటాయి. వీటిని డ్రై ఫ్రూట్స్‌గా మార్చి కూడా విక్రయిస్తున్నారు. అయితే బ్లూ బెర్రీలను ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ప్రయోజనాలను పొందవచ్చు. బ్లూ బెర్రీలను పోషకాలకు నెలవుగా చెబుతారు. వీటిల్లో ఫైబర్, విటమిన్ సి, మాంగనీస్ అధికంగా ఉంటాయి. క్యాలరీలు కూడా చాలా తక్కువగానే ఉంటాయి. ఒక కప్పు బ్లూ బెర్రీలను తింటే 80 క్యాలరీలు లభిస్తాయి. కనుక అధిక బరువు తగ్గాలనుకునే వారికి ఈ పండ్లు మంచి ఆప్షన్ అని చెప్పవచ్చు. ఈ పండ్లను తింటే కడుపు నిండిన భావన కలుగుతుంది. జంక్ ఫుడ్ జోలికి వెళ్లరు. ఇది బరువు తగ్గేందుకు సహాయ పడుతుంది.

కండరాల నొప్పులకు..

బ్లూ బెర్రీలను తినడం వల్ల కండరాల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. శారీరక శ్రమ చేసేవారు, వ్యాయామం చేసేవారు పని ముగించాక బ్లూ బెర్రీలను తింటే కండరాలకు ప్రశాంతత లభిస్తుంది. కండరాలు యాక్టివ్‌గా మారుతాయి. దీంతో కండరాల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. మళ్లీ పని చేసేందుకు కావల్సిన శక్తి లభిస్తుంది. బ్లూ బెర్రీల్లో ఉండే మెగ్నిషియం కండరాల వాపులను తగ్గిస్తుంది. రాత్రి పూట నిద్రలో కాలి పిక్కలు పట్టుకుపోయే సమస్య ఉన్నవారు బ్లూబెర్రీలను తింటుంటే ఈ సమస్య నుంచి బయట పడవచ్చు. అలాగే ఈ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు కూడా అధికంగానే ఉంటాయి. ఇవి వాపులను తగ్గించడంతోపాటు ఆక్సీకరణ ఒత్తిడిని కంట్రోల్ చేస్తాయి. దీంతో క్యాన్సర్, గుండె జబ్బుల వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.

బ్లూ బెర్రీలలో పాలిఫినాల్స్, ఆంథో సయనిన్స్ అధికంగా ఉంటాయి. ఇవి మెదడు కణాలను ఆక్సీకరణ ఒత్తిడి నుంచి రక్షిస్తాయి. దీంతో మెదడు యాక్టివ్‌గా మారి చురుగ్గా పనిచేస్తుంది. వయస్సు మీద పడడం వల్ల వచ్చే మతిమరుపు సమస్య దూరమవుతుంది. బ్లూబెర్రీలను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఇవి వాపులను, ఒత్తిడిని తగ్గిస్తాయి. గుండె పోటు వచ్చే ప్రమాదాన్ని తగ్గిస్తాయి. గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. బ్లూబెర్రీలను తింటే కంటి ఆరోగ్యం సైతం మెరుగు పడుతుంది. ఈ పండ్లలో ఉండే యాంథో సయనిన్స్ కళ్లను రక్షిస్తాయి. కంటి చూపు పెరిగేలా చేస్తాయి. కళ్లలో ఉండే రెటీనా సంరక్షించబడుతుంది. బ్లూబెర్రీలను తింటే చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. జీర్ణ వ్యవస్థ పనితీరు సైతం మెరుగు పడుతుంది. ఇలా ఈ పండ్లను తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. (నోట్ : ఇంటర్నెట్‌లో మరియు పుస్తకాల ఆధారంగా సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వివరాలు మీకు అందించటం జరిగింది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు 'సత్యమేవ జయతే' బాధ్యత వహించదు.)

# దేశంలో సంపన్న ఎమ్మెల్యే ఆస్తి రూ.3,400 కోట్లు.. పేద ఎమ్మెల్యేకు కేవలం రూ.1,700



సత్యమేవ జయతే - న్యూఢిల్లీ

న్యూఢిల్లీ: దేశంలో సంపన్న ఎమ్మెల్యేకు రూ.3,400 కోట్ల ఆస్తులున్నాయి. అయితే పేద ఎమ్మెల్యే ఆస్తి కేవలం రూ.1,700 మాత్రమే. వీరిద్దరూ బీజేపీకి చెందిన వారే కావడం గమనార్హం. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ సందర్భంగా అభ్యర్థులు సమర్పించిన స్వీయ ప్రమాణ పత్రాల విశ్లేషణ ఆధారంగా అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) దేశవ్యాప్తంగా ఎమ్మెల్యేల ఆస్తుల గురించి నివేదిక విడుదల చేసింది. దీని ప్రకారం మహారాష్ట్ర రాజధాని ముంబైలోని ఘాట్‌కోపర్ ఈస్ట్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ నేత పరాగ్ షా సుమారు రూ.3,400 కోట్ల ఆస్తులతో దేశంలోనే అత్యంత సంపన్న ఎమ్మెల్యే. అయితే పశ్చిమ బెంగాల్‌లోని సింధుకు చెందిన బీజేపీ ఎమ్మెల్యే నిర్మల్ కుమార్ ధార అత్యంత పేద ఎమ్మెల్యే. ఆయన ఆస్తి కేవలం రూ.1,700 మాత్రమే.

కాగా, కర్ణాటకలోని కనకపుర ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత డీకే శివకుమార్ 1,413 కోట్లకు పైగా సంపదతో రెండో స్థానంలో ఉన్నారు. కర్ణాటక స్వతంత్ర ఎమ్మెల్యే కేహెచ్ పుట్టస్వామి గౌడ రూ.1,267 కోట్ల ఆస్తులతో మూడో స్థానంలో, అదే రాష్ట్రానికి చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యే ప్రియాకృష్ణ రూ.1,156 కోట్ల ఆస్తులతో నాలుగో స్థానంలో ఉన్నారు.

మరోవైపు టాప్ టెన్ సంపన్నుల జాబితాలో ఆంధ్రప్రదేశ్ నుంచి నలుగురు ఎమ్మెల్యేలున్నారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఆస్తులు రూ.931 కోట్లు కాగా, మాజీ సీఎం, వైసీపీ అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డి ఆస్తులు రూ.757 కోట్లు. టీడీపీ ఎమ్మెల్యే, మంత్రి పీ నారాయణ ఆస్తులు రూ. 824 కోట్లు, మరో టీడీపీ ఎమ్మెల్యే వీ ప్రశాంతి రెడ్డికి రూ.716 కోట్ల ఆస్తులున్నాయి. ఐటీ మంత్రి నారా లోకేష్, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణతో సహా టాప్ 20 సంపన్న ఎమ్మెల్యేలలో ఏపీ నుంచి ఏడుగురు శాసనసభ్యులున్నారు.

కాగా, రాష్ట్రాల వారీగా కర్ణాటక ఎమ్మెల్యేలు (223 మంది సభ్యులు) ఏకంగా రూ.14,179 కోట్ల సంపదతో టాప్‌లో ఉన్నారు. మహారాష్ట్ర ఎమ్మెల్యేలు (286 మంది సభ్యులు) రూ.12,424 కోట్ల ఆస్తులు కలిగి ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ ఎమ్మెల్యేల (174 మంది సభ్యులు) మొత్తం సంపద రూ.11,323 కోట్లు.

మరోవైపు అత్యల్ప ఆస్తులున్న ఎమ్మెల్యేల రాష్ట్రంగా త్రిపుర నిలిచింది. ఆ రాష్ట్రంలోని 60 మంది ఎమ్మెల్యేల మొత్తం ఆస్తులు రూ. 90 కోట్లు, మణిపూర్ ఎమ్మెల్యేలు (59 సభ్యులు) రూ. 222 కోట్లు, పుదుచ్చేరి ఎమ్మెల్యేలు (30 మంది సభ్యులు) రూ. 297 కోట్లు కలిగి ఉన్నారు.

కాగా, ఎమ్మెల్యేల అత్యధిక సగటు ఆస్తులను పరిశీలిస్తే ఆంధ్రప్రదేశ్ రూ.65.07 కోట్లతో టాప్‌లో ఉన్నది. కర్ణాటక రూ.63.58 కోట్లు, మహారాష్ట్ర రూ. 43.44 కోట్లు. అలాగే ఎమ్మెల్యేల అత్యల్ప సగటు ఆస్తుల పరంగా త్రిపుర రూ.1.51 కోట్లు , పశ్చిమ బెంగాల్ రూ.2.80 కోట్లు, కేరళ రూ. 3.13 కోట్లుగా ఉన్నాయి.

మరోవైపు 28 రాష్ట్ర అసెంబ్లీలు, మూడు కేంద్రపాలిత ప్రాంతాల్లోని 4,092 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేల మొత్తం సంపద రూ.73,348 కోట్లు. 2023-24లో నాగాలాండ్ (రూ. 23,086 కోట్లు), త్రిపుర (రూ. 26,892 కోట్లు), మేఘాలయ (రూ. 22,022 కోట్లు) వార్షిక బడ్జెట్‌ల మొత్తాన్ని ఇది అధిగమించింది.

కాగా, ప్రధాన రాజకీయ పార్టీల్లో బీజేపీ ఎమ్మెల్యేల (1,653 మంది సభ్యులు) మొత్తం ఆస్తులు .రూ. 17,357 కోట్లు. సిక్కిం, నాగాలాండ్, మేఘాలయ వార్షిక బడ్జెట్‌ల మొత్తం కంటే ఇది ఎక్కువ. కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు (646 మంది సభ్యులు) రూ. 17,357 కోట్లు, టీడీపీ ఎమ్మెల్యేలకు (134 మంది సభ్యులు) రూ.9,108 కోట్లు, శివసేన ఎమ్మెల్యేలకు (59 మంది సభ్యులు) రూ.1,758 కోట్ల ఆస్తులున్నాయి. ఒక్కో ఆప్ ఎమ్మెల్యేకు సగటున రూ.7.33 కోట్లు చొప్పున 123 మంది సభ్యుల మొత్తం సంపద రూ.901 కోట్లకుపైగా ఉన్నది.

మరోవైపు అఫిడవిట్‌లు సరిగా సమర్పించని 24 మంది ఎమ్మెల్యేలు, ప్రస్తుతం ఖాళీగా ఉన్న ఏడు అసెంబ్లీ స్థానాలను మినహాయించి దేశంలోని 28 రాష్ట్రాలు, మూడు కేంద్రపాలిత ప్రాంతాల్లోని 4,092 మంది ఎమ్మెల్యేల ఆస్తులపై ఏడీఆర్ అధ్యయనం చేసి ఈ మేరకు నివేదిక విడుదల చేసింది.

# పర్పుల్ రంగు క్యాబేజీ.. దీన్ని ఎప్పుడైనా తిన్నారా..? కనిపిస్తే విడిచిపెట్టకుండా తెచ్చి తినండి..!

సత్యమేవ జయతే - ఆరోగ్య చిట్కాలు

క్యాబేజీని మనం తరచూ వండుకుని తింటుంటాం. క్యాబేజీ, కాలిఫ్లవర్ ఇవి ఒకే వర్గానికి చెందిన కూరగాయలు. థైరాయిడ్ సమస్య ఉన్నవారు వీటిని తినకూడదు. కానీ ఇతరులు ఎవరైనా సరే క్యాబేజీని నిరభ్యంతరంగా తినవచ్చు. క్యాబేజీలో మన శరీరానికి అవసరం అయ్యే అనేక పోషకాలు ఉంటాయి. అయితే మనకు క్యాబేజీ పలు రకాల రంగుల్లో లభిస్తుంది. మనం ఎక్కువగా ఆకుపచ్చ రంగు క్యాబేజీని తింటుంటాం. కానీ పర్పుల్ రంగు క్యాబేజీ ఇంకా శ్రేష్టమైనదని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. పర్పుల్ రంగు క్యాబేజీని తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే అనేక పోషకాలు లభించడంతోపాటు ఆరోగ్యంగా ఉంటారని, వ్యాధులు దరి చేరకుండా ఉంటాయని చెబుతున్నారు.

గాయాలు మానేందుకు..

పర్పుల్ కలర్‌లో ఉండే క్యాబేజీలో అనేక విటమిన్లు ఉంటాయి. ఈ క్యాబేజీలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచడంతోపాటు చర్మాన్ని సంరక్షిస్తుంది. శరీరంలో కొల్లాజెన్ ఉత్పత్తికి విటమిన్ సి సహాయ పడుతుంది. దీంతో చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. కాంతివంతంగా మారి మెరుస్తుంది. ముఖంపై ఉండే ముడతలు, మచ్చలు పోతాయి. పర్పుల్ కలర్ క్యాబేజీలో విటమిన్ కె అధికంగా ఉంటుంది. ఇది ఎముకలకు బలాన్నిస్తుంది. అలాగే గాయాలు అయినప్పుడు రక్తం త్వరగా గడ్డ కట్టేలా చేస్తుంది. దీంతో తీవ్ర రక్త స్రావం అవకుండా సురక్షితంగా ఉండవచ్చు. పర్పుల్ రంగు క్యాబేజీలో పొటాషియం కూడా అధికంగానే ఉంటుంది. ఇది శరీరంలో రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో బీపీ నియంత్రణలో ఉంటుంది. హైబీపీ ఉన్నవారు తరచూ ఈ క్యాబేజీని తింటుంటే బీపీని అదుపులో ఉంచుకోవచ్చు.

క్యాల్షియం..

పర్పుల్ కలర్ క్యాబేజీలో క్యాల్షియం కూడా అధికంగానే ఉంటుంది. ఇది ఎముకలను దృఢంగా, ఆరోగ్యంగా ఉంచుతుంది. విరిగిన ఎముకలు అతుక్కుంటన్న వారు ఈ క్యాబేజీని తింటే త్వరగా ఎముకలు అతుక్కుంటాయి. ఈ క్యాబేజీలో యాంటీ ఆక్సిడెంట్లు కూడా అధికంగానే ఉంటాయి. ముఖ్యంగా ఆంథో సయనిన్స్ ఉంటాయి. అందువల్లే ఈ క్యాబేజీ పర్పుల్ రంగులో ఉంటుంది. ఇవి యాంటీ ఇన్ ఫ్లామేటరీ కారకాలుగా పనిచేస్తాయి. దీని వల్ల శరీరంలోని వాపులు, నొప్పులు తగ్గుతాయి. ఆర్థరైటిస్ నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. పర్పుల్ కలర్ క్యాబేజీని తింటే గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు బీపీని తగ్గించడంతోపాటు కొలెస్ట్రాల్ స్థాయిలను కూడా అదుపులో ఉంచుతాయి. దీంతో గుండె ఆరోగ్యం మెరుగు పడి హార్ట్ ఎటాక్ రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.

రోగ నిరోధక శక్తికి..

పర్పుల్ రంగు క్యాబేజీలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. దీంతో శరీరం వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడుతుంది. ఈ క్యాబేజీలో ఫైబర్ కూడా అధికంగానే ఉంటంది. ఇది జీర్ణ క్రియను మెరుగు పరుస్తుంది. మలం సరిగ్గా బయటకు వచ్చేలా చేస్తుంది. దీంతో మలబద్దకం తగ్గుతుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. పర్పుల్ రంగు క్యాబేజీలో ఉండే యాంథో సయనిన్స్ శరీరంలోని వాపులను తగ్గించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయి. ఈ క్యాబేజీని తింటే బరువు నియంత్రణలో ఉంటుంది. అధిక బరువును సులభంగా తగ్గించుకోవచ్చు. ఇన్ని లాభాలు ఉన్నాయి కనుక ఇకపై మీకు ఈ క్యాబేజీ కనిపిస్తే విడిచిపెట్టకుండా తెచ్చుకుని తినండి. అన్ని రకాలుగా ఆరోగ్యంగా ఉండవచ్చు. (నోట్ : ఇంటర్నెట్‌లో మరియు పుస్తకాల ఆధారంగా సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వివరాలు మీకు అందించటం జరిగింది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు 'సత్యమేవ జయతే' బాధ్యత వహించదు.)

## ఎడిటోరియల్

# పరీక్షలకే పరీక్ష



ఏడాది కాలంగా విద్యార్థి నేర్చుకున్న జ్ఞానానికి గంట, మూడు గంటల్లో పరీక్షించడం సబబా? ఇది నిజంగా విద్యార్థి ఏడాది కాలంగా నేర్చుకున్న అభ్యసనానుభవాలను అంచనా వేయగలుగుతుందా? విద్యార్థి పరిపూర్ణ మూర్తిమత్వంను ఈ పరీక్షలు ఎంత వరకు కొలమానం? ఏళ్ళుగా వస్తున్న మన పరీక్షా విధానం పైన పలు రకాల సందేహాలు మన విద్యారంగం మేధావులు, నిపుణులు వ్యక్తం చేస్తూ వచ్చారు. బ్రిటీష్ వలసవాదం నుండి వచ్చిన ఈ పరీక్షా విధానం మెకాలేకి నకలని, అశాస్త్రీయమైనదని, సమూలంగా ఈ విధానం మారాలని, విద్యార్థులను ఒత్తిడికి గురిచేయని పరీక్ష విధానం కావాలని కోరుకున్నాం. అందులో భాగంగానే మన పరీక్షా విధానం లోని లోపభూయిష్టతను సరిదిద్ది పరీక్షా సంస్కరణలను తెచ్చుకున్నాం! విద్యాహక్కు చట్టం -2009 కొంతలో కొంతైనా మన అనుమానాలు నివృత్తి పరచగలిగింది.సరికొత్త పరీక్షా సంస్కరణకు అవకాశం కల్పించింది. విద్యాహక్కు చట్టం- 2009, సెక్షన్ 29 (1) హెచ్ ప్రకారం విద్యార్థి ఏడాది కాలంగా పొందిన అభ్యసనానుభవాలు, జ్ఞానసామర్థ్యాలు, ఒత్తిడి లేకుండా పరీక్షించే పరీక్ష విధానం నిరంతర సమగ్ర మూల్యాంకనం (సిసిఇ) మన నూతన ప్రక్రియ! ఈ పరీక్షా విధానం మౌలిక మార్పులు ఏమంటే నేర్చుకున్న దంతా గంట, మూడు గంటల్లో జవాబులు రూపంలో కక్కేసే కంటే! విద్యార్థి అభ్యసన అనుభవాలతోపాటు, విద్యార్థి విద్యా సామర్థ్య అంచనా పరికరం పరీక్ష కూడా నిరంతర సమగ్ర ప్రక్రియగా ఉండాలి. అది ఏ పాఠశాలలో, ఏ విషయంలో నేర్చుకుంటున్నామో! ఆ ఉపాధ్యాయులు, ఆ అధ్యాపకులే ఎప్పటికప్పుడు నిరంతరం విద్యార్థిని అంచనా వేసుకుంటూ విద్యార్థికి పరీక్షనుండి గమనించిన అంశాలు నిరంతరం సమీక్షించి, సరిచేయడానికి సాధనంగా ఉండాలి. ఆసాధనమే నిరంతర సమగ్ర మూల్యాంకనం (సిసిఇ) విధానం అని విద్యాహక్కు చట్టం స్పష్టం చేసింది. దీని ప్రకారం నిర్మాణాత్మక మూల్యాంకనం (ఎఫ్ఎ), ఇది నాలుగు దశలుగా సబ్జెక్టును విభజించి, ఆ సబ్జెక్ట్‌లో రాత సామర్థ్యం, పఠనసామర్థ్యం, ప్రాజెక్టు వర్క్ (పని అనుభవం), స్లిప్ టెస్టు (జ్ఞాన అనుభవం) వీటన్నింటినీ తరగతి సబ్జెక్టు ఉపాధ్యాయుడి పర్యవేక్షణలో నిర్వహించబడి ఒక్కో అంశానికి 5 మార్కులు చొప్పున సగటున 20 మార్కుల ఏడాదిలో ఇవ్వబడతాయి.ఈ నిర్మాణాత్మక పరీక్ష అనేది తరగతి సబ్జెక్టు ఉపాధ్యాయుల వ్యక్తిగత బోధన సరిదిద్దడానికి, ఉపాధ్యాయులు తమ బోధనానుభవాలు సమీక్షకు, విద్యార్థి తాను వెనకబడిన విషయం తనకు తాను తెలుసుకోవడానికి తోడ్పడుతుంది. ఒక విధంగా ఇవి మనం ఎంతోకాలంగా కోరుకున్న మార్పులే! ఇకపోతే సిసిఇలో రెండవ అంశం ఏమంటే సబ్జెక్టు రెండు భాగాలుగా విభజించి ఒక్కో సెమిస్టర్‌కు 40 మార్కుల చొప్పున రెండు సెమిస్టర్‌లు కలిపి 80 మార్కులకు విద్యనేర్చిన పాఠశాలలోనే సంగ్రాహనాత్మక మూల్యాంకనం జరుగుతుంది. ఈ సంగ్రాహ నాత్మక మూల్యాంకనంలో విద్యార్థి పొందిన జ్ఞానంతో పాటు, ఆయా సబ్జక్టులలోని ఆరు అభ్యసన సామర్థ్యాలు పరీక్షించబడతాయి. అంటే విద్యార్థి ఆ వయసులో పొందాల్సిన విద్యా సామర్థ్యాలు ఎంతో కొంత నిజాయితీగా అంచనా వేయగలిగిన విధానం. ఈ మొత్తం విద్యార్థి పొందిన 100 మార్కుల నుండి 3 నుండి 10 వరకు గ్రేడులను ఆయా విద్యార్థులకు పొందిన మార్కులను బట్టి ఇస్తారు.ఈ గ్రేడులే విద్యార్థి సమగ్ర మూల్యాంకనం అంచనాగా భావించి బోధనా లక్ష్యాలు విద్యార్థికి అందేలా ముఖ్యంగా సబ్జక్టు ఉపయోగపడే అంశంపైనే ఈ పరీక్షలు! విద్యార్థి, ఉపాధ్యాయులు చేతిలో నిరంతర సమగ్ర సాధనం అయిన ఈ నిరంతర సమగ్ర మూల్యాంకనం విధానం వచ్చి15 ఏళ్ళుగడిచినా నేటికీ దాన్ని సంపూర్ణంగా అమలు జరిపే ధైర్యం పాలక వర్గాలకు లేదు. ఇటు అర్థం చేసుకొని అనుసరించే స్థితికొందరు ఉపాధ్యాయులు, విద్యార్థులలో లోపించింది. మన రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటు విద్యా వ్యవస్థ ఒత్తిడి తట్టుకోలేక, మానెటరింగ్ వ్యవస్థ సరిదిద్దుకోలేక, ఇప్పటికే సంగ్రహనాత్మక మూల్యాంకనం వార్షిక పరీక్షగా, పాత వాసనలతో నిర్వహిస్తున్న 80 మార్కులకు గాను, నిర్మాణాత్మక మూల్యాంకనం 20 మార్కులు కలిపి పాత పద్ధతిలో 100మార్కులకు ఎస్ఎస్‌సి పరీక్ష నిర్వహించపూనుకుంది. ఇది ఈ ఏడే అమలు పరచాలని అధికారులు ప్రయత్నించారు కూడా? కానీ, కొన్ని సాంకేతిక సమస్యల వలన మరుసటి ఏడాదికి వాయిదా వేసుకున్నారు. అంతేకాకుండా మరో పరీక్ష మార్పుకు సైతం ఈ ఏడాది రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది.మార్చిలో పదవ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులకు సరైన గ్రేడ్ రాని పక్షంలో మే నెలలోపు మరో ఇన్‌స్టంట్ పరీక్ష నిర్వహించి ఒకేసారి ఫలితాలు ప్రకటిస్తామని ప్రకటించారు. అంటే పాత సప్లిమెంటరీ పరీక్షలు తిరిగి పునరుద్ధరణ అన్న మాట! అంటే ప్రైవేటు విద్యా వ్యవస్థ కోరికలు తూచా తప్పకుండా అమలు జరపడానికి అధికారులు, పాలకులు సంసిద్ధం అయ్యారనే విషయం సుస్పష్టం అవుతుంది. అభ్యసనానుభవాలు, పాఠ్యాంశాలు అధ్యయనంలో అంతర్లీనంగా, అంతర్భాగంగా జరగాల్సిన నిరంతర సమగ్ర మూల్యాంకనం (సిసిఇ) ప్రక్రియ మన పరీక్ష విధానంలో ఒత్తిడి లేని సులభతరం అయిన విధానాలకు సూచికనై ఉండగా, దాన్ని బలోపేతం చేయకపోగా ఎటు తిరిగీ మన పాత మూల్యాంకనం విధానం వైపు మన విద్యాధికారుల ఆలోచనలు కొనసాగడంలో అంతర్యం ఏమిటో ఒకపట్టాన అర్థం కాదు? మనం చట్టంగా తెచ్చుకున్న సులభం, సరళతరం అయిన పరీక్ష సంస్కరణ ఒత్తిడి లేని నిరంతర సమగ్ర మూల్యాంకనం ప్రక్రియకు బదులు దొడ్డిదారిన తెస్తున్న పాత మూల్యాంకనం విధానం ఏ రూపంలో తెచ్చినా అడ్డుకోవాల్సిన అవసరం ఉంది. మనం దీర్ఘకాలిక పోరాటంతో విద్యాహక్కు చట్టంగా తెచ్చుకున్న నిరంతర సమగ్ర మూల్యాంకనం ప్రక్రియ సంపూర్ణంగా అమలు చేయాలనే డిమాండ్‌తో విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యాభిమానులు ముందుకు పోవాల్సి ఉంది. ఒత్తిడి, విద్యార్థుల ఆత్మహత్యలు లేని సంపూర్ణ పరీక్షా సంస్కరణ అమలు దిశగా అడుగులు వేద్దాం. మన పాఠశాల పరీక్షా వ్యవస్థలో సరైన మార్పులను మాత్రమే స్వాగతిద్దాం.

# ట్రంప్ శాంతి ప్రతిపాదనలు



%ట్రంప్ దృష్టి అంతా రష్యాతో చెడిపోయిన అమెరి కా సంబంధాలను పునరుద్ధరించుకోవడం పైననే ఉన్నట్లు స్పష్టం అవుతుంది. అందుకోసం రష్యాపై విధించిన ఆంక్షలను తొలగించేందుకు కూడా సిద్ధపడుతున్నట్లు వెల్లడి అవుతుంది. చైనా నుండి ఎదురవుతున్న సవాళ్ళను ఎదుర్కొ నేందుకు రష్యా-చైనాల మధ్య కొంత దూరం సృష్టించాలని ఎత్తుగడగా కనిపిస్తున్నది. మూడున్నర దశాబ్దాలుగా 'ప్రచ్ఛన్న కాలం' నాటి సోవియట్ యూనియన్‌ను శత్రుదేశంగా పరిగణించే అమెరికా విదేశాంగ విధానంలో మార్పు తీసుకు వచ్చేందుకు ట్రంప్ ఎక్కువగా ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ పరిణామాలు సహజంగానే ఉక్రెయిన్‌కు అశనిపాతంగా మారే అవకాశం ఉంది.

అమెరికా అధ్యక్ష పదవిని రెండోసారి చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ రెండు నెలల పదవీకాలంలోనే స్వదేశంలో, విదేశాలలో కలకలం సృష్టిస్తున్నారు. ఒకవంక, సంఘర్షణలను ఆపివేసి శాంతిదూతగా పేరు తెచ్చుకునేందుకు మధ్య ఆసియాలో తాను పదవి చేపట్టేలోగా కాల్పుల విరమణ జరగాలని స్పష్టం చేశారు. మరోవంక, ఉక్రెయిన్‌లో సైతం కాల్పుల విరమణకు ప్రతిపాదిస్తూ తాను తలచుకొంటే 24 గంటలలో సాధ్యం అవుతుందంటూ చెప్పుకొచ్చారు. సంఘర్షణలకు ఒకవైపు తాత్కాలిక విరామం లభించేటట్లు ప్రయత్నం చేస్తూ మరోవంక వాణిజ్యపరంగా టారిఫ్ యుద్ధాలకు ఆజ్యం పోస్తున్నారు. టారిఫ్‌లను తగ్గించని పక్షంలో ఎదుటివారెంతగా టారిఫ్‌లు విధిస్తారో తాము కూడా అంతే విధిస్తామంటూ చెబుతున్నారు. స్వదేశంలో సైతం ఉద్యోగులను తొలగించడం, పలు అసాధారణమైన ఉత్తర్వులపై సంతకాలు చేయడం చేస్తున్నారు.

రెండు నెలలకే ఇంతగా హడావుడి చేస్తున్నారు, మరో నాలుగేళ్ల వరకు ఎంతగా చెలరేగిపోతారో అంటూ గుసగుసలు బయలుదేరుతున్నాయి. ఆయన చేపట్టిన చర్యలలో చాలావరకు సంచలనాలు కనిపించడమే గాని శాశ్వత పరిష్కారాలు కనిపించడం లేదు. ఆయనకు సైతం అటువంటి ఉద్దేశాలు ఉన్నట్టు లేదు. ఉదాహరణకు మధ్య ఆసియాలో కాల్పుల విరమణతో బందీల మార్పిడి వరకు విజయం సాధిస్తున్నారు. ఇది మొదటి దశ 45 రోజులకు మాత్రమే కావడం గమనార్హం. ఆ తర్వాత ఏమి జరుగుతుందో చూడాల్సి ఉంది. రెండో దశలో గాజా నుండి ఇజ్రాయెల్ సేనలు పూర్తిగా వైదొలగాలి. అటువంటి అవకాశాలు కనిపించడం లేదు. ఇజ్రాయెల్ సైతం తమ బందీలను విడిపించుకోవడం కోసమే కాల్పుల విరమణకు అంగీకరించినట్లు కనిపిస్తున్నది. మూడవ దశలో మొత్తం గాజాను పునర్నిర్మించి, అక్కడున్న పాలస్తీనా ప్రజలను ఇతర ప్రాంతాలకు తరలించి, ట్రంప్ టవర్లు నిర్మిస్తారని వస్తున్న ప్రతిపాదనలు ఎవ్వరికీ ఆమోదయోగ్యం అయ్యే అవకాశం లేదు.

సుస్థిరమైన పాలస్తీనా దేశం ఏర్పాటుకు ఇజ్రాయెల్ అంగీకరిస్తుందని భావించలేం. అదే విధంగా చివరకు ఇజ్రాయెల్ ప్రయోజనాలను కాపాడటం మినహా అమెరికా సైతం స్వతంత్రించి నిర్ణయాలు ప్రకటించలేదు. అక్కడున్న సుమారు 23 లక్షల మంది పాలస్తీనా ప్రజలను తరలించి పునరావాసం కల్పించేందుకు అరబ్ దేశాలు ఏవి ముందుకు రావడం లేదు. ప్రస్తుత పరిస్థితులలో అది ఆచరణ యోగ్యమైన పరిష్కారం కూడా కాబోదు. దానితో సుడాన్, సోమాలియా వంటి తూర్పు ఆఫ్రికా దేశాలకు తరలించేందుకు చర్చలు జరుపుతున్నారు. హమాస్ పట్ల కఠినంగా మాట్లాడుతున్న ట్రంప్ వారిని తుదముట్టడించేందుకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నట్లు కనిపిస్తున్నది. పాలస్తీనా ప్రజలను అక్కడి నుండి తరలించి, గాజా భూభాగాన్ని తమ ఆధీనంలోకి తెచ్చుకొని, యుద్ధం కారణంగా కకావికలమైన ప్రాంతాన్ని బాగుచేసి, రియల్ ఎస్టేట్ అభివృద్ధి చేయాలని అమెరికా ప్రతిపాదిస్తుంది. ఇదే మాత్రం కార్యరూపం దాలుస్తుందో చెప్పలేం.

ఇక ఉక్రెయిన్ విషయానికి వస్తే ఆ దేశాన్ని నట్టేట ముంచే, రష్యాతో చెలిమికి ట్రంప్ ప్రయత్నం చేస్తున్నట్లు కనిపిస్తోంది. ఇప్పుడు చెబుతున్న శాంతి పరిష్కారం ప్రతిపాదనలు అటు రష్యా, ఇటు అమెరికాలకు ప్రయోజనం కలిగించడమే గాని, ఉక్రెయిన్‌కు ఎటువంటి భరోసా కల్పించే అవకాశం కనిపించడం లేదు. ఈ యుద్ధం ప్రారంభమైనదే ఉక్రెయిన్‌ను నాటోలో సభ్యదేశంగా చేర్చుకునేందుకు అమెరికా, ఐరోపా దేశాలు ప్రయత్నించడంతో. రష్యా మొదటి నుండి పెడుతున్న ప్రధానమైన షరతు నాటోలో చేరబోమని హామీ ఇవ్వాలని. తమ దేశ సరిహద్దుల్లోకి నాటో దళాలను అనుమతించడం రష్యా భద్రతకు ప్రమాదకరం కాగలదు. యుద్ధం ప్రారంభమైన రెండు వారాల్లోనే అటువంటి షరతుకు ఉక్రెయిన్ సుముఖత వ్యక్తం చేస్తూ రాజీకోసం సిద్ధపడుతున్న సమయంలో అమెరికా, ఐరోపా దేశాలు చేరి పడనీయలేదు. ఉక్రెయిన్ భద్రతకు తాము భరోసా అంటూ రెచ్చగొట్టాయి. ఇప్పుడు రాజీకోసం ఉక్రెయిన్ కొంత భూభాగం పోగొట్టుకొనేందుకు సైతం సిద్ధపడాలని ట్రంప్ చెబుతున్నారు.

ఉక్రెయిన్‌లోని నాలుగు రాష్ట్రాలు, అంటే 20 శాతం భూభాగం ఇప్పుడు రష్యా అధీనంలో ఉన్నాయి. ఎటువంటి శాంతి ప్రతిపాదనలు సైతం ఆ భూభాగాల నుండి రష్యాను వెనుకకు పంపించే అవకాశాలు కనిపించడం లేదు. మరోవంక, ఉక్రెయిన్‌కు తాము చేసిన సైనిక సహాయానికి బదులుగా ఆ దేశంలోని అత్యంత విలువైన, అరుదైన లోహాలపై తమకు ఆధిపత్యం కల్పించాలని అమెరికా ఒత్తిడి తెస్తున్నది. అమెరికా 500 బిలియన్ డాలర్ల సైనిక సహాయం చేశామని చెబుతున్నది. వాస్తవానికి ఆ మొత్తంలో నేరుగా కేవలం 160 బిలియన్ డాలర్లు మాత్రమే ఉక్రెయిన్‌కు అమెరికా సహాయంగా ఇచ్చింది. మిగిలిన మొత్తాన్ని అమెరికాలోని ఆయుధ కంపెనీలకు అందజేసింది. ఆ విధంగా ఉక్రెయిన్ సహజ వనరులపై అమెరికా కన్నేసింది. మరోవంక, ఐరోపా దేశాల భద్రతకు తాను హామీ ఇవ్వలేనని ట్రంప్ చేతులెత్తేశారు. నాటో ఆర్టికల్ 5 ప్రకారం నాటోలోని ఏ సభ్య దేశంపై యుద్ధం జరిగినా అందులోని మొత్తం 32 సభ్య దేశాలు ఉమ్మడిగా సైనికంగా నిలబడాలి. కానీ ఇప్పుడు అమెరికా తోకాడించడంతో ఐరోపా దేశాలు ఆత్మరక్షణలో పడ్డాయి. దానితో అవి ఇప్పుడు ఉక్రెయిన్ కు సైనిక సహాయం అందించే పరిస్థితుల్లో లేవు. అందుకనే ఇప్పుడు ఫ్రాన్స్, జర్మనీ కలిసి 500 బిలియన్ డాలర్లతో ఉమ్మడి సైనిక వ్యవస్థ ఏర్పాటుకు నిర్ణయించుకున్నాయి. అమెరికా ఇంకేమాత్రం తమకు సహాయకారి కాబోదని ఐరోపా గ్రహిస్తున్నది. ఈ పరిణామాలు అన్ని ఐరోపాలో మరింత అనిశ్చితకు అమెరికా ఆజ్యం పోస్తున్నట్లు స్పష్టం చేస్తున్నాయి. ట్రంప్ ప్రపాదిస్తున్న నెల రోజుల కాల్పుల విరమణ ప్రతిపాదనను సూత్రప్రాయంగా ఆమోదిస్తూ, షరతులు ప్రకటిస్తున్న రష్యా కేవలం ఉక్రెయిన్ స్వాధీనంలోని కీలకమైన కురుస్క్ ప్రాంతాన్ని తిరిగి తమ స్వాధీనంలోకి తెచ్చుకునేందుకు కాలయాపన చేస్తున్నది. ఒక గ్యాస్ పైప్‌లైన్ లోపల కిలోమీటర్లు నడిచి లోపలకు ప్రవేశించి ఉక్రెయిన్ సేనలను రష్యా దళాలు ముట్టడించాయి.

ఉక్రెయిన్ ఆగస్టులో కురుస్క్ లోపలకు చొచ్చుకుపోయేందుకు సాహసోపేతంగా సీమాంతర దాడి ప్రారంభించింది. రెండవ ప్రపంచ యుద్ధం దరిమిలా రష్యన్ భూభాగంపైకి అది అతిపెద్ద దాడిగా భావిస్తున్నారు. కొన్ని రోజుల్లోనే ఉక్రెయిన్ దళాలు వ్యూహాత్మక సరిహద్దు పట్టణం సుద్జాతో సహా వేయి చదరపు కి.మీ భూభాగాన్ని కైవసం చేసుకుని, వందలాది మంది రష్యన్లను యుద్ధ ఖైదీలుగా తీసుకున్నాయి. భవిష్యత్తులో శాంతి చర్చల్లో బేరసారాల్లో లబ్ధి పొందడం, తూర్పు ఉక్రెయిన్‌లో దాడులనుంచి రష్యన్ సైనికులను మళ్లించేలా ఒత్తిడి చేయడం లక్ష్యంగా ఆ దాడి నిర్వహించినట్లు కీవ్ వెల్లడించింది. అయితే, ఉక్రెయిన్‌పై ఆకస్మాత్తుగా దాడి జరపడం ద్వారా ఈ ప్రాంతాన్ని తమ స్వాధీనంలోకి తెచ్చుకోవడం ద్వారా రష్యా ఉక్రెయిన్‌కు దాదాపుగా కాల్పుల విరమణకు లొంగిపోవడం మినహా, ఎటువంటి బేరసారాలకు పాల్పడే అవకాశం లేకుండా చేస్తున్నది.

కురుస్క్ ప్రాంతంలో ఉక్రేనియన్ సైనికులు 'తీవ్ర ఇబ్బందుల్లో' ఉన్నారని, రష్యన్ సైనికులు చుట్టుముట్టారని వెల్లడించిన ట్రంప్ తాను ప్రతిపాదిస్తున్న శాంతి ప్రతిపాదనలకు సంబంధించిన ఎటువంటి వివరాలు వెల్లడించడం లేదు. భూభాగాలు, విద్యుత్ ప్లాంటులు, కొన్ని ఆస్తుల విభజన గురించి ఉండవచ్చంటూ అస్పష్టంగా చెబుతున్నాయి. ముఖ్యంగా ఉక్రెయిన్‌కు కీలకమైన ఐరోపాలోని అతిపెద్ద అణువిద్యుత్ ప్లాంట్ అయిన ఉక్రెయిన్‌లోని రష్యా ఆక్రమిత జపోరిజ్జియాకు తిరిగి ఇచ్చే ప్రతిపాదనలు సైతం కన్పించడం లేదు. శాశ్వత శాంతి ప్రతిపాదనగా రష్యా ఆక్రమించిన ఉక్రెయిన్ భూభాగాలను తిరిగి ఇచ్చేసే ఎటువంటి ప్రతిపాదనకు రష్యా సుముఖంగా ఉన్నట్లు కనిపించడం లేదు. ఈ విషయంలో ట్రంప్ సైతం పట్టుదలతో ఉన్నట్లు లేదు.

ఉక్రెయిన్‌కు సైనిక సహాయం నిలిపివేయడం, ఐరోపా దేశాలను సైతం ఉక్రెయిన్‌కు సైనిక సహాయం అందించలేని పరిస్థితులు కల్పించడం ద్వారా ఉక్రెయిన్‌ను నిస్సహాయ పరిస్థితుల్లో నెట్టివేసే ప్రయత్నాలే కనిపిస్తున్నాయి. ట్రంప్ దృష్టి అంతా రష్యాతో చెడిపోయిన అమెరికా సంబంధాలను పునరుద్ధరించుకోవడం పైననే ఉన్నట్లు స్పష్టం అవుతుంది. అందుకోసం రష్యాపై విధించిన ఆంక్షలను తొలగించేందుకు కూడా సిద్ధపడుతున్నట్లు వెల్లడి అవుతుంది. చైనా నుండి ఎదురవుతున్న సవాళ్ళను ఎదుర్కొనేందుకు రష్యా- చైనాల మధ్య కొంత దూరం సృష్టించాలని ఎత్తుగడగా కనిపిస్తున్నది. మూడున్నర దశాబ్దాలుగా 'ప్రచ్ఛన్న కాలం' నాటి సోవియట్ యూనియన్‌ను శత్రుదేశంగా పరిగణించే అమెరికా విదేశాంగ విధానంలో మార్పు తీసుకువచ్చేందుకు ట్రంప్ ఎక్కువగా ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ పరిణామాలు సహజంగానే ఉక్రెయిన్‌కు అశనిపాతంగా మారే అవకాశం ఉంది. పైగా, ఉక్రెయిన్ లో ప్రభుత్వం మార్పిడికోసం కూడా అమెరికా, రష్యా ప్రయత్నించే అవకాశం ఉంది.

# ఇజ్రాయెల్ యుద్ధోన్మాదం

%ముందు వెనకలు ఆలోచించకుండా, తన దుందుడుకు విధానాలతో పదవి చేపట్టిన రెండు నెలల్లోనే వీలైనంత అప్రదిష్ఠ మూటగట్టుకున్న అగ్రరాజ్యాధినేత డొనాల్డ్ ట్రంప్, తాజాగా అన్నంత పనీ చేశారు. హమాస్ చెరలో మిగిలి ఉన్న బందీలను విడుదల చేయకపోతే గాజాను సర్వనాశనం చేస్తానన్న పెద్దమనిషి, ఇజ్రాయెల్‌కు పచ్చజెండా ఊపడం, ఆ వెనువెంటనే గాజాపై బాంబుల దాడి మొదలు కావడం వెంటవెంటనే జరిగిపోయాయి. ఈ భీకరదాడుల్లో 400 మందికి పైగా కన్నుమూయగా, వీరిలో చిన్నారులే అధిక సంఖ్యలో ఉన్నట్లు, మరో వెయ్యి మందికిపైగా గాయపడినట్లు వస్తున్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. హమాస్ స్థావరాలే లక్ష్యంగా ఈ దాడులు జరిగినట్లు ఇజ్రాయెల్ చెబుతున్నా, సాధారణ ప్రజలే భారీ సంఖ్యలో బలైనట్లుగా తెలుస్తోంది. జనావాసాలు, శరణార్థి శిబిరాలు, తాత్కాలికంగా ఏర్పాటు చేసిన పాఠశాలలపై ఇజ్రాయెల్ విమానాలు బాంబులతో విరుచుకుపడినట్లు విదేశీ వార్తా సంస్థల ప్రతినిధులు చెబుతున్నారు.

పైపెచ్చు ఇజ్రాయెల్ అధినేత నెతన్యాహూ తమతో సంప్రదించిన పిమ్మటే దాడులకు ఉపక్రమించారని వైట్ హౌస్ వర్గాలు ప్రకటించడం సిగ్గుచేటు. అమెరికాను భయభ్రాంతులకు గురి చేయాలనుకుంటే మూల్యం చెల్లించుకోక తప్పదన్న శ్వేతసౌధం పెద్దలకు ప్రజాస్వామిక విధానాలపై ఏమాత్రం నమ్మకం లేనట్లుగా తాజా సంఘటనను బట్టి విశదమవుతోంది. హమాస్, ఇజ్రాయెల్ మధ్య జనవరి 19న కాల్పుల విరమణకు ఒప్పందం కుదిరింది. ఆరు వారాలపాటు సాగే ఒప్పందం మొదటి దశలో భాగంగా హమాస్ తన చెరలో ఉన్న బందీల్లో 33 మందిని విడిచిపెడితే, తమ జైళ్లలో మగ్గుతున్న పాలస్తీనా ఖైదీల్లో రెండువేల మందిని ఇజ్రాయెల్ విముక్తుల్ని చేయాలి. మొదటి దశ ముగిసి రెండో దశ అమలుకోసం చర్చలు మొదలు కావలసిన తరుణంలో కథ అడ్డం తిరిగింది. ఒప్పందం కొనసాగించాలంటే హమాస్ చెరలో ఉన్న బందీలలో సగంమందిని విడచిపెట్టాలని, రంజాన్ నేపథ్యంలో తొలి దశ ఒప్పందాన్ని ఏప్రిల్ 20 వరకూ కొనసాగించాలని అమెరికా ప్రత్యేక రాయబారి స్టీవెన్ విట్కాఫ్ అనూహ్యంగా కొత్త ప్రతిపాదనలు తెరపైకి తీసుకురావడంతో చర్చలకు ప్రతిష్టంభన ఏర్పడింది.కాల్పుల విరమణకు ఒప్పందం కుదిరాక, అది అమలు జరుగుతున్న తరుణంలో ఇలా కొత్తగా షరతులు విధించడమేమిటని ప్రశ్నించే ధైర్యం ఒప్పందానికి మధ్యవర్తులుగా



వ్యవహరిస్తున్న ఈజిప్ట, ఖతార్ దేశాల ప్రతినిధులకు లేకపోయింది. అమెరికా ప్రతిపాదించిన అడ్డగోలు షరతులకు హమాస్ ససేమిరా అనడంతో ఇజ్రాయెల్ మరోసారి తన క్రూర స్వభావాన్ని బయటపెట్టుకుంది. యుద్ధం కారణంగా కకావికలమై, ప్రాణభయంతో చెట్టుకొకరు, పుట్టకొకరు చందంగా వెళ్లిపోయిన గాజావాసులు తిరిగి స్వస్థలాలకు చేరుకుంటున్న తరుణంలో వారికి బయటనుంచి వస్తున్న సహాయం అందకుండా అడ్డుకట్ట వేసింది. రంజాన్ మాసంలో కూలిన భవంతుల తాలూకు శిథిలాల మధ్యే రోడ్డుపై గాజావాసులు ఇఫ్తార్ విందును ఆరగిస్తున్న దృశ్యాలు ఎంతటి పాషాణ హృదయాలనైనా కరగిస్తాయి. కానీ, అధికారం నిలుపుకునేందుకు యుద్ధాన్ని ఆయుధంగా చేసుకున్న ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుకు, ఇజ్రాయెల్‌కు ఆయుధ సంపత్తిని విక్రయించి సొమ్ము చేసుకుంటున్న అగ్రరాజ్యానికీ మాత్రం ఇవేవీ పట్టడం లేదు. మొండివాడు రాజుకంటే బలవంతుడనేది సామెత. రాజే మొండివాడైతే ఇక చెప్పేదేముంది? డొనాల్డ్ ట్రంప్ విషయంలో ఇప్పుడు జరుగుతున్నది అదే.

ఆయనకు ఎవరి సలహాలూ అక్కర్లేదు, ఎవరి మాటనూ పట్టించుకోరు. తాను పట్టిన కుందేలుకు మూడే కాళ్లనే రీతిలో మొండిగా వ్యవహరిస్తూ, ఇతర దేశాలతో కోరి శత్రుత్వాన్ని కొనితెచ్చుకుంటున్నారు. సుంకాల పేరిట మెక్సికో, కొలంబియా, ఇండియాలను బెదిరించి లొంగదీసుకునేందుకు ఒకవైపు కుటిల యత్నాలు సాగిస్తున్నారు. మరోవైపు, పనామా కాలువను వశం చేసుకుంటాం, గ్రీన్‌లాండ్‌ను స్వాధీనం చేసుకుంటాం, గాజావాసులను ఆఫ్రికా దేశాలకు పంపి, గాజాను భూతలస్వర్గంగా మారుస్తామంటూ అర్థపర్థంలేని వ్యాఖ్యలు చేస్తూ, ప్రపంచ దేశాలలో ఇప్పటికే వీలైనంత చెడ్డపేరు మూటగట్టుకున్న ట్రంప్ మహాశయుడు గాజా విషయంలో మానవతా దృక్పథంతో వ్యవహరిస్తారని భావించడం అత్యాశే అవుతుంది. కాల్పుల విరమణ ఒప్పందం కారణంగా దొరికిన సమయాన్ని హమాస్ ఆయుధ సమీకరణకు ఉపయోగించుకుంటోందని తెలియడం తో దాడులు ప్రారంభించామని ఇజ్రాయెల్ చెబుతున్నా, కాల్పుల విరమణకు సంబంధించి తాజా షరతులకు అంగీకరించేలా హమాస్‌పై ఒత్తిడి పెంచేందుకు అమెరికా, ఇజ్రాయెల్ కలిసి పన్నిన వ్యూహంలో భాగమే తాజా దాడులని అర్థమవుతోంది. కానీ, తమ వ్యూహానికి అమాయక ప్రజలు, ముక్కుపచ్చలారని చిన్నారులు బలవుతున్నారనే ఇంగిత జ్ఞానం వారికి కొరవడటమే అత్యంత బాధాకరమైన విషయం.

# చెమట వాసనా?

చంకల్లో ఎక్కువగా చెమట పట్టడాన్ని హైపర్ హైడ్రోసిస్ అంటారు. ఇబ్బంది కలిగించే ఈ సమస్య అందరిలోనూ తలెత్తుతుంది. అతిగా చెమట పట్టడం వల్ల బట్టల మీద మరకలు, దుర్వాసన, తరచుగా బట్టలు మార్చుకోవడం మొదలైన ఇబ్బందులు తలెత్తుతాయి. అంతేకాదు ఈ సమస్య మన ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీస్తుంది. హైపర్‌హైడ్రోసిస్‌కు కొన్ని చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. నిపుణులను సంప్రదించిన తర్వాతే తగిన చికిత్సను ఎంచుకోవాలి.

**ప్రిస్క్రిప్షన్ స్ట్రెంత్ యాంటీ పెర్స్‌పిరెంట్స్:** మామూలు డియోడరెంట్ల లాంటివి పనిచేయనప్పుడు డాక్టర్లను సంప్రదించాలి. వాళ్లు చంకల్లో అతి చెమటను నివారించే యాంటీ పెర్స్‌పిరెంట్స్ సిఫారసు చేస్తారు. వీటిలో అల్యూమినియం క్లోరైడ్ హెక్సాహైడ్రేట్ లాంటివి అత్యధిక గాఢతలో ఉంటాయి కాబట్టి, నిపుణుల సలహా మేరకే వాడాలి.

**టాపికల్ యాంటీపెర్స్‌పిరెంట్స్:** చంకల్లో అతి స్వేదం సమస్యకు టాపికల్ యాంటీపెర్స్‌పిరెంట్స్ తేలికగా అందు బాటులో ఉన్న చికిత్స సదుపాయాలు. వీటిలో ఉండే అల్యూమినియం క్లోరైడ్ స్వేద గ్రంథుల్ని మూసేస్తుంది. అలా ఎక్కువ చెమట వెలువడటాన్ని తగ్గిస్తుంది. టాపికల్ యాంటీపెర్స్‌పిరెంట్స్‌ను పడుకునే ముందు చంకల్లో పొడి చర్మం మీద పూతగా రాసుకుంటే ఫలితం కనిపిస్తుంది.



**బొటాక్స్ ఇంజెక్షన్స్:** చంకల్లో చెమటకు బొట్యులినమ్ టాక్సిన్ కలిగిన బొటాక్స్ ఇంజెక్షన్స్ సమర్థమైన చికిత్స అందిస్తాయి. బొట్యులినం టాక్సిన్ చంకల్లో చెమటను ప్రేరేపించే రసాయన సిగ్నల్స్‌ను అడ్డుకుంటాయి. కొన్ని నెలలపాటు ప్రభావం చూపే బొటాక్స్ ఇంజెక్షన్లను వైద్యుడి ద్వారానే తీసుకోవాలి. క్రమం తప్పకుండా ఇంజెక్షన్లు తీసుకుంటేనే అతి స్వేదం సమస్య నుంచి ఉపశమనం కొనసాగుతుంది.

**అయాన్‌టోఫోరేసిస్:** ఇందులో భాగంగా నీళ్ల ద్వారాగానీ, లేదంటే తడి ప్యాడ్‌ను చంకల్లో ఉంచి ఓ మోస్తరు విద్యుత్తును చంకల్లోకి పంపిస్తారు. దీంతో స్వేద గ్రంథులు తాత్కాలికంగా పూడుకుపోతాయి. అలా అధికంగా చెమట పట్టడం నుంచి విముక్తి లభిస్తుంది. మంచి ఫలితాలు రావడానికి ఈ చికిత్సను కొన్ని వారాలకు ఒకసారి నిపుణుల పర్యవేక్షణలో చేయించుకోవాలి.

**లేజర్ చికిత్స:** లేజర్ అబ్లేషన్, లేజర్ లైపోలైసిస్ చంకల్లో చెమటకు మంచి చికిత్స. ఈ చికిత్సలో చంకల్లో స్వేద గ్రంథుల్ని లక్ష్యంగా చేసుకుని చికిత్స చేస్తారు. దాంతో చెమట వెలువడటం తగ్గిపోతుంది. లేజర్ థెరపీతో చర్మంపై కోత తక్కువగా ఉంటుంది (మినిమల్లీ ఇన్వేసివ్). అదే సమయంలో సమస్యకు పరిష్కారం తొందరగా దొరుకుతుంది. కానీ, లేజర్ చికిత్స మీ చర్మానికి తగిందో కాదో డాక్టర్‌ను సంప్రదించాకే నిర్ధారించుకోవాలి.

**సర్జరీ ద్వారా:** మామూలు చికిత్సల ద్వారా హైపర్‌హైడ్రోసిస్ సమస్య ఏమాత్రం తగ్గకపోతే వైద్యులు సర్జరీని కూడా పరిగణనలోకి తీసుకుంటారు. ఇలాంటివా టిలో ఆగ్జిలరీ స్వెట్ గ్లాండ్ సక్షన్ క్యూరెటేజ్ ఒకటి. దీని ద్వారా చంకల్లో స్వేద గ్రంథుల్ని పూర్తిగా తొలగిస్తారు. మరో చికిత్స థొరాసిక్ సింపథెక్టమీ. ఇందులో చెమట ఉత్పత్తికి మూలమైన నరాలను కత్తిరించిడం లేదా ముడివేయడం చేస్తారు. అయితే సర్జరీని చివరి అస్త్రంగా మాత్రమే ఎంచుకోవాలి. అదీ నిపుణుడిని సంప్రదించిన తర్వాతే.

## వెజిటేరియన్లు అయిన పిల్లలకు ప్రొటీన్ ఎలా?

# ఎలాంటి ఆహారం పెట్టాలి?



పిల్లల ఎదుగుదలకు ప్రొటీన్ చాలా అవసరం. కానీ శాకాహారులకు సాధారణ ఆహారంలో అది సరిపడినంత దొరకడం కష్టం అంటారు కదా! మరి వెజిటేరియన్లు అయిన పిల్లలు చక్కగా ఎదగాలంటే ఎలాంటి ఆహారం పెట్టాలి. జీడిపప్పు, బాదం లాంటి ఖరీదైనవి కాకుండా మామూలు ఆహారం తినేవాళ్లకు కూడా సరిపోయేలా ఏమైనా పదార్థాలు ఉన్నాయా? తెలుపగలరు.

చ నిర్మాణంలోనూ, దాని పనితీరులోనూ ఇది కీలకపాత్ర పోషిస్తుంది. మన శరీరంలోని సగానికిపైగా ప్రొటీన్ కండరం రూపంలో మిగతాది ఎముక, మజ్జ, చర్మాల్లో ఉంటుంది. 20 దాకా అమైనో యాసిడ్ల సమ్మేళనంగా ఇది తయారైక్కని పౌష్టికాహారం పిల్లల ఎదుగుదలకు అత్యావశ్యకం. అందులోనూ శరీర నిర్మాణానికి ప్రొటీన్ చాలా అవసరం. ప్రతి కణంతే, అందులో 9 ముఖ్యమైన వాటిని మనం ఆహారం ద్వారా తీసుకోవలసిందే.

సాధారణంగా మాంసంలో దొరికే ప్రొటీన్‌లో ఇవన్నీ ఉంటాయి. శరీరం దాన్ని బాగా శోషించుకుంటుంది కూడా. కానీ శాకాహారం విషయంలో ఇలా ఉండదు. ఈ పదార్థాల్లో కొన్ని రకాల అమైనో యాసిడ్లు తక్కువగా దొరుకుతాయి. తృణధాన్యాలు, చిరుధాన్యాలు, పప్పుల సమ్మేళనంగా మన ఆహారాన్ని మలచుకుంటే ఇవన్నీ దొరకడం కష్టమేం కాదు. ఇందుకోసం, 3:1 నిష్పత్తిలో ధాన్యాలు, పప్పులు కలిపి తీసుకోవాలి. రోజూ పావు లీటరు పాలు దీనికి జోడించాలి.

కందులు, పెసలు, ఉలవలు, మినుములు, బఠాణీలు, శనగలు, బొబ్బర్లు, బీన్స్‌లాంటి చిక్కుడు జాతి గింజల్లో ప్రొటీన్ పుష్కలంగా లభిస్తుంది. అలాగే బాదం, పిస్తా, జీడిపప్పు, వాల్‌నట్స్, నువ్వులు, గుమ్మడి, అవిసె గింజల్లో కూడా ఇది అధిక మోతాదులో దొరుకుతుంది. విభిన్న రకాల రుచికరమైన వంటల రూపంలో వీటిని ఆహారంలో భాగం చేయడం ద్వారా మనం పిల్లలకు కావలసిన ప్రొటీన్‌ని అందించగలుగుతాం.

ఉడికించిన శనగలు, అలసందలు, బొబ్బర్లతో గుగ్గిళ్లు చేసి పెట్టొచ్చు. పెసరట్టు పప్పుల చట్నీ, పెసలు కందులు వేసిన కిచిడీలు, బిసిబేళా బాత్, పచ్చి శనగపప్పు గోధుమపిండితో చేసే పోలెలు కూడా మంచివే.

పనీర్ పులావ్, సోయా పులావ్ లాంటివీ బాగుంటాయి. మొలకెత్తిన గింజలతో చేసే స్టీమ్డ్ టిక్కా, సున్నుండల్లాంటివి బలాన్నిస్తాయి. ఇడ్లీ, దోశల్లోనూ ప్రొటీన్ దొరుకుతుంది.

బతుకమ్మ పండుగకు చేసే రకరకాల సత్తుపొడులు, శనగపప్పు కలిపి చేసే సర్వపిండి కూడా ఈ కోవలోవే.

పండ్లలో గింజల్ని కలిపి ఇవ్వచ్చు. దానిమ్మ గింజల్లో గుమ్మడి, పుచ్చ లేదా సన్‌ఫ్లవర్ గింజల్లాంటివి కలిపి పెట్టొచ్చు.

గ్లాసెడు పాలల్లో డ్రైఫ్రూట్ పొడి కలిపి, లేదా చిరుధాన్యాలను మొలకెత్తించి బెల్లంతో కలిపిన పొడి కలిపి ఇవ్వచ్చు.

మజ్జిగ, పెరుగు, చల్లచారు కూడా ప్రొటీన్ అందించేవే.

# కుంకుమ పువ్వును ఇలా వాడితే..

# డాక్టర్ దగ్గరకు వెళ్లాల్సిన పనిలేదు..!

కుంకుమపువ్వు ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన సుగంధ ద్రవ్యాల్లో ఒకటి. నిజానికి కుంకుమ పువ్వును క్రోకస్ సాటివస్ అనే మొక్క పువ్వు పుప్పొడి నుంచి సేకరిస్తారు. ఈ పుప్పొడి రేకులను ఎండబెట్టి కుంకుమ పువ్వుగా చేస్తారు. కుంకుమ పువ్వును ఆంగ్లంలో సాఫ్రాన్ అంటారు. కుంకుమపువ్వును రకరకాల స్వీట్లను తయారు చేయడం వాడుతారు. ఆయుర్వేదం పరంగా కూడా దీన్ని తీసుకోవడం ద్వారా శరీరాన్ని ఫిట్‌గా ఉంచుకోవచ్చు. కుంకుమపువ్వులో ఐరన్, కాల్షియం, మెగ్నీషియం, ఫాస్పరస్, థయామిన్, ఫోలేట్, విటమిన్ బి6, కాపర్ వంటి పోషకాలు లభిస్తాయి. కుంకుమ పువ్వు ఆయుర్వేదంలో ఒక అద్భుతమైన ఔషధ మూలిక. అనేక ఆరోగ్య సమస్యల నుండి బయటపడేందుకు కుంకుమపువ్వును తీసుకుంటారు. కుంకుమ పువ్వు వల్ల కలిగే ముఖ్యమైన ప్రయోజనాలు



**నిద్ర నాణ్యతను మెరుగుపరుస్తుంది:** కుంకుమపువ్వులో ఒత్తిడిని తగ్గించే చాలా శక్తివంతమైన పదార్థాలు ఉన్నాయి, ఇవి మీ మానసిక ఒత్తిడిని తగ్గిస్తాయి. మీరు బాగా ఎక్కువసేపు నిద్రపోవడానికి సహాయపడతాయి. మీకు నిద్రలేమి వంటి సమస్యలు ఉంటే, మీరు ప్రతిరోజూ కుంకుమపువ్వును తీసుకోవాలి. ఇది మీ నిద్ర నాణ్యతను మెరుగుపరచడంలో సహాయపడుతుంది.

**జీర్ణ సంబంధిత సమస్యల నుండి ఉపశమనం:** ఔషధ గుణాలు కలిగిన కుంకుమపువ్వును తీసుకోవడం వల్ల జీర్ణ సంబంధిత సమస్యలు నయమవుతాయి. గ్యాస్, అజీర్ణం ఆమ్లత్వం మొదలైన వాటి నుండి ఉపశమనం వంటిది. కాబట్టి రోజూ పాలతో కుంకుమపువ్వును తినండి.

**కుంకుమపువ్వు కంటి చూపును మెరుగుపరుస్తుంది:** కుంకుమపువ్వు కళ్లను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయ పడతాయి. వయసు పెరిగే కొద్దీ దృష్టిలోపం ఉన్నవారు కుంకుమపువ్వు తీసుకోవడం వల్ల ప్రయోజనం పొందుతారు. ఇందులో క్రోసిన్ సఫ్రానల్ వంటి కెరోటినాయిడ్లు ఉన్నాయి, ఇవి కంటి చూపును మెరుగుపరచడంలో సహాయపడతాయి.

**జ్ఞాపకశక్తిని బలపరుస్తుంది:** ఆయుర్వేద వైద్య పద్ధతుల ప్రకారం, కుంకుమపువ్వు మానసిక శక్తిని పెంపొందిం చడంలో చాలా ప్రభావవంతమైనదిగా పరిగణించబడుతుంది. ఇందులో కుంకుమపువ్వులో ఉండే ప్రత్యేక యాంటీఆక్సిడెంట్లు అల్జీమర్స్ వ్యాధి లక్షణాలను తగ్గించడంలో సహాయపడతాయి.

**బరువును తగ్గిస్తుంది:** ఒక చిటికెడు కుంకుమపువ్వు మీ ఆకలిని అరికట్టడంలో సహాయపడుతుంది, తద్వారా మీకు అతిగా తినే అలవాటు ఉంటే దానిని దూరం చేస్తుంది. బరువు తగ్గాలనుకునే వారికి కుంకుమపువ్వు తీసుకోవడం మంచి ఆప్షన్ అని చెప్పవచ్చు. .

**చర్మ సౌందర్యం పెంచుతుంది:** కుంకుమపువ్వులోని యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు మొటిమలు, బ్లాక్ హెడ్స్ మచ్చలు వంటి చర్మ సంబంధిత సమస్యలను నయం చేయడంలో సహాయపడతాయి.

**కుంకుమపువ్వు ఎలా తీసుకోవాలి?**

కుంకుమపువ్వును అనేక రకాలుగా ఉపయోగించవచ్చు. పాలలో కుంకుమపువ్వు కలిపి త్రాగడం ఒక మంచి పద్ధతి. కుంకుమపువ్వులో అనేక ఆరోగ్యాన్ని పెంపొందించే లక్షణాలు ఉన్నాయి, కాబట్టి దీనిని అనేక సాంప్రదాయ ఔషధాలలో కూడా ఉపయోగిస్తారు. అయితే కుంకుమ పువ్వు అతిగా వాడితే అజీర్తి చేసే అవకాశం ఉంటుంది. అందుకే మీ ఆరోగ్య పరిస్థితిని బట్టి కుంకుమపువ్వు ఎంత మోతాదులో తీసుకోవాలో తెలుసుకోవడానికి వైద్యుడిని సంప్రదించండి.



# పోహా వహ్వా!

**పోహాను మనం అటుకులు అని పిలుస్తాం. ఇవంటే శ్రీకృష్ణ భగవానుడికి ఎంతో ఇష్టమని తెలిసిందే. అందుకే, కష్టాల్లో ఉన్న కుచేలుడు తన మిత్రుడికి గుప్పెడు అటుకులు తీసుకువెళ్తాడు. అపారమైన సంపదలు వరంగా పొందుతాడు. ఉదయం వేళ, సాయంత్రాల్లో ఉపాహారంగా పోహాను మించిన మంచి ఆహారం ఇంకోటి లేదంటే అతిశయోక్తి కాదు. భూమ్మీద మనిషి తొలి చిరుతిండ్లలో పోహా ఒకటి.**

**అరుగుదల తేలిక...**

పోహాను పిల్లలు మొదలుకొని పెద్దల వరకు ఎవ్వరైనా సరే నిరభ్యంతరంగా తినేయవచ్చు. తేలికగా అరిగిపోతాయి. అంతేకాదు వీటితో ఉపాహారం చేసుకోవడం క్షణాల్లో పని.

**శక్తిదాయిని...**

పోహా శరీరానికి శక్తిని ఇచ్చే ఆహారపదార్థం. దీంతో తిన్న వెంటనే కొంతసేపటి వరకు చురుగ్గా ఉంటాం. పిండిపదార్థాలు మాత్రమే ఉండే ఇతర పదార్థాలతో పోలిస్తే పోహా ఆరోగ్యకరమైనది. ఇందులో ఫైబర్ ఉంటుంది. రక్తంలోకి చక్కెరను నిదానంగా విడుదలయ్యేలా చేస్తుంది కాబట్టి, డయాబెటిస్ ఉన్నవారికీ పోహా మంచి ఆహారమే. ఎక్కువసేపు కడుపు నిండుగా ఉన్న భావన కలిగిస్తుంది. పైగా ఇది గ్లూటెన్ ఫ్రీ కూడా. గ్లూటెన్ అలర్జీ ఉన్నవాళ్లూ ఎంచక్కా తినొచ్చు.

**పోషకాల పెన్నిధి...**

పోహాలో ఐరన్ కొద్దిమొత్తంలో ఉంటుంది. ముడిబియ్యంతో చేస్తారు కాబట్టి బి విటమిన్ కూడా ఉంటుంది. బ్రేక్‌ఫాస్ట్ కోసం పోహాలో పల్లీలు జోడిస్తాం. దీంతో ప్రొటీన్లు, యాంటీఆక్సిడెంట్లు కలిసి పోహాను మరింత ఆరోగ్యకరంగా మారుస్తాయి. నిమ్మరసం చిలకరించడంతో విటమిన్ సి తోడవుతుంది. ఇది అటుకులు, పల్లీల్లో ఉండే ఐరన్ శరీరానికి అందేలా దోహదపడుతుంది.

**మరింత ఆరోగ్యం కావాలా?**

అయితే రెడ్ రైస్‌తో తయారైన అటుకులు తీసుకోవాలి. వీటికి ఎర్ర రంగును ఇచ్చేది ఆంథోసైనిన్ అనే పిగ్మెంట్. పైగా ఇది యాంటీఆక్సిడెంట్ కూడా. ఇందులో ఫైబర్, విటమిన్ బి, కాల్షియం, జింక్, ఐరన్, మాంగనీస్, మెగ్నీషియం కూడా ఎక్కువగానే ఉంటాయి.

**రకరకాలుగా...**

అటుకులను తీసుకుని. ఆవాలు, కరివేపాకు, పల్లీలు, ఆలుగడ్డ ముక్కలు, బఠానీలతో పోపు వేసుకోవాలి. దీనిపై నిమ్మరసం చిలకరించుకోవాలి. అవసరం అనుకుంటే పుట్టగొడుగులు, మిరియాలు, చీజ్ కలుపుకోవచ్చు. పాలకూర కూడా వేసుకోవచ్చు. టోఫు, మొలకలు, సోయా ఉండలు జోడించి మరింత రుచికరంగా మార్చుకోవచ్చు.

**ఎలా తిన్నా మంచిదే...**

కొంతమంది అటుకులకు పెరుగు కలుపుకొనీ తింటారు. ఇలా చేయడం వల్ల శరీరానికి కాల్షియం అందుతుంది. అటుకులు, ఆవకాయ, పెరుగు మిశ్రమం రుచి తెలుగువారికి పాత అనుభూతే. కొంతమంది చక్కెర వేసిన పాలలో అటుకులు కలుపుకొని కూడా తింటారు. ఎలా తిన్నా అటుకులు మంచే చేస్తాయి.

# ఒత్తిడి తిండి.. ముప్పేనండి



ఉరుకులు పరుగుల జీవితం కొన్నిసార్లు ఒత్తిడి, కుంగుబాటు, ఆందోళన, తలనొప్పులు, గుండె, శ్వాస సమస్యలు తదితర మానసిక, శారీరక దుష్ప్రభావాలకు దారితీస్తున్నది. ముఖ్యంగా ఉద్యోగాలు చేస్తున్న వారిలో గడిచిన కొన్నేళ్లుగా ఒత్తిడి తిండిగా పిలిచే-స్ట్రెస్ ఈటింగ్ పెరిగిపోతున్నది. ఇది రాత్రిళ్లు ఉద్యోగాలు చేసేవారిలో మరీ అధికంగా ఉందంటున్నారు నిపుణులు. అయితే, చాలామందికి తమ జీవిత విధానం ఎలా ఉందో గమనించుకునే తీరిక లేకుండా పోయింది. ఈ సమస్యను వదిలించుకోవడానికి కొన్ని చిట్కాలు ఉన్నాయి.

**కారణాలు**

- ప్రతికూల ఆలోచనలు ఉన్నవాళ్లు వాటిని నియంత్రించుకోవడం ఎలాగో తెలియకపోవడంతో ఏదో ఒకటి ఆబగా తినేస్తుంటారు.
- అధిక ఒత్తిడి శరీరంలో సెరటోనిన్ స్థాయుల మీద ప్రభావం చూపుతుంది. దీనివల్ల ఎక్కువ కొవ్వు, చక్కెర ఉన్న ఆహారం పట్ల నాలుక గుంజుతుంది.
- మితిమీరిన ఆందోళన కూడా తిండి ఎక్కువగా తినడానికికారణమవుతుంది.
- వ్యాయామం చేయకపోవడం వల్ల విసుగ్గా ఉంటుంది. దీంతో మనసు అనారోగ్యకరమైన జంక్‌ఫుడ్ వైపు మళ్లుతుంది.



**దుష్ప్రభావాలు**

- కావాల్సిన దానికంటే ఎక్కువగా తింటాం. తినే తిండి మీద నియంత్రణ ఉండదు.
- టీవీ చూస్తూ, స్మార్ట్‌ఫోన్లు వాడుతూ పరిమితికి మించి తింటూ ఉంటాం. ఇది ఊబకాయానికి దారితీస్తుంది.
- టైప్ 2 డయాబెటిస్, అధిక రక్తపోటు, దీర్ఘకాలిక శ్వాసకోశ సమస్యలు, గుండె కవాటాలకు సంబంధించిన సమస్యల బారినపడతాం.



**ఇవి తినొచ్చు**

- ఆపిల్, అరటి, ద్రాక్ష, నారింజ, జామ, బాదం, కాజు లాంటి ఆరోగ్యాన్నిచ్చే పండ్లు, గింజలు తీసుకోవాలి.
- విటమిన్లు, ఐరన్‌తో నిండిన తాజా పండ్లరసాలను తాగాలి.
- గుమ్మడి గింజలు, గ్రీన్ టీ, చేమంతి టీ (చమోమైల్ టీ), గుడ్లు లాంటి యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉన్న ఆహార పదార్థాలు తీసుకోవాలి.
- బటర్ లేకుండా స్వీట్‌కార్న్, పాప్‌కార్న్ తీసుకుంటే మంచిది.

**కొన్ని చిట్కాలు**

- తినే మోతాదు తగ్గించుకోవాలి.
- రోజూ ఆరోగ్యకరమైన ఆహారాన్ని తగిన మోతాదులోనే తీసుకోవాలి.
- శ్వాస వ్యాయామాలు, ధ్యానం, యోగా లాంటివి సాధనచేయాలి.
- బరువును గమనించుకుంటూ ఉండాలి.
- టీవీలు చూస్తున్నప్పుడు, పనులు చేస్తున్నప్పుడు తినడం మానుకోవాలి.
- కాఫీ, స్వీట్లను పక్కనపెట్టాలి. ఇవి ఆందోళనను పెంచుతాయి.
- అవసరమైతే ఆహార నిపుణులను, డాక్టరును సంప్రదించాలి.

## గురువారం షిరిడీ సాయిబాబును ఇలా పూజించి చూడండి..

# అనుగ్రహంతో కష్ట, నష్టాలు దూరం అవుతాయి..

షిర్డీ సాయిబాబా మహిమ అపరిమితమైనదని భక్తుల విశ్వాసం. ఆయన ఎప్పుడూ కులం, మతం లేదా జీవుల మధ్య వివక్షత చూపలేదు. ఎవరైతే భక్తితో సాయిబాబాని పిలిస్తే తన భక్తులను చేరుకుంటాడని ప్రజలు అంటారు. గురువారాల్లో ఉపవాసం ఉండటం వల్ల సాయి ప్రత్యేక అనుగ్రహం తన భక్తులపై కురుస్తాడు. సాయిబాబా ఎప్పుడూ 'సబ్ కా మాలిక్ ఏక్ హై ' అనే సందేశాన్ని ఇచ్చేవారు.గురువారం సాయిబాబా ఆరాధనకు చాలా పవిత్రమైనదిగా భావిస్తారు. అందుకే సాయిబాబాను విశ్వసించే వారు ఆయనను పూజలతో పూజించడమే కాకుండా ఆయన ఆశీస్సులు పొందేందుకు ఉపవాసం కూడా ఉంటారు. సాయిబాబాను హృదయపూర్వకంగా ఆరాధిస్తే తన భక్తులు కోరిన కోర్కెలు తీరుస్తాడని విశ్వాసం. ఎవరైనా షిర్డీ సాయిబాబాను మనస్ఫూర్తిగా ఆరాధిస్తే, ఆయనను స్మరిస్తే, సాయిబాబా తమ జీవితంలో ఆనందాన్ని నింపుతాడని నమ్మకం. గురువారం రోజున చేసే పూజ విధానం .. ప్రాముఖ్యతను ఈ రోజు తెలుసుకుందాం.షిర్డీ సాయిబాబా మహిమ అపరిమితమైనదని భక్తుల విశ్వాసం. ఆయన ఎప్పుడూ కులం, మతం లేదా జీవుల మధ్య వివక్షత చూపలేదు. ఎవరైతే భక్తితో సాయిబాబాని పిలిస్తే తన భక్తులను చేరుకుంటాడని ప్రజలు అంటారు. గురువారాల్లో ఉపవాసం ఉండటం వల్ల సాయి ప్రత్యేక అనుగ్రహం తన భక్తులపై కురుస్తాడు. సాయిబాబా ఎప్పుడూ 'సబ్ కా మాలిక్ ఏక్ హై ' అనే సందేశాన్ని ఇచ్చేవారు. విశ్వాసాల ప్రకారం, సాయిబాబా తనను పూర్తి విశ్వాసంతో పూజించే భక్తులకు ఎటువంటి కష్టము ఎదురైనా వాటిని తొలగిస్తాడని విశ్వాసం.



### సాయి పూజ విధానం

సాయిని పూజించాలంటే ముందుగా గురువారం బ్రహ్మ ముహూర్తంలో మేల్కొని.. అభ్యంగ స్నానమాచరించాలి.

వాస్తు శాస్త్రం ప్రకారం ఇల్లు ఎలా ఉండాలి, ఏ దిశలో ఏమి ఉండాలి? పూర్తి వివరాలు మీ కోసం..

స్నానం చేసిన తర్వాత సాయిబాబాను ధ్యానించాలి. గురువారం ఉపవాస దీక్షను చేపట్టాలి.

శరీరం, మనస్సు స్వచ్ఛంగా ఉండేలా చూసుకుని సాయిబాబా విగ్రహం లేదా చిత్రపటం ప్రతిష్టించి.. దానిపై గంగాజలం చల్లండి.

విగ్రహంపై పసుపు రంగు వస్త్రాన్ని ఖచ్చితంగా ఉంచాలి. సాయిబాబా విగ్రహానికి కుంకుమ, పూలు, అక్షతలు కూడా సమర్పించాలి.

పళ్ళెంలో అగరబత్తులు, నెయ్యి వేసి సాయిబాబాకు హారతినివ్వాలి.

ముఖ్యంగా విగ్రహానికి పసుపు పుష్పాలను సమర్పించండి. అనంతరం అక్షత, పసుపు పువ్వులను చేతిలోకి తీసుకుని బాబా కథను వినండి.

సాయిబాబా పూజకు పసుపు రంగు శుభప్రదంగా పరిగణించబడుతుంది. అందుకే బాబాకు పసుపు మిఠాయిలను మాత్రమే సమర్పించండి.

పూజ అనంతరం నైవేద్యం పెట్టిన మిఠాయి ప్రసాదాన్ని అందరికీ పంచండి. మీరు దానం చేయగలిగితే, మీ సామర్థ్యం మేరకు ఆపన్నులకు దానం చేయండి.

సాయిబాబా ఉపవాసం ఎప్పుడు ఆచరిస్తారు?

సాయిబాబా వ్రతాన్ని ఆచరించడానికి గురువారం అత్యంత విశిష్టత కలిగిన రోజు. బాబా భక్తులు ఈ రోజున ఉపవాసం ప్రారంభించి నియమ నిబంధనల ప్రకారం పూజలు చేయాలి. కనీసం 9 గురువారాలు ఉపవాసం పాటించాలి. ఉపవాస సమయంలో పండ్లు తినడం మంచిది. ఉపవాసం ప్రారంభించేటప్పుడు 5, 7, 9, 11 లేదా 21 వారాలు ఉపవాసం ఉంటానని చెప్పాలి.

గురువారం రోజున ఉపవాసం ఉన్నవారు ఈ రోజున పేదలకు ఆహారాన్ని అందించాలి. శక్తిమేరకు దానం చేయాలి. పేదలకు సేవ చేసిన వారి పట్ల సాయిబాబా చాలా సంతోషిస్తారు.

సాయిబాబా ఉపవాసం చేసే విధానం

గురువారం సాయిబాబా ఉపవాసం దీక్ష సంకల్పించాలి. బాబాను నిర్మల హృదయంతో పూజిస్తేనే గురువారం వ్రతం చేసిన ఫలితం లభిస్తుంది.చిన్నపిల్లలు, వృద్ధులు లేదా స్త్రీలు ఎవరైనా సరే ఉపవాసాన్ని ఆచరించవచ్చు కానీ ఉపవాసాల సంఖ్య 9 గురువారాలు ఉండాలి.బాబా ఉపవాస సమయంలో మనశ్శాంతి కలిగి ఉండటం చాలా ముఖ్యం. ఇతరులపై పగ పెంచుకోకుండా ప్రయత్నించండి.లేకపోతే పూజ ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది.

కఠిన ఉపవాస దీక్ష బాబా మెచ్చరు. కనుక మీ సామర్థ్యాన్ని బట్టి ఈ ఉపవాసాన్ని పాటించవచ్చు. ఒక పూట భోజనం లేదా పండ్లు, అల్పాహారం కూడా తీసుకోవచ్చు.

ఏవైనా అనుకోని కారణాల వల్ల మీరు గురువారం ఉపవాసం మిస్ అయితే లేదా అలా చేయలేకపోతే.. ఆ గురువారం లెక్కించవద్దు. నెక్ట్స్ గురువారం ఉపవాసం కొనసాగించండి.

ఉపవాస సమయంలో సాయిబాబాకు ప్రసాదం సమర్పించిన తర్వాత, దానిని ఇతరులకు పంచాలి.స్త్రీలు ఉపవాస సమయంలో రుతుక్రమం మొదలైన సమస్యలను ఎదుర్కొంటే లేదా కొన్ని కారణాల వల్ల ఉపవాసం చేయలేకపోతే, వారు ఇతర గురువారాల్లో కూడా ఉపవాసం ఉండవచ్చు.

బాబా ఉపవాసం చేస్తున్న సమయంలో బాబా సచ్చరిత వంటి పుస్తకాలను 5, 11 లేదా 21 పుస్తకాలను బంధువులకు లేదా పొరుగువారికి ఇవ్వవచ్చు. ఇలా చేయడం వలన ఉద్యాపనను పూర్తి అవుతుంది.

ఆఖరి రోజున ఉపవాస సమయంలో ఉపవాసం ఉండే వ్యక్తి పేదలకు అన్నదానం చేయాలి.

ఉపవాస సమయంలో సాయిబాబా ఆలయాన్ని సందర్శించి దీపం వెలిగించండి.

ఉపవాస సమయంలో మీరు టీ, పండ్లు మొదలైన వాటిని కూడా తీసుకోవచ్చు.

సాయి వ్రతం సమయంలో చేయకూడని తప్పులు

సాయిబాబాకు ఉపవాస చేసే సమయంలో ఎవరితోనూ అనుచితంగా ప్రవర్తించకండి.

సాయిబాబాను పూజించేటప్పుడు గొప్పను ప్రదర్శించవద్దు. లేదా ఎక్కువ నైవేద్యాలు పెట్టకూడదు.

సాయిబాబాకి ప్రసాదం అందించిన తర్వాత, మరుసటి రోజు ఆ ప్రసాదాన్ని ఎప్పుడూ భద్రపరచకండి.ాయిబాబా కు నైవేద్యంగా పెట్టిన తర్వాత మిగిలిపోయిన ప్రసాదాన్ని ఎప్పుడూ విసిరివేయకూడదు. అందుకు బదులుగా ఆ ప్రసాదాన్ని ఆవులకు, కుక్కలకు లేదా ఇతర జీవులకు పంచండి.

షిర్డీ సాయిబాబాను పూజించేటప్పుడు ఈ విషయాలను గుర్తుంచుకోండి.. లేకపోతే మీరు బాబాను పూజించినా పూర్తి పుణ్యాన్ని పొందలేరు.

## బద్రినాథ్ రహస్యాలేంటో తెలుసా... ఈ గుడిని

# 6 నెలల పాటు ఎందుకని మూసేస్తారంటే...





హిందూ మతాన్ని విశ్వసించే వారిలో ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ఒక్కసారైనా ఛార్‌థామ్ యాత్రను చేయాలని కోరుకుంటారు. ఇప్పటికే ఏప్రిల్ మాసంలో ఈ యాత్రకు వేలాది మంది భక్తులు ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. ఈ చార్‌థామ్ యాత్రలోని పవిత్ర పుణ్యక్షేత్రాలలో బద్రినాథ్ ఒకటి. హిందూ పురాణాల ప్రకారం, శ్రీ మహా విష్ణువుకు సంబంధించిన ప్రధాన ప్రదేశం. బద్రినాథ్ విష్ణువుకు సంబంధించిన 24 అవతారాలలో ఒకటిగా పరిగణించబడుతుంది. ఇందులో నర, నారాయణు బ్నుషులే నివాసం ఉండేవారు. హిందూ మత విశ్వాసాల ప్రకారం, నారాయణుడు ఈ ప్రాంతంలో నరునితో కలిసి తపస్సు చేశాడు. ఇదిలా ఉండగా బద్రినాథ్ ఆలయానికి సంబంధించిన ఎన్నో విశేషాలు.. వింతలు..రహస్యాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం...

### మూడు ప్రధాన ద్వారాలు తెరచుకోవాలంటే...

ఈ ఏడాది బద్రినాథ్ ఆలయ తలుపులు 27 ఏప్రిల్ 2023న తెరవనున్నారు. సాధారణంగా ఏ గుడి తలుపులైనా తాళపు చెవితో తెరుస్తారు. కానీ బద్రినాథ్ ఆలయ తలుపులు మాత్రం మూడు తాళాల ద్వారా తెరవబడుతుంది. ఇందులో మరో ఆసక్తికరమైన విషయమేమిటంటే.. ఈ మూడు కీలు ముగ్గురు వేర్వేరు వ్యక్తుల దగ్గర ఉంటాయి. స్థానికుల సమాచారం మేరకు.. ఒక తాళపు చెవి తెహ్రీ రాజ్ కుటుంబ పూజారి దగ్గర ఉంటుంది. మరో కీ బద్రినాథ్ ధామ్ మెహతార్ వద్ద ఉంటుంది. ఇంకో తాళపు చెవి హక్ భండారీ ప్రజల దగ్గర ఉంటుంది. ఈ గుడి తలుపులను కేవలం ఒక తాళపు చెవితో తెరవలేరు. మూడు తాళపు చెవులు ఉంటేనే ఈ బద్రినాథ్ ఆలయ తలుపులు తెరచుకుంటాయి.

### నెయ్యి చెక్కు చెదరకుండా ఉంటే...

బద్రినాథ్ ఆలయ తలుపులు మూసివేయడానికి ముందు శ్రీ మహా విష్ణువు విగ్రహానికి నెయ్యి పూస్తారు. అనంతరం ఆరు నెలల తర్వాత ఈ ఆలయ తలుపు తెరిచినప్పుడు పండితులు మాత్రమే ముందుగా గుడిలోకి ప్రవేశిస్తారు. అప్పుడు విగ్రహానికి పూసిన నెయ్యి చెక్కు చెదరకుండా ఉండిపోతే దేశం సుభిక్షంగా ఉంటుందని నమ్ముతారు. మరోవైపు నెయ్యి తక్కువగా లేదా పొడిగా ఉంటే దేశంలో అధిక వర్షపాతం సంభవిస్తుందనడానికి సంకేతంగా భావిస్తారు.ప్రతి సంవత్సరం బద్రినాథ్ ఆలయంతో సహా కేధారనాథ్, గంగోత్రి, యమునోత్రి ఆలయాల తలుపులు ఆరు నెలల పాటు భక్తుల దర్శనానికి నోచుకోకుండా మూసివేయబడతాయి. హిందూ మత విశ్వాసాల ప్రకారం, బద్రీనాథ్ విశ్వంలోని ఎనిమిదో వైకుంతంగా పిలువబడుతుంది. ఇక్కడ శ్రీ మాహా విష్ణువు 6 నెలలు నిద్రపోతారు. మరో నెలలు మాత్రమే మేల్కొని ఉంటారు. అంతేకాదు శీతాకాలంలో విపరీతంగా మంచు కురవడం వల్ల ఈ ఆలయ తలుపులు మూసివేయబడతాయి.

### బద్రినాథ్ యాత్ర వల్ల కలిగే ప్రయోజనాలు..

బద్రినాథ్ ఆలయం ఉత్తరాంచల్‌లోని అలకానంద నది ఒడ్డున నర, నారాయణ అనే రెండు పర్వతాల మధ్య ఉంది. ఇక్కడ నర-నారాయణ విగ్రహాల్ని పూజిస్తారు. ఈ ఆలయంలో శ్రీ హరి విగ్రహం చతుర్భుజ ధ్యానంలో కూర్చున్న శాలిగ్రామ రాతితో చేయబడింది. ఇక్కడికొచ్చిన వారు తమ మనసులో ఏం కోరుకున్న అది కచ్చితంగా నెరవేరుతుందని నమ్ముతారు. బద్రినాథ్ ఆలయాన్ని సందర్శించే భక్తులపై విష్ణువు, లక్ష్మీదేవి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని నమ్ముతారు. ఛార్‌థామ్ యాత్రలో బద్రినాథ్ థామ్ యాత్ర కూడా చాలా ముఖ్యమైనది. ఇది విష్ణు నివాసమే కాదు.. ఇక్కడ విష్ణువుతో పాటు లక్ష్మీదేవి అనుగ్రహాన్ని పొందొచ్చు.

# రాశిఫలాలు




**మేషం**
మానసిక ఆనందం లభిస్తుంది. గతంలో వాయిదా వేయబడిన పనులు పూర్తవుతాయి. విందులు, వినోదాల్లో పాల్గొంటారు. వృత్తిరీత్యా అభివృద్ధిని సాధిస్తారు. కుటుంబ పరిస్థితులు సంతృప్తికరంగా ఉంటాయి. కొన్ని జఠిలమైన సమస్యలకు పరిష్కారం లభిస్తుంది.

**వృషభం**
శుభకార్య ప్రయత్నాలు సులభంగా నెరవేరుతాయి. దూర బంధువులతో కలుస్తారు. తద్వారా లాభాలు ఉంటాయి. విదేశయాన ప్రయత్నాలు సంపూర్ణంగా నెరవేర్చుకుంటారు. ఆకస్మిక ధనలాభయోగం ఉంటుంది. అన్ని విషయాల్లో విజయాన్ని సాధిస్తారు.

**మిథునం**
మనస్సు చంచలంగా ఉంటుంది. బంధు, మిత్రులతో విరోధంఏర్పడకుండా జాగ్రత్తపడటం మంచిది. అకాల భోజనం వల్ల అనారోగ్య బాధలను అనుభవిస్తారు. ఆకస్మిక కలహాలకు అవకాశం ఉంటుంది. చెడు సహవాసానికి దూరంగా ఉండటానికి ప్రయత్నించాలి.

**కర్కాటకం**
ఆకస్మిక ధననష్టం కలిగే అవకాశాలు ఉంటాయి. ఏ విషయంలోనూ స్థిర నిర్ణయాలు తీసుకోలేకపోతారు. అనుకోని ఆపదల్లో చిక్కుకోకుండా గౌరవ, మర్యాదలకు భంగం వాటిల్లకుండా జాగ్రత్త పడటం మంచిది. వృత్తి, ఉద్యోగరంగాల్లో ఆలస్యంగా అభివృద్ధి ఉంటుంది.

**సింహం**
విదేశయాన ప్రయత్నాలు అనుకూలిస్తాయి. అనారోగ్య బాధలు అధికమవుతాయి. ఆకస్మిక ధననష్టం ఏర్పడే అవకాశం ఉంటుంది. బంధు, మిత్రులతో విరోధం ఏర్పడకుండా జాగ్రత్తవహించడం మంచిది. అనవసర వ్యయప్రయాసలు ఉంటాయి. ప్రయాణాలు ఎక్కువగా చేస్తారు.

**కన్య**
బంధు, మిత్రులతో కలుస్తారు. నూతన గృహనిర్మాణ ప్రయత్నం చేస్తారు. ఆకస్మిక ధనలాభంతో రుణబాధలు తొలగిపోతాయి. కుటుంబ సౌఖ్యం ఉంటుంది. శతృబాధలు దూరమవుతాయి. దీర్ఘకాలిక సమస్యలు తొలగిపోతాయి. ఆరోగ్యం బాగుంటుంది.

**తుల**
గౌరవ మర్యాదలకు లోపం ఉండదు. అనవసర వ్యయప్రయాసలు ఉంటాయి. వృధా ప్రయాణాలు ఎక్కువ చేస్తారు. మానసిక ఆందోళనతోనే కాలం గడుపవలసి వస్తుంది. బంధుమిత్రులతో వైరం ఏర్పడకుండా జాగ్రత్తవహించాలి. శారీరకంగా బలహీనులవుతారు. విందులు, వినోదాల్లో పాల్గొంటారు.

**వృశ్చికం**
మీ మంచి ప్రవర్తనను ఇతరులు ఆదర్శంగా తీసుకుంటారు. ప్రయత్న కార్యాలన్నింటిలో విజయం సాధిస్తారు. దైవదర్శనం చేసుకుంటారు. స్థిరాస్తులకు సంబంధించిన సమస్యలు పరిష్కరించుకుంటారు. కళల్లో ఆసక్తి పెరుగుతుంది. నూతన వస్తు, వస్త్ర, ఆభరణాలను పొందుతారు.

**ధనుస్సు**
రుణప్రయత్నాలు సులభంగా ఫలిస్తాయి. కుటుంబంలో అనారోగ్య బాధలు ఉంటాయి. బంధు, మిత్రులతో వైరం ఏర్పడకుండా జాగ్రత్త పడటం మంచిది. వ్యవహారంలో ఇబ్బందులను ఎదుర్కొనే అవకాశం ఉంది. చేసే పనులలో ఇబ్బందులు వస్తాయి.

**మకరం**
అనుకూల స్థానచలనం కలిగే అవకాశాలు ఉన్నాయి. గృహంలో మార్పును కోరుకుంటారు. ఇతరుల విమర్శలకు లోనవుతారు. స్థిరమైన నిర్ణయాలు తీసుకోలేరు. ఆకస్మిక ధనవ్యయం అయ్యే అవకాశం. బంధు, మిత్రులతో జాగ్రత్తగా ఉండటం మంచిది. రుణప్రయత్నాలు చేస్తారు.

**కుంభం**
స్థిరాస్తుల విషయంలో జాగ్రత్తగా ఉండటం మంచిది. ఒక అద్భుత అవకాశాన్ని కోల్పోతారు. నూతన వ్యక్తుల పరిచయం ఏర్పడుతుంది. ప్రయాణాల వల్ల లాభాన్ని పొందుతారు. తలచిన కార్యాలకు ఆటంకాలు ఎదురవుతాయి. నూతనకార్యాలు వాయిదా వేసుకోకతప్పదు.

**మీనం**
కుటుంబంలో సుఖ, సంతోషాలు ఉంటాయి. ధనధాన్యాభివృద్ధి ఉంటుంది. విద్యార్థులు విజయాన్ని సాధిస్తారు. ప్రయత్నకార్యాలు ఫలిస్తాయి. గృహంలో జరిగే మార్పులు సంతృప్తినిస్తాయి. బంధు, మిత్రులతో కలుస్తారు. ప్రయాణాలు లాభదాయకంగా ఉంటాయి.

# మీ థైరాయిడ్ పనితీరును మెరుగు పరచడానికి 3 యోగా ఆసనాలు

ఆరోగ్యకరమైన జీవనశైలి థైరాయిడ్ వ్యాధితో బాగా జీవించడానికి మీకు సహాయపడుతుంది. థైరాయిడ్ గ్రంథిని ఉత్తేజపరిచేందుకు మరియు మీ జీవక్రియను పెంచడానికి ఈ యోగా ఆసనాలను మీ దినచర్యలో చేర్చడానికి ప్రయత్నించండి. దాదాపు ప్రతి మూడవ భారతీయుడు ఏదో ఒక రకమైన థైరాయిడ్ రుగ్మతతో బాధపడుతున్నారని అధ్యయనాలు చెబుతున్నాయి. బరువు పెరగడానికి మరియు హార్మోన్ల అసమతుల్యతకు థైరాయిడ్ సమస్యలు ప్రధాన కారణాలలో ఒకటి. ఈ పరిస్థితి పురుషులతో పోలిస్తే మహిళల్లో ఎక్కువగా కనిపిస్తుంది. థైరాయిడ్ రుగ్మతలు నిరపాయమైన గోయిటర్ (విస్తరించిన గ్రంథి) నుండి ప్రాణాంతక క్యాన్సర్‌కు చికిత్స అవసరం లేదు.



ఆరోగ్యకరమైన జీవనశైలి, ఇందులో మంచి పోషణ, క్రమమైన వ్యాయామం, థైరాయిడ్ వ్యాధితో బాగా జీవించడంలో మీకు సహాయపడుతుంది. వాస్తవానికి, మీ దినచర్యకు యోగా జోడించడం మీ థైరాయిడ్ పనితీరును మెరుగుపరచడంలో మరియు మొత్తం ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ప్రధానంగా రెండు రకాల థైరాయిడ్ రుగ్మతలు ఉన్నాయి – హైపోథైరాయిడిజం (తగినంత థైరాయిడ్ హార్మోన్లు లేకపోవడం) మరియు హైపర్ థైరాయిడిజం (అధిక థైరాయిడ్ హార్మోన్లు కలిగి ఉండటం). ప్రధాన కారణాలలో ఒకటి మన దైనందిన జీవితంలో ఒత్తిడి. థైరాయిడ్ గ్రంథి మీ శరీరంలోని దాదాపు అన్ని జీవక్రియ ప్రక్రియలను ప్రభావితం చేసే హార్మోన్లను ఉత్పత్తి చేస్తుంది. అత్యంత సాధారణ థైరాయిడ్ సమస్యలు థైరాయిడ్ హార్మోన్ల అసాధారణ ఉత్పత్తిని కలిగి ఉంటాయి. థైరాయిడ్ రుగ్మతలు నిరపాయమైన గోయిటర్ (విస్తరించిన గ్రంథి) నుండి ప్రాణాంతక క్యాన్సర్‌కు చికిత్స అవసరం లేదు. థైరాయిడ్ రుగ్మతల లక్షణాలు రాత్రి 8 నుండి 10 గంటలు నిద్రపోయాక లేదా రోజూ ఒక ఎన్ఎపి తీసుకోవలసిన అవసరం వచ్చిన తరువాత అలసట బరువు పెరగడం లేదా బరువు తగ్గలేకపోవడం మూడ్ స్వింగ్స్, ఆందోళన లేదా నిరాశ హార్మోన్ల అసమతుల్యత – పిఎంఎస్, క్రమరహిత కాలాలు, వంధ్యత్వం తక్కువ సెక్స్ డ్రైవ్ కండరాల నొప్పి, కీళ్ల నొప్పులు, కార్పల్ టన్నెల్ సిండ్రోమ్ లేదా స్నాయువు చల్లని చేతులు మరియు కాళ్ళు పొడి లేదా పగుళ్లు చర్మం, పెళుసైన గోర్లు మరియు అధిక జుట్టు రాలడం మలబద్ధకం పేలవమైన ఏకాగ్రత లేదా జ్ఞాపకశక్తి తక్కువ మెడ వాపు, గురక లేదా గొంతు వాయిస్ థైరాయిడ్ రుగ్మతలకు కారణాలు మీ రక్తంలో థైరాయిడ్ హార్మోన్ల స్థాయిలను పరీక్షించడం ద్వారా హైపర్ థైరాయిడిజం మరియు హైపోథైరాయిడిజం నిర్ధారణ అవుతుంది. థైరాయిడ్ ద్వారా స్రవించే హార్మోన్లను కొలుస్తారు, అలాగే థైరాయిడ్-స్టిమ్యులేటింగ్ హార్మోన్ (టిఎస్హెచ్), పిట్యూటరీ గ్రంథి విడుదల చేసే రసాయనం, థైరాయిడ్‌లో హార్మోన్ల ఉత్పత్తిని ప్రేరేపిస్తుంది. హ్యాపర్ థ్కెరాయిడిజం అన్ని రకాల హైపర్ థైరాయిడిజం థైరాయిడ్ హార్మోన్ల అధిక ఉత్పత్తి కారణంగా ఉంది, అయినప్పటికీ ఈ పరిస్థితికి అనేక కారణాలు ఉన్నాయి: టాక్సిక్ అడెనోమాస్ సబ్-అక్యూట్ థైరాయిడిటిస్ అధిక అయోడిన్ వినియోగం హ్కెపోథ్కెరాయిడిజం హైపోథైరాయిడిజం యొక్క కారణాలు: హషిమోటో యొక్క థైరాయిడిటిస్ థైరాయిడ్ గ్రంథిని తొలగించడం అయోడైడ్ అధిక మొత్తంలో బహిర్గతం లిథియం ఎక్కువ కాలం చికిత్స చేయకపోతే, హైపోథైరాయిడిజం మైక్సెడెమా కోమాకు కారణమవుతుంది, ఇది అరుదైన కానీ ప్రాణాంతక స్థితి, దీనికి తక్షణ హార్మోన్ చికిత్స అవసరం. థైరాయిడ్ రుగ్మతలకు యోగా థెరపీ మీ థైరాయిడ్ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడే కొన్ని యోగాసనాలు క్రింద ఉన్నాయి. ప్రతి భంగిమ / ఆసనాన్ని 10 సెకన్ల పాటు ప్రాక్టీస్ చేయండి మరియు 5 సెట్లను పునరావృతం చేయండి. ఉష్ట్రసనా థైరాయిడ్ రుగ్మతలకు ఉష్ట్రసనా భంగిమ యొక్క నిర్మాణం: యోగా చాప మీద మోకాలి మరియు పండ్లు మీద చేతులు ఉంచండి. అదే సమయంలో, చేతులు నిటారుగా ఉండే వరకు మీ వెనుకభాగాన్ని వంపు మరియు అరచేతులను మీ కాళ్ళపైకి జారండి. మీ మెడను వక్రీకరించవద్దు లేదా వంచుకోవద్దు కానీ తటస్థ స్థితిలో ఉంచండి. ఈ భంగిమలో కొన్ని శ్వాసల కోసం ఉండండి. ఊపిరి పీల్చుకోండి మరియు నెమ్మదిగా ప్రారంభ భంగిమకు తిరిగి రండి. మీ చేతులను ఉపసంహరించుకోండి మరియు మీరు నిటారుగా ఉన్నప్పుడు వాటిని మీ తుంటికి తీసుకురండి. లాభాలు ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఇది శరీరం ముందు భాగంలో విస్తరించి తెరుస్తుంది. ఇది వెనుక మరియు భుజాలను కూడా బలపరుస్తుంది. ఇది తక్కువ వెన్నునొప్పి శరీరాన్ని ఉపశమనం చేస్తుంది. ఇది వెన్నెముక యొక్క వశ్యతను మెరుగుపరుస్తుంది మరియు భంగిమను కూడా మెరుగుపరుస్తుంది. ఇది రుతు అసౌకర్యాన్ని అధిగమించడానికి సహాయపడుతుంది. హలాసనా థైరాయిడ్ వ్యాధికి హలాసనా భంగిమ యొక్క నిర్మాణం: మీ వెనుకభాగంలో పడుకోండి. మీ అరచేతులను మీ శరీరం పక్కన నేలపై ఉంచండి. మీ ఉదర కండరాలను ఉపయోగించి, మీ కాళ్ళను 90 డిగ్రీల పైకి ఎత్తండి. మీ అరచేతులను నేలమీద గట్టిగా నొక్కండి మరియు మీ కాళ్ళు మీ తల వెనుకకు పడటానికి అనుమతించండి. మీ కాలి వెనుక అంతస్తును తాకేలా చేయడానికి మీ మధ్య మరియు దిగువ వెనుకభాగాన్ని నేల నుండి ఎత్తడానికి అనుమతించండి. అరచేతులు నేలపై చదునుగా ఉంటాయి, కాని ఒకరు మోచేయి వద్ద చేతులు వంచి, అరచేతులతో వెనుకకు మద్దతు ఇస్తారు. ఆసనాన్ని కొద్దిసేపు చేయండి. లాభాలు ఇది మలబద్ధకం మరియు కడుపు రుగ్మతలను తొలగిస్తుంది. శరీర కొవ్వును తగ్గించడానికి హలసానా సహాయపడుతుంది. థైరాయిడ్, కిడ్నీ, ప్లీహము మరియు ప్యాంక్రియాస్ వంటి అవయవాలు ప్రేరేపించబడతాయి. ఇది అధిక రక్తపోటును సాధారణీకరిస్తుంది. రుతు రుగ్మతలతో బాధపడుతున్న మహిళలకు ఇది సహాయపడుతుంది. ఇది జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుంది, అందువల్ల ఈ భంగిమను క్రమం తప్పకుండా అభ్యసిస్తున్న విద్యార్థి తన విద్యా పనితీరులో ఎంతో ప్రయోజనం పొందుతాడు. రివర్స్ రక్త ప్రవాహం చర్మాన్ని పోషకంగా మరియు యవ్వనంగా ఉంచడంలో సహాయపడుతుంది. కండరాల ఫైబర్స్ మరియు గర్భాశయ వెన్నుపూస, థొరాసిక్ వెన్నుపూస మరియు వెనుక భాగంలో కటి వెన్నుపూస బలోపేతం అవుతాయి. ఇది మీ వెనుకభాగాన్ని సరళంగా మరియు బలంగా ఉంచడానికి సహాయపడుతుంది. సలహా : లుంబగో, మెడ నొప్పి, స్పాండిలైటిస్ మరియు అధిక రక్తపోటు ఉన్నవారు ఈ భంగిమను పాటించకూడదు. సర్వంగాసన థైరాయిడ్ సమస్యలను నయం చేయడానికి సర్వంగాసన భంగిమ యొక్క నిర్మాణం: మీ వెనుకభాగంలో పడుకోవడం ద్వారా ప్రారంభించండి. మీ చేతులు మీ శరీరం పక్కన ఉంచండి. మీ కాళ్ళను నేల నుండి శాంతముగా ఎత్తండి మరియు ఆకాశానికి ఎదురుగా ఉన్న అడుగులతో నేలకి లంబంగా ఉంచండి. నెమ్మదిగా మీ కటిని ఎత్తండి మరియు నేల నుండి వెనుకకు. మీ ముంజేతులను నేల నుండి తీసుకురండి మరియు మద్దతు కోసం మీ అరచేతులను మీ వెనుక భాగంలో ఉంచండి. మీ భుజం, మొండెం, కటి, కాళ్ళు మరియు కాళ్ళ మధ్య సరళ రేఖను సాధించడానికి ప్రయత్నించండి. మీ గడ్డం మీ ఛాతీతో తాకడానికి ప్రయత్నించండి మరియు మీ చూపులను మీ పాదాలపై కేంద్రీకరించండి. లాభాలు సర్వంగాసన సిర్సాసన యొక్క అనేక ప్రయోజనాలను అందిస్తుంది మరియు ప్రదర్శించడం సులభం. స్టేజ్ 1 మరియు స్టేజ్ 2 థైరాయిడ్ సమస్యలతో బాధపడేవారికి ఈ ఆసనం మంచిది. ఇది కోర్ బలాన్ని పెంపొందించడంలో సహాయపడుతుంది. ఇది సమతుల్య భావాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఇది రివర్స్ రక్త ప్రవాహానికి సహాయపడుతుంది, తద్వారా ముఖానికి మెరుగైన రక్త సరఫరా మరియు చర్మాన్ని పోషించడం మరియు శరీరాన్ని నిర్విషీకరణ చేస్తుంది. ఇది మెడ, భుజం మరియు వెనుకకు బలం మరియు వశ్యతను ఇస్తుంది. సలహా : మణికట్టు, మెడ లేదా భుజం సమస్య ఉన్న అభ్యాసకులు ఈ ఆసనాన్ని చేయకుండా ఉండాలి. మహిళలు రుతుస్రావం లేదా గర్భధారణ సమయంలో ఈ ఆసనం చేయకుండా ఉండాలి. విస్తరించిన థైరాయిడ్, కాలేయం లేదా ప్లీహము, గర్భాశయ స్పాండిలైటిస్, స్లిప్డ్ డిస్క్ మరియు అధిక రక్తపోటు లేదా ఇతర గుండె జబ్బులతో బాధపడుతున్న ప్రాక్టీషనర్లు ఈ ఆసనాన్ని చేయకుండా ఉండాలి. వివిధ సాగతీత, మెలితిప్పిన మరియు కుదించే యోగా ఆసనాలు థైరాయిడ్ గ్రంథిని ఉత్తేజపరుస్తాయి మరియు ఆరోగ్యకరమైన జీవక్రియను అభివృద్ధి చేసే థైరాక్సిన్ను విడుదల చేయమని శరీరానికి చెబుతాయి. యోగా ఆసనాలు మంచి ఆరోగ్యం కోసం తక్కువ వ్యాయామం. అయితే, మీరు ఏదైనా యోగా కార్యక్రమాన్ని ప్రారంభించే ముందు వైద్యుడిని సంప్రదించాలి.



# ఈ ప్రయోజనాలు తెలిస్తే మీరు రోజుకో గుడ్డు తినకుండా ఉండరు..

మనం ఆహారంగా తీసుకునే ప్రతి పదార్థంలో ఆరోగ్యానికి మేలు చేసే పోషకాలుంటాయి. అయితే, కొన్ని రకాల ఆహార పదార్థాల్లో ఎక్కువ ఆరోగ్య ప్రయోజానాలున్న పోషకాలుంటే, మరికొన్ని రకాల ఆహార పదార్థాల్లో తక్కువ ఆరోగ్య ప్రయోజనాలున్న పోషకాలుంటాయి. ఇక అధిక ప్రయోజనంగల పోషకాలున్న ఆహార పదార్థాల విషయానికి వస్తే.. కోడిగుడ్డు ముందు వరుసలో ఉంటుంది. మనం రోజుకొక ఉడుకబెట్టిన కోడిగుడ్డు తింటే ఆరోగ్యపరంగా ఎన్నో లాభాలుంటాయి. మరి అవేంటో తెలుసుకుందాం..

**గుడ్డుతో లాభాలివే..**

1. కోడిగుడ్ల ద్వారా శరీరానికి రకరకాల పోషకాలు లభిస్తాయి. శరీరానికి కావాల్సిన సాచురేటెడ్ ఫ్యాట్స్, పాలీ అన్ సాచురేటెడ్ ఫ్యాట్స్, మోనో అన్ సాచురేటెడ్ ఫ్యాట్స్ ఉంటాయి. అదేవిధంగా పొటాషియం, విటమిన్, కాల్షియం, ఐరన్, విటమిన్, విటమిన్-6, విటమిన్-12, మెగ్నీషియం గుడ్డులో పుష్కలంగా లభిస్తాయి. అందుకే అంతే స్థాయిలో ఆరోగ్య ప్రయోజనాలున్నాయి.
2. కోడిగుడ్డు మెదడు ఆరోగ్యానికి చాలా మంచిది. గుడ్డు సొనలో ఉండే కోలిన్ అనే పోషక పదార్థం మెదడు కణాల ఆరోగ్యాన్ని కాపాడుతుంది.
3. కోడిగుడ్డులోని ఐరన్‌ను శరీరం వేగంగా గ్రహిస్తుంది. ఈ ఐరన్ గర్భిణులు, బాలింతలకు బాగా ఉపయోగపడుతుంది. కాబట్టి గర్భిణులు, బాలింతలు ప్రతిరోజు ఉడుకబెట్టిన కోడిగుడ్డు తీసుకోవాలి.
4. గుడ్డులో ఉండే పోషక విలువలవల్ల ఇది మహిళల్లో రొమ్ము కాన్సర్ రాకుండా నిరోధించడంలో కూడా తోడ్పడుతుంది.
5. జుట్టు, గోర్లు ఆరోగ్యంగా ఉండేందుకూ గుడ్డు ఉపయోగపడుతుంది. గుడ్డులోని విటమిన్-%బూ% కళ్ళను ఆరోగ్యంగా ఉంచుతుంది.
6. గుడ్డులో పొటాషియం, కాల్షియం పుష్కలంగా ఉండటం వల్ల అవి ఎముకలు గట్టిపడటానికి తోడ్పడుతాయి.
7. నరాల బలహీనత ఉన్నవారు కూడా ప్రతిరోజూ క్రమం తప్పకుండా గుడ్డును తీసుకోవడంవల్ల ప్రయోజనం ఉంటుంది. అంతేగాక గుండె రక్తనాళాలకు కూడా కోడిగుడ్డుతో మేలు కలుగుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.



# టీలో చక్కెరకు బదులుగా బెల్లంను చేర్చుకుంటే కలిగే లాభాలివే..!



చాయ్ ప్రియులు సాధారణంగా రోజుకు 5 కప్పుల కన్నా ఎక్కువగానే చాయ్ తాగుతుంటారు. అయితే చాయ్ తాగినప్పుడల్లా అందులో ఉండే చక్కెర శరీరంలోకి వెళ్లి అధికంగా క్యాలరీలు చేరేలా చేస్తుంది. దీంతో బరువు అధికంగా పెరుగుతారు. అయితే టీలో చక్కెరకు బదులుగా బెల్లంను చేర్చుకుంటే అధిక బరువు ముప్పు నుంచి తప్పించుకోవడంతోపాటు పలు ఆరోగ్యకర ప్రయోజనాలు కూడా కలుగుతాయి. అవేమిటో ఇప్పుడు తెలుసుకుందాం. మలబద్ధకంతో బాధపడేవారికి బెల్లం ఎంతో మేలు చేస్తుంది. టీలో బెల్లంను చేర్చడం వల్ల జీర్ణ సమస్యలకు చెక్ పెట్టవచ్చు. జీర్ణ ప్రక్రియ వేగంగా జరుగుతుంది. బెల్లంలో ఉండే ఐరన్‌తో రక్తహీనత సమస్య నుంచి బయట పడవచ్చు. దీంతోపాటు శరీరంలోని అవయవాలకు రక్త సరఫరా పెరుగుతుంది. టీలో బెల్లంతోపాటు కొద్దిగా అల్లంను కూడా చేర్చుకుంటే శరీర రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. జలుబు, దగ్గు, అలర్జీలు తగ్గుతాయి. బెల్లంలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు మన శరీరంలో ఏర్పడే ఫ్రీ ర్యాడికల్స్ చేసే నష్టాన్ని తగ్గిస్తాయి.

# ఒంట్లో వేడిని తగ్గించే చిట్కాలు ఏంటో తెలుసా..?

హైదరాబాద్: వేసవి కాలంలో సాధారణంగా ఎండల తీవ్రత ఎక్కువగా ఉంటుంది. ఈ ఎండలవల్ల శరీర ఉష్ణోగ్రతలు హెచ్చుతగ్గులకు లోనవుతాయి. శరీరం డీహైడ్రేషన్‌కు గురవుతుంది. దీనివల్ల ఒళ్లు అలసిపోయి నీరసం ఆవహిస్తుంది. మరి ఈ పరిస్థితి రావద్దంటే శరీర ఉష్ణోగ్రతలు పెరుగకుండా చూసుకోవాలి. కొన్ని చిన్నచిన్న చిట్కాలు పాటించడం ద్వారా శరీర ఉష్ణోగ్రతలను తగ్గించుకోవచ్చు. మరి ఆ చిట్కాలు ఏంటో ఒకసారి చూద్దామా..?

ఒంటికి వేడిచేసే ఆహార పదార్థాలైన పుల్లటి పండ్లు, బీట్‌రూట్‌లు, క్యారెట్‌లను వేసవిలో ఎక్కువగా తినకూడదు. దానిమ్మ పండులో శరీరంలో వేడిని తగ్గించే లక్షణం ఉంది. రెండుమూడు రోజులకు ఒకసారైనా దానిమ్మ గింజలు తినడం లేదా దానిమ్మ రసం తాగడంవల్ల శరీరం చల్లగా ఉంటుంది. నిమ్మ రసం, కొబ్బరి నీళ్లు తాగడం ద్వారా కూడా శరీరం చల్లబడుతుంది. రోజూ ఉదయం కొబ్బరి నూనె లేదా పొద్దు తిరుగుడు నూనెతో శరీరానికి మర్దన చేసుకుని స్నానం చేయడంవల్ల శరీరం చల్లబడుతుంది. రోజూ రెండు కప్పులు తాటి బెల్లం కలిపిన నీళ్లను తాగడం ద్వారా కూడా శరీరంలో వేడిని తగ్గించుకోవచ్చు. క్రమం తప్పకుండా ఎర్ర మందారం టీ తాగడంవల్ల శరీర ఉష్ణోగ్రతలు తగ్గుతాయి.



# యాలకులతో ఎన్ని లాభాలో..!



హైదరాబాద్ :యాలకులు మన ఆహారానికి మంచి సువాసన అందించడంతో పాటు.. జీర్ణ శక్తి పెంచేందుకు సహాయపడతాయి. సహజంగా శరీరానికి చలువ చేసే గుణం వీటికి ఉంటుంది. అందుకనే.. మసాల దినులతో పాటు వీటిని రకరకాల వంటల్లో ఉపయోగిస్తారు. సేమియా, పరమాన్నం లాంటి వాటిల్లో కూడా యాలకుల పొడి వేస్తుండటం అనాదిగా వస్తుంది. అయితే యాలకులతో ఎన్నోఆరోగ్య ప్రయోజనాలున్నాయి. అవి... -యాలకుల గింజలలో టర్పనైన్, లిమొనెన్, టెర్పినోల్ లాంటి రసాయనాలు ఉంటాయి. వీటిని సంప్రదాయ వైద్యంలో అనేక రుగ్మతలకు మందుగా వాడతారు. -అజీర్తి, మలబద్దకం, అల్సర్, ఆస్థమా, జలుబు, సైనస్ మొదలైన వ్యాధుల్లోను, తలనొప్పిలతో పాటు నోటి దుర్వాసన మొదలైన వాటి చికిత్సలో యాలకుడ పొడిని వాడతారు.ఈ మధ్య కాలంలో చాలా మంది హార్మోనల్ ఇంబ్యాలెన్స్, ఆకలి కాకపోవడం, అధికంగా దాహం వేయడం లాంటి సమస్యలతో బాధపడుతున్నారు. వీటన్నింటికి ఇలాచీ టీ తో చెక్ పెట్టొచ్చట. అదెలాగో చూద్దాం.. చాలా మందిలో హార్మోన్ల అసమతుల్యత ఉంటుంది. జన్యుపరమైన కారణాలు లేక ఒత్తిడి లాంటి ఇతర కారణాల వల్ల ఈ సమస్య ఏర్పడుతుంది. అలసట, ఆందోళన, సంతానలేమి, అధిక బరువు లాంటివి హార్మోనల్ ఇంబ్యాలెన్స్ లక్షణాలు. వీటన్నింటినీ దూరం చేసేందుకు ఇలాచీ టీ బాగా ఉపయోగపడుతుంది.